తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తిరుపతి : fb.com/vaartha Digital

Published from Tirupathi, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-6-2026 సోమవారం సంపుటి: 32 సంచిక: 135 పేజీలు: 10+4 వెల: 6.50



सत्यमेव जयते

భారత ప్రభుత్వం

పౌర విమానయాన మంత్రిత్వ శాఖ



## వికసిత్ భారత్ దిశగా దూసుకుపోతూ, ప్రజలను ప్రగతితో అనుసంధానిస్తూ



గత దశాబ్ద కాలంలో, భారతదేశ విమానయాన రంగం ఒక చారిత్రాత్మక పరివర్తనకులోనై, ఒక ప్రత్యేక క్లబ్ నుండి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్ గా అభివృద్ధి చెందింది.

నరేంద్ర మోదీ ప్రధానమంత్రి

**గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి దార్శనిక నాయకత్వంలో, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తన మైలురాయి విజయాలు మరియు పురోగతులతో భారతదేశాన్ని అనుసంధానిస్తూ, వృద్ధిని ముందుకు నడిపిస్తోంది.**

**ఉడాన్-ప్రాంతీయ అనుసంధాన్ని మెరుగుపరచడం**
669 మర్గాలను 95 విమానాశ్రయాలను కార్యాచరణలోకి తెచ్చి 3.50 లక్షల విమాన సర్వీసులను నడిపి, 1.66 కోట్లమంది ప్రయాణీకులకు సేవలు అందించారు

**విమానశ్రయ మౌలిక సదుపాయాల విస్తరణ**
1.4 లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడితో, కార్యకలాపాలు సాగిస్తున్న విమానాశ్రయాల సంఖ్య 74 నుండి 165కు రెట్టింపుకు పైగా పెరిగింది

**డ్రోన్ పర్యావరణ వ్యవస్థ**
39,000 డ్రోన్‌లు నమోదు చేయబడ్డాయి మరియు 44,000కు పైగా పైలట్ సర్టిఫికెట్లు జారీ చేయబడ్డాయి

**నిర్వహణ మరమ్మతు మరియు సమగ్ర మరమ్మతు (MRO)**
భారత దేశాన్ని MRO కేంద్రంగా మార్చడం, సంస్థలు 95 నుండి 154కి పెరిగాయి

**డిజిటల్ పరివర్తన**
డిజి యాత్ర 38 విమానాశ్రయాలలో 10 కోట్లకు పైగా నిరాటంకమైన ప్రయాణాలతో కాంటాక్ట్‌లెస్ ప్రయాణాన్ని సులభతరం చేస్తోంది

**గ్రెయిన్ విమానాశ్రయాలు**
100 విమానాశ్రయాలు హరిత శక్తితో పని చేస్తాయి

**ఎయిర్ క్రాఫ్ట్ లీజింగ్ హబ్ 378**
విమానయాన ఆస్తులను లీజుకు ఇచ్చింది

**ఏవియేషన్ ట్రైనింగ్ ఎకోసిస్టమ్‌ను**
బలోపేతం చేయడం దేశవ్యాప్తంగా 41 ఫ్లైయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్లను స్థాపించారు

**దేశీయ తయారీ**
స్వదేశీ పౌర విమాన తయారీ మరియు నిర్వహణ, మరమ్మతు మరియు ఆపరేషన్ల కోసం ఒక పర్యావరణ వ్యవస్థను సృష్టించడం

**కలుపుకొని విమానాశ్రయ సౌకర్యాలు**
ఉడాన్ యాత్రికేఫ్, ఫ్రైబ్రీ మరియు కిడ్స్ జోన్‌ల ద్వారా విమానాశ్రయ అనుభవాన్ని పునర్నిర్మించడం

**విమానయానంలో మహిళలు**
దేశంలోని పైలట్లలో 15% కంటే ఎక్కువమంది మహిళలు ఉండడంతో వారి భాగస్వామ్యం పెరిగింది

**ఏవియేషన్ లీగల్ ఫ్రేమ్‌వర్క్‌ను ఆధునీకరించడం**
ప్రపంచ పోటీతత్వాన్ని పెంపొందించడానికి శాసన మరియు నియంత్రణ సంస్కరణలు







CBC 03111/13/0002/2627

12 ఏళ్లు విశ్వాసం కోసం, అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసం



ఆదివారం శ్రీశైలం చేరిన మంత్రి కిషన్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. శ్రీనివాసరావు

## శ్రీశైలం చేరిన మంత్రి కిషన్ రెడ్డి

**శ్రీశైలం ప్రాజెక్టు జూన్ 14:** అష్టాదశ శక్తి పీఠం, ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకునేందుకు కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ఆదివారం రాత్రి శ్రీశైలం కు చేరుకున్నారు. వారికి దేవస్థానం అతిథి గృహం వద్ద పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. తదుపరి శ్రీశైలం దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. శ్రీనివాసరావు పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. ఉదయమున శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకోనున్నారు.

## జనసేన సమావేశం

>> కాపాడే సమాజం... లాంటి సిద్ధాంతాలను పుణికి పుచ్చుకున్న జనసేన పార్టీ జాతీయ సమగ్రత దృక్పథంతో "నేల ప్రస్థానం,జాతీయ సమైక్యత కోసం.. అనే అంశంతో ఈ సమావేశాన్ని నిర్వహిస్తోంది. జనసేన పార్టీ స్థాపించి పుష్కర కాలమైంది. ఈ కాలంలో జాతీయ సమైక్యత కోసం జనసేన ప్రస్థానం ఏ విధంగా కొనసాగింది, జాతీయ సమైక్యతపై జనసేన ఎటువంటి భావజాలంతో పని చేస్తుందో పవన్ ఈ సమావేశంలో వివరించనున్నారు. జాతీయతకు కేంద్ర బిందువైన దేశ రాజధానిలో ఈ సమావేశం ఏర్పాటైంది. జనసేన తరఫున ఎన్నికైన ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నామినేటెడ్ అయిన కార్పొరేషన్ ఛైర్మన్లు, ఇతర ముఖ్య నేతలు, తెలంగాణ నేతలు, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుంచి జనసేన పార్టీలో చేరిన సభ్యులను ఈ సమావేశానికి ఆహ్వానించారు. ప్రాంతీయతకు విలువ ఇస్తూనే జాతీయ సమగ్రత కోసం ఒక రాజకీయ పార్టీగా నిలబడాలి. వర్తమాన పరిస్థితుల్లో సమైక్యంగా నిలబాల్సిన ఆవశ్యకతతోపాటు జాతీయ రాజకీయాలపై నాయకులకు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేస్తారు. ఈ సమావేశానికి అవసరమైన ఏర్పాట్లను పార్టీ నేతలు ఢిల్లీలో పర్యవేక్షిస్తున్నారు. సోమవారం ఉదయం ఢిల్లీలో అశోక హోటల్లో ఈ సమావేశం మొదలై సాయంత్రం ముగుస్తుంది.

## అమరావతిని ఆపలేరు..

>> అన్నలు ఆగడం లేదు. వర్షం పడితే చాలు పరిగెత్తుకొచ్చి 'అమరావతి మునిగింది' అంటూ ట్రోల్ చేసే మీ కష్టాన్ని గుర్తించాం. ఈరోజు ఎలాగైనా మీకు హెల్ప్ చేద్దామని ట్రై చేశాం. కానీ ఏం చేద్దాం. అన్ని సైట్లలో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఐకానిక్ టవర్స్, అసెంబ్లీ పనులు, హైకోర్టు పనులు, రోడ్లు, రిజర్వాయర్లు ఇలా ఏ సైట్ ఆగలేదు. ఎమ్మెల్యే టవర్లు, ఐఏఎస్ టవర్లు, సీజీవో టవర్స్, ఎన్జీఓ టవర్స్ ఎక్కడా పనులు ఆగలేదు. హ్యాపీనెస్ట్, మినిస్టర్ బంగ్లాస్ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. అర్థమైందా బ్రో? అమరావతి ఈజ్ అన్‌స్టాపబుల్. ఇకనైనా ఏడవడం మానేసి మీ పని మీరు చూసుకోండి. జై అమరావతి అని పేర్కొన్నారు.ఆయన పోస్టుతో పాటు జతపర్చిన వీడియోలో అమరావతిలో ప్రతిష్ఠాత్మక భవనాల నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయి. ఏ వర్షం వీటిని ఆపలేకపోతోంది. మంత్రి పంచుకున్న వీడియో ప్రకారం ముమ్మరంగా సాగుతున్న పనులు ఇవే. ఐకానిక్ టవర్స్ పనులు, అసెంబ్లీ, హైకోర్టు భవనాలు, ప్రధాన రహదారులు, రోడ్లు, భారీ రిజర్వాయర్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ టవర్లు, ఐఏఎస్ టవర్లు, సీజీవో, జీవో, ఎన్జీఓ, గ్రూప్ డి టవర్స్, హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు, మినిస్టర్ బంగ్లాస్ ఉన్నాయి అనే వ్యాఖ్యానం సాగింది.

## కృష్ణలో పడవ బోల్తా

>> మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.సింగపూర్ నుండి ఈ ఘటనపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సహా ఉన్నతాధికారులతో ఫోన్‌లో సమీక్షించారు.పడవ బోల్తా ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియాను సీఎం చంద్రబాబు ప్రకటించారు.

## వేర్వేరు చోట్ల పిడుగు పడి ఇద్దరు మృతి

**సంతకవిటి (విజయనగరం జిల్లా), జూన్ 14 ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా సంతకవిటి మండలం మిర్తివలస గ్రామానికి చెందిన రైతు పొడ్లంకి రామానాయుడు (56) పిడుగు పడి మృతి చెందారు. ఆదివారం తన పొలంలో వరి విత్తనాలు జల్లు తుండగానే అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ప్రారంభమైంది. అదే సమయంలో పిడుగు పడటంతో రామానాయుడు అక్కడికక్కడే మృతి చెందారు. ఆయనతోపాటు పొలంలో ఉన్న మరో ఇద్దరు రైతులు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. అలాగే మధ్యాహ్నం సమయంలో సంతకవిటి మండలం మామిడిపల్లి పంచాయతీ లింగాపురం గ్రామానికి చెందిన కోనారి అప్పన్న (70), అతని మనవడు కోనారి యుగంధర్(18) ఇద్దరు వారి ప్రక్క గ్రామమైన జి.సిగడం మండలం, పెంట గ్రామ పొలాల్లో గొర్రెలు మేపుతుండగా అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన పిడుగు పడడం వలన కొనారి యుగంధర్ అక్కడ అక్కడే పొలంలో చనిపోయారు. కొనారి అప్పన్నకు మెరుగైన చికిత్స నిమిత్తం శ్రీకాకుళం తరలించారు.

## ప్రకాశం బ్యారేజికి వరద కళ

>> దిగువకు సుమారు 2,000 నుంచి 3,000 క్యూసెక్కుల మధ్య నీటిని విడుదల చేసినట్లు పేర్కొన్నారు. వాస్తవంగా విడుదలైన నీటి పరిమాణం సుమారు 2,900 క్యూసెక్కులుగా నమోదైంది. స్థానిక క్యాచ్‌మెంట్ ప్రాంతాల నుంచి ఇన్‌ఫ్లో పెరగడంతో మిగులు నీటిని వదిలినట్లు వివరించారు.ప్రకాశం బ్యారేజీ ఎగువ, దిగువ ప్రాంతాల్లో కృష్ణా నది ఒడ్డున ఉన్న ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. సంబంధిత శాఖల అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి విడుదల తక్కువ పరిమాణంలోనే ఉన్నప్పటికీ, ప్రవాహం పెరిగే పరిస్థితులు ఉంటే ముందస్తు జాగ్రత్తలు అవసరమని అధికారులు పేర్కొన్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద నీటి విడుదల దృశ్యాలను చూసేందుకు వచ్చిన సందర్శకులు బ్యారేజీ పరిసరాల్లో నిలిచారు.

# 'భారత్ ఇన్నోవేట్స్'

చడానికి ప్రపంచానికి భారత్ ఇన్నోవేట్స్ ఒక ఆహ్వానం" అని ప్రధాని అన్నారు. భారతదేశ యువ ఆవిష్కర్తలు యావత్ మానవాళికి ప్రయోజనం చేకూర్చే పరిష్కారాలను కనుగొంటున్నారని ప్రధానమంత్రి అన్నారు. మోడీ తన ప్రసంగంలో, హైటెక్నాలజీ, రక్షణ, ఆవిష్కరణలతో సహా పలు కీలక రంగాలలో తన ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల కార్యక్రమాలను ప్రముఖంగా ప్రస్తావించారు. "భారతదేశ 'సంస్కరణల ఎక్స్‌ప్రెస్' ఆగదు, అది ఆగకుండా ముందుకు సాగుతూనే ఉంటుంది," అని ఆయన పునరుద్ఘాటించారు. దశాబ్దం క్రితం ప్రపంచం భారతదేశాన్ని సాంకేతికతను స్వీకరించే దేశంగా చూసిందని, కానీ ఇప్పుడు దేశం సాంకేతికతను అందించే దేశంగా



ఆదివారం నైస్‌లో ప్రవాసభారతీయులతో ప్రధాని మోడీ

ఎదుగుతోందని మోడీ అన్నారు. "భారతదేశం సుస్థిర భవిష్యత్తు కోసం ఆవిష్కరణలు చేస్తోంది. భారతదేశం ప్రపంచం కోసం ఆవిష్కరణలు చేస్తోంది," అని ఆయన అన్నారు, ఆవిష్కరణ దేశ డిఎన్ఎలోనేఉందన్నారు. "భారతదేశం పరిష్కారాలను వినియోగించుకునే దేశంగా కాకుండా, ప్రపంచంలో పరిష్కారాలను అందించే దేశంగా ఎదిగింది," అని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి భారత్-ఫ్రాన్స్ సంబంధాల గురించి కూడా ప్రస్తావించారు. "భారత్, ఫ్రాన్స్‌లకు ఒక ప్రత్యేక భాగస్వామ్యం ఉంది. దానిలో అనుబంధం, దృఢ విశ్వాసం, ఆవిష్కరణ, స్ఫూర్తి, ఉమ్మడి దార్శనికత ఉన్నాయి" అని ఆయన అన్నారు.

ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ మాట్లాడుతూ, 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని ఫ్రాన్స్ గౌరవిస్తుందని, పారిస్ వివిధ రంగాలలో దానిలో భాగస్వామిగా ఉందని అన్నారు. భారతదేశాన్ని 'ఆవిష్కరణల దేశం'గా అభివర్ణిస్తూ, ఎఐ, వాతావరణ మార్పు వంటి కీలక రంగాలలో న్యూఢిల్లీ, పారిస్‌ల మధ్య 'నిజమైన భాగస్వామ్యం' ఉందని ఆయన అన్నారు. స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ల రంగంతో సహా, పౌర అణుశక్తి రంగంలో ద్వైపాక్షి క సహకారాన్ని విస్తరించుకోవడానికి ఆస్కారం ఉందని ఆయన తెలిపారు. 'భారత్ ఇన్నోవేట్స్ 2026' అనేది దేశంలోని డీప్‌టెక్ స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థల అభివృద్ధిని ప్రపంచ వేదికపై వేగవంతం చేయడానికి భారత ప్రభుత్వం చేపట్టిన ఒక కీలక కార్యక్రమం. ఈ కార్యక్రమంలో 120కి పైగా ప్రముఖ భారతీయ డీప్‌టెక్ స్టార్టప్‌లు, ఐఐటీల వంటి అగ్రశ్రేణి విద్యాసంస్థలు, 13 కీలక సరిహద్దు రంగాలకు చెందిన 500 మందికి పైగా వెంచర్ క్యాపిటలిస్టులు, గ్లోబల్ సిఇఓలు ఒకచోట చేరారు. భారత్ ఇన్నోవేట్స్ 2026లో సుమారు 120 మంది భారతీయ ఆవిష్కర్తలు, దాదాపు 15 ఉన్నత విద్యాసంస్థలు (హెచ్ఇఐలు), ప్రముఖ కార్పొరేట్లు, వెంచర్ క్యాపిటల్ సంస్థలతో పాటు గ్లోబల్ సిఇఓలు, పారిశ్రామిక నాయకులతో సహా 500 మందికి పైగా పెట్టుబడిదారులు పాల్గొంటున్నారు.

**ప్రపంచ పెట్టుబడిదారులతో ప్రధాని మోడీ:**

నైస్‌లో జరగనున్న భారత్ ఇన్నోవేట్స్ సమ్మిట్ ప్రారంభోత్సవానికి ముందు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం భారత్, ఫ్రాన్స్, పలు ఇతర దేశాలకు చెందిన ఎంపిక చేసిన పెట్టుబడిదారులు, వెంచర్ క్యాపిటల్ నాయకులతో సమావేశమయ్యారు. భారత్, ఫ్రాన్స్ తమ ప్రత్యేక ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యం కింద వర్ధమాన సాంకేతికతలు, ఆవిష్కరణలు, వ్యవస్థాపకతలో సహకారాన్ని మరింతగా పెంపొందించుకోవాలని చూస్తున్న తరుణంలో పెట్టుబడిదారులతో ఈ సమావేశం జరిగింది.

**ప్రధాని మోడీకి ఆత్మీయ స్వాగతం**

ఫ్రాన్స్ నైస్‌నగరంలో ప్రధాని మోడీకి ఆ దేశ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం నైస్‌లోని ప్రవాస భారతీయులతో సమావేశమయ్యారు. వారితో ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన విషయాలను ప్రధాని మోడీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. "నైస్‌లోని భారతీయ సమాజం నుండి చిరస్మరణీయమైన స్వాగతంలభించింది. వారు తమ దేశానికి కొన్ని వేల కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ, భారతదేశంతో మన ప్రవాస భారతీయుల బంధం మునుపెన్నడూ లేనంత బలంగా ఉంది" అని ప్రధానమంత్రి మోడీ 'ఎక్స్'లో రాసుకొచ్చారు.

**మెక్రాన్‌తో కలిసి చారిత్రక 'విల్లా కెర్లియోస్' సందర్శన**

ప్రధాని నరేంద్ర మోడీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ఆదివారం ఫ్రాన్స్‌లోని నీస్ నగరంలో ఉన్న చారిత్రక 'విల్లా కెర్లియోస్'ను సందర్శించారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు తేలికపాటి సంభాషణలో మునిగిపోయారు. విల్లాను కలియతిరుగుతూ ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. విల్లా కెరిలోస్ అనేది 20వ శతాబ్దం ప్రారంభంలో నిర్మించిన ఒక అసాధారణమైన హౌస్ మ్యూజియం. క్రీస్తుపూర్వం 2వ శతాబ్దానికి చెందిన ఒక ప్రాచీన గ్రీకు ఉన్నత కుటుంబ నివాసాన్ని నమూనాగా తీసుకుని, ఎంతో నిశితంగా ఆధునిక కాలంలో దీన్ని పునఃసృష్టించారు. ఫ్రాన్స్‌లోని ఫ్రెంచ్ రివేరా తీరంలో, నైస్, మొనాకో నగరాల మధ్య ఉన్న బ్యూలీసర్‌మెర్ అనే ప్రాంతంలో ఈ విల్లా ఉంది. మధ్యధరా సముద్రానికి అభిముఖంగా ఒక రాతి ద్వీపకల్పంపై కొలువై ఉన్న ఈ భవనం, ప్రస్తుతం చారిత్రక కట్టడంగా వర్గీకరించబడింది. దీని యాజమాన్య హక్కులను 'ఇన్‌స్టిట్యూట్ డి ఫ్రాన్స్' కలిగి ఉంది.

# మేనేజ్‌మెంట్ కోటా విధానం

>> 28.13శాతం పెరిగిందని చెప్పారు. తిరుపతి బోధనాసుపత్రిలో ఓపి 39శాతం, విశాఖపట్నం కెజిహెచ్‌లో 38శాతం, కర్నూలు బోధనాసుపత్రిలో 53శాతం చొప్పున శస్త్ర చికిత్సలు పెరిగాయని తెలిపారు. కూటమి పాలనలో ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద లబ్దిదారుల సంఖ్య 2 లక్షలకు పెరిగితే పెరగ్గా పథకం నిర్వీర్యమైందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎలా అంటారని ప్రశ్నించారు.

ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సేవల ప్రమాణాలను, ఆసుపత్రుల నిర్వహణను మెరుగు పరిచేందుకు కూటమి ప్రభుత్వం చేసిన ప్రయత్నాల వల్ల ప్రజల్లో ప్రభుత్వాసపత్రులపట్ల ఆదరణ గణనీయంగా పెరిగిందన్నారు. వ్యాధులు వచ్చినప్పుడు చికిత్స చేసేటటువంటి సంప్రదాయానికి భిన్నంగా వ్యాధులను ముందుగానే పసిగట్టి నిరోధించేందుకు తాము కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఒకరి ఆరోగ్య వివరాలను డిజిటల్‌గా క్రోడీకరించి వ్యక్తి స్థాయిలో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులను రూపొందిస్తున్నామని చెప్పారు. ఈ లక్ష్యంతోనే రూపొందించిన సంజీవని పథకాన్ని ఆగస్టులో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

# ప్రత్యేక ప్రణాళిక

>> ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమన్వయంతో ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపడం, అనకాపల్లిలో నూతన స్టీల్ ప్లాంట్ నిర్మాణం, భోగాపురం ఎయిర్‌పోర్ట్ సాధన, వైజాగ్‌లో గూగుల్ వంటి సంస్థలను కేంద్రం సహకారంతో తీసుకురావడం జరిగిందన్నారు. విజయనగరం జిల్లాలో రిలయన్స్ డేటా సెంటర్‌తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, జీడి గింజల ఇండస్ట్రీ ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వటం ఈ ప్రాంతంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఉన్న మక్కువ తెలియజేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో గజపతినగరంలో పదివేల ఉద్యోగాల కోసం ప్రణాళిక సిద్ధం చేయటం జరుగుతుందని మంత్రి తెలిపారు.

**వైసీపీ ప్రభుత్వంలో ఆస్తులు దోచుకుంటారన్న భయంతో జనం: కిమిడి నాగార్జున**

పార్టీ జిల్లా అధ్యక్షులు, డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజల ఇళ్లు, ఆస్తులు దోసుకుంటారని భయంతో ఉండేవారని, భావితరాల భవిష్యత్తు కోసం కూటమీ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని మాట్లాడుతూ దేశ ప్రజల సహకారంతో మోడీ సర్కార్ 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని రికార్డు సాధిస్తే, ఆంధ్ర రాష్ట్ర ప్రజల సహకారంతో కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకోవటం గర్వంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తూ అనేక పథకాలను అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ ముఖ్రాపు సురేష్ మాట్లాడుతూ విధ్వంస పాలనకు చరమగీతం పాడి మంచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లా బిజెపి అధ్యక్షుడు రాజేష్ వర్మ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రజా సేవకుడుగా పనిచేస్తుంటే, నియోజకవర్గంలో కొండపల్లి శ్రీనివాస్ సేవకుడిగా పని చేస్తున్నారని, అయోధ్య నిర్మాణంతో పాటు ఆపరేషన్ సింధూర వంటి కార్యక్రమాలను రూపొందించిన రూపకర్త ప్రధానమంత్రి మోడీ అని అన్నారు. సమావేశానికి ముందు మంత్రి కొండపల్లి రైతులతో, మత్స్యకారులతో సమావేశమై, సమస్యలను తెలుసుకున్నారు.

# భారీ వర్షాలు

>> అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందనివిపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. శ్రీకాకుళం, పోలవరం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, గుంటూరు, బాపట్ల, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. ఈదురుగాలులు, ఉరుములతో వర్షం పడే సమయంలో ప్రజలు చెట్ల క్రింద,భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడవద్దని సూచించారు. వర్షాలతో పొంగిపొర్లే వాగులు, కాలువలుతో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రకాశం బ్యారేజి వద్ద నీటిని దిగువకు విడుదల చేస్తున్నందున కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నదిలో పశువులను వదిలేయకుండా సురక్షి త ప్రాంతాలకు తరలించాలన్నారు. సాయంత్రం 5 గంటలనాటికి విజయనగరం జిల్లా నెల్లిమర్లలో 38మిమీ, గుర్లలో 35.7, శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో 33, శ్రీకాకుళం జిల్లా లావేరులో 32, మన్యం జిల్లా సీతంపేటలో 32, శ్రీకాకుళం జిల్లా జి. సిగడాంలో 30.5 మిమీ వర్షపాతం రికార్డైందన్నారు.వర్షపు గాలుల వల్ల ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపడి ఉంటే వాటిని గమనిస్తూ వీలైనంత దూరంగా ఉండాలన్నారు. ఆకాశం మేఘావృతమై ఉరుములు వినిపించిన వెంటనే పొలాల్లో పనిచేసే రైతులు, పశుకాపరులు మరింత అప్రమత్తంగా ఉండాలని, సురక్షి త ప్రాంతాలకు

## వారం - వర్జ్యం

15-06-2026, సోమవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
నిజ జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, మృగశిర కార్తె
అమావాస్య ఉ.8.24, పాడ్యమి తె.4.32
మృగశిర రా.7.10
వర్జ్యం : రా.2.33 - రా.3.57
దు.ము.12.34-మ.1.26,
2) మ.3.11-సా.4.03
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** తండ్రి ద్వారా ఆస్తి ధనలాభాలు పొందుతారు. ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పుతుంది. వస్త్రలాభం.

**వృషభం:** అనేకాంశాలు అనుకూలంగా ఉన్నా నిష్కారణమైన చికాకులు కొంత అశాంతికి గురి చేస్తాయి.నూతన విద్యావకాశాలు కలవు.

**మిథునం:** అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. కాంట్రాక్టులు లాభిస్తాయి. దీర్ఘకాలిక సమస్యలనుండి బయటపడతారు.

**కర్కాటకం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. పెట్టుబడులకు అనుకూలంగా ఉంటుంది.

**సింహం:** బ్యాంకు లావాదేవీలు అనుకూలంగా ఉంటాయి. శ్రమకు తగిన ప్రతిఫలం ప్రతిపనిలోనూ కనబడుతుంది.

**కన్య :** చిన్ని చిన్ని నిర్మాణ పనులకు ధనం ఖర్చు చేయవలసి వస్తుంది. వృత్తిలో చెప్పుకోదగిన ఒడిదుడుకులు ఉండవు.

**తుల :** సెంటిమెంటు వస్తు భద్రత పట్ల జాగ్రత్తలు పాటించండి. కీలక వ్యవహారాలలో గోప్యతను వహించి లాభపడతారు.

**వృశ్చికం:** మీ వెంటే ఉంటూ మీ వైరి వర్గానికి సహాయ సహకారాలు అందించే వారిని గుర్తిస్తారు.శుభవార్తలు అందుకుంటారు.

**ధనుస్సు:** దగ్గరి బంధువులతో కొలిక చర్చించి ఒక శుభకార్యాన్ని ఖరారు చేస్తారు. విందులో పాల్గొంటారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిని పొందుతారు.

**మకరం:** మీకు ఇష్టమైన తోటలు కొనుగోలు చేస్తారు. ప్రభుత్వ ఉద్యోగులకు స్థాన చలనం. సంఘంలో ప్రత్యేక గౌరవం.

**కుంభం:** కొత్త పెట్టుబడులకు తగిన లాభం పొందుతారు. ఆరోగ్యం, వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.వస్త్రలాభం.

**మీనం :** పరిశోధనలు, సాంకేతిక విషయాలపై ఖసక్తి చూపుతారు. విదేశీ పర్యటన అవకాశాలు ఉన్నాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ఆదివారం న్యూఢిల్లీలో యమునానది శుభ్రతా కార్యక్రమంలో పాల్గొన్న సిఎం రేఖా గుప్తా

# చీలిన తృణమూల్

>> ప్రత్యేకంగా కూర్చుంటామని ఆమె తెలిపారు.ఈ పరిణామంతో లోక్‌సభలో 28 మంది సభ్యులు ఉన్న తృణమూల్ కాంగ్రెస్‌కు గట్టి దెబ్బ తగిలింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు ప్రతిపక్ష బలంకూడా గణనీయంగా తగ్గనున్నట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. చట్టపరమైన ఇబ్బందులు తప్పించేందుకే నిర్ణయంప్రత్యేక వర్గంగా ఏర్పడితే ఎదురయ్యే చట్టపరమైన సమస్యలను నివారించేందుకే ఎన్‌సిపిలో విలీనమయ్యే నిర్ణయం తీసుకున్నట్లు వర్గాల సమాచారం. తృణమూల్ సీనియర్ నేత సుదీప్ బంద్యోపాధ్యాయ్ మాట్లాడుతూ, 'మేము నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీలో విలీనమవుతున్నాం. ఇది ఒక ప్రాంతీయ పార్టీ అని చెప్పారు. పార్టీలో మూడింట రెండొంతుల మెజారిటీతో బయటకు వచ్చిన వెంటనే అదే పార్టీ పేరుపై హక్కు కోరలేం. జూలైలో తృణమూల్ పేరును మాకు కేటాయించాలని కోరతామన్నారు. ఆ విషయంలో తుదినిర్ణయం కోర్టే తీసుకుంటుందని' వివరించారు.

**తిరుగుబాటు ఎంపీలపై తృణమూల్ ఆగ్రహం**

తిరుగుబాటు వర్గంపై తృణమూల్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ సీనియర్ నేత మదన్ మిత్రా మాట్లాడుతూ, మమతా బెనర్జీ నాయకత్వాన్ని బలోపేతం చేస్తామని చెప్పి తృణమూల్ గుర్తుపై ఎన్నికల్లో గెలిచారు. ఇప్పుడు ఆ హామీని విస్మరించి పార్టీని వీడటం మోసం చేసినట్టేనని విమర్శించారు.ఈ అంశాన్ని కోర్టుకు తీసుకెళ్తారా అనే ప్రశ్నకు ఆ నిర్ణయం మమతా బెనర్జీ తీసుకుంటారు. మూడింట రెండొంతుల మద్దతు ఉందని చెప్పడం మాత్రమే సరిపోదు. ప్రత్యేక పార్టీ ఏర్పాటుకు అనేక ప్రక్రియలు ఉన్నాయి. ఇది కేవలం ప్రారంభం మాత్రమేనని అన్నారు. ముందుగా స్పీకర్‌ను ఆశ్రయించిన తృణమూల్ఇదిలా ఉండగా, తిరుగుబాటు వర్గాన్ని గుర్తించవద్దని కోరుతూ తృణమూల్ ఎంపీలు సాగరికా ఘోష్, కీర్తి ఆజాద్‌లు స్పీకర్ ఓం బిర్లాను కలిశారు. పార్టీ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటరీ పార్టీ నేత అభిషేక్ బెనర్జీ తరఫున లేఖను సమర్పించారు.ఆ లేఖలో లోక్‌సభలోని శాసనసభా పార్టీ ఉనికి రాజకీయ పార్టీ నుంచే ఉద్భవిస్తుంది. పార్టీకి చెందిన కొంతమంది సభ్యులు తమ ఇష్టానుసారం విడిపోయి స్వతంత్ర వర్గంగా గుర్తింపు కోరలేరని పేర్కొన్నారు. స్పీకర్ రాజకీయ పార్టీని మాత్రమే గుర్తిస్తారని, ఒకే పార్టీపై రెండు వర్గాలు హక్కు కోరితే అసలు పార్టీ ఏదో నిర్ణయించే బాధ్యత స్పీకర్‌దేనని తృణమూల్ తన వాదనలో పేర్కొంది.ఈ పరిణామాలు పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లోనే కాకుండా జాతీయ రాజకీయాల్లో కూడా కీలక మార్పులకు దారితీసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## చిన్నారి జ్ఞానేశ్వరి కేసుపై డి సిఎం పవన్ మళ్లీ ఆరా

**విజయవాడ.జూన్ 14, ప్రభాతవార్తప్రతినిధి:** కాకినాడ జిల్లా తుని మండలం సీహెచ్ అగ్రహారంలో అదృశ్యమైన రెండేళ్ల చిన్నారి జ్ఞానేశ్వరి కేసు చిక్కుముడిగా మారింది. చిన్నారి ఆచూకీ కోసం పోలీసులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టినా ఇప్పటికీ ఎలాంటి ఆధారం లభించలేదు. ఈ కేసులో కీలకంగా భావించిన పెంపుడు శునకం మృతి చెందడంతో దర్యాప్తు మరింత క్లిష్టంగా మారింది. కిడ్నాప్ కోణంలో పోలీసుల దర్యాప్తు సాగుతోంది. చిన్నారి ఆచూకీ కోసం మరిన్ని బృందాలను రంగంలోకి దించాలని మరో పర్యాయం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఈ మేరకు కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్‌తో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ప్రస్తుతం గాలింపు చర్యల్లో పాల్గొంటున్న పోలీసు, ఎస్‌డిఆర్ఎఫ్‌తో పాటు ఎన్‌డిఆర్ఎఫ్ బృందాల సేవలూ వినియోగించుకోవాలని సూచించారు. దట్టమైన అడవుల్లోకి వెళ్లగలిగే నిపుణుల సహాయం తీసుకుని, పరిసర ప్రాంతాల్లో జల్లెడ పట్టాలన్నారు.ఈ ఘటనపై హోంమంత్రి అనిత ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. రోజూ ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి కేసు వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు. మంత్రి ఆదేశాలతో ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, అటవీ శాఖ సిబ్బంది రంగంలోకి దిగారు. అధికారులు అంతా సమన్వయంతో పని చేస్తున్నారని మంత్రి తెలిపారు. అధికారులకు ఆమె పలు కీలక సూచనలు చేస్తూ చిన్నారి కోసం గాలింపు చర్యలను మరింత వేగవంతం చేయించారు.

## క్రికెట్ అయినా, ప్రెస్ కాన్ఫరెన్స్ అయినా.. అమ్మే ఫస్ట్
## నితీష్ కుమార్ రెడ్డిపై లోకేష్ ప్రశంసలు

**విజయవాడ,జూన్ 14,ప్రభాతవార్తప్రతినిధి:** అమ్మ ప్రేమ గురించి నారా లోకేష్ చేసిన ట్వీట్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. తెలుగు క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డికి సంబంధించిన వీడియోకు నారా లోకేష్ ఇచ్చిన రిప్లై ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి, టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ , నారా భువనేశ్వరి మధ్య బాండింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పే పని లేదు. అమ్మంటే తనకు ఎంత ప్రేమ ఉందో పలు సందర్భాల్లో నారా లోకేష్ ప్రజలతో పంచుకున్నారు. అలాగే భువనేశ్వరి సైతం నారా లోకేష్ క్రమశిక్షణ, పనితీరును ప్రశంసించిన ఘటనలు కూడా అనేకం. ఈ క్రమంలో అమ్మ గురించి లోకేశ్ చేసిన వ్యాఖ్యలు అందరిని ఆకట్టుకుంటున్నాయి.టీమిండియా, అఫ్గానిస్తాన్ జట్ల మధ్య శనివారం ధర్మశాల వేదికగా తొలి వన్డే జరిగిన సంగతి తెలిసిందే. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించి సిరీస్‌లో శుభారంభం చేసింది. ఇక మ్యాచ్ ముగిసిన అనంతరం ఆటగాళ్లు విలేకర్ల సమావేశంలో పాల్గొనటం సర్వసాధారణం. ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ కోసం భారత జట్టు నుంచి ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి వచ్చారు.

రిపోర్టర్లు ఆయనను ప్రశ్నలు అడుగుతున్న సమయంలో ఊహించని ఘటన జరిగింది. కొడుకు విలేకర్ల సమావేశంలో ఉన్న సంగతి తెలియని నితీష్ కుమార్ రెడ్డి తల్లి.. ఆయనకు ఫోన్ చేసింది. అమ్మ నుంచి ఫోన్ వస్తున్న విషయాన్ని గమనించిన నితీష్ కుమార్ రెడ్డి.. కాసేపు విలేకర్ల సమావేశం ఆపేశారు. ఫోన్ లిఫ్ట్ చేసి.. ఐదు నిమిషాల్లో మళ్లీ చేస్తానమ్మా అని తెలుగులో బదులిచ్చారు. ఆ తర్వాత విలేకర్లకు క్షమాపణలు చెప్పిన ఆయన.. ప్రెస్ మీట్ కొనసాగించారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఈ వీడియోకు రిప్లై ఇచ్చిన నారా లోకేష్.. క్రికెట్ అయినా, ప్రెస్ కాన్ఫరెన్స్ అయినా అమ్మే ఫస్ట్ .. వెల్ ప్లే నితీష్ అంటూ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ ఇప్పుడు వైరల్ అవుతుండగా.. నెటిజన్లు ఫన్నీ కామెంట్లు పెడుతున్నారు. ఢిల్లీకి రాజైనా, తల్లికి కొడుకే అంటూ కామెంట్లు పెడుతున్నారు.

# భారీగా సింగపూర్ పెట్టుబడులు!

>> లోనూ పాల్గొంటారు. పర్యటనలో చివరిగా సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ 2026 బిజినెస్ రోడ్ షోలో పాల్గొంటారు. ముఖ్యమంత్రి వెంట పురపాలక శాఖ మంత్రి నారాయణ, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఇడిబి సిఇఒ షన్మోహన్, సిఆర్డీఏ అధికారుల బృందం పర్యటనలో ఉన్నారు.

**ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజిక్ మెటీరియల్ హాబ్‌గా ఎపి**

రాష్ట్రాన్ని ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజిక్ మెటీరియల్ హబ్‌గా అభివృద్ధి చేసే దిశలో కార్యచరణ రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.. ఇందుకు రాష్ట్రంలో బీచ్ సాండ్ వంటి మినరల్స్‌ను సమర్థంగా వినియోగించుకోనే చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ టైటానియం, స్ట్రాటజిక్ మెటీరియల్స్ మిషన్ ( ఏపీటిఎస్ఎంఎస్) రూపకల్పన, పెట్టుబడులు, . ఈ మిషన్ ద్వారా భారీగా పెట్టుబడులు ఆకట్టుకోవడంతో పాటు వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని సిఎం అన్నారు.గనుల శాఖకు సంబందించి "ఎక్స్"లో చేసిన పోస్టులో పలు అంశాలు సమగ్రంగా వివరించారు. ఇది రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి ఊతంగా నిలుస్తుందన్నారు. ఈ మిషన్ ద్వారా వచ్చే పదేళ్లలో రూ.50,000 కోట్ల పెట్టుబడులు, 40,000 ఉద్యోగాల సాధనే లక్ష్యం కావాలన్నారు.రాష్ట్రంలోని తీరప్రాంతంలో లభించే బీచ్ సాండ్ మినరల్స్ దేశంలోనే అత్యంత విలువైనవని, వీటిలో ప్రధానంగా ఇల్మెనైట్, రుటైల్, జిర్కాన్, మోనాజైట్, గార్నెట్, సిల్లిమనైట్ వంటి ఖనిజాలు ఉన్నాయని అధికారుల సమాచార నివేదికలు స్పష్టం చేస్తున్నాయని ముఖ్యమంత్రికి తెలిపారు.

బీచ్ సాండ్ మినరల్స్ ఉత్పత్తులు పెయింట్స్, కాస్మెటిక్స్, ఔషధ పరిశ్రమ, ఏరోస్పేస్, రక్షణ రంగం, శస్త్రచికిత్స, సెరామిక్స్, ఎలక్ట్రానిక్స్, అణు ఇంధనం, అణు రియాక్టర్ భాగాల వంటి కీలక పరిశ్రమలకు అవసరం అవుతాయని వివరించారు. రాష్ట్రంలో లభిస్తున్న మినరల్స్‌ను సమర్ధవంతంగా వినియోగించుకునేందుకు మూడు ముఖ్యమైన ప్రాసెసింగ్ పార్కులను ఏర్పాటు చేయాలని అధికారులకు నిర్దేశించామని ముఖ్యమంత్రి వివరించారు. అందులో ఒకటి శ్రీకాకుళంలో టైటానియం పార్క్, సంవత్సరానికి 15 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యం. రెండవది అనకాపల్లిలో రేర్ ఎర్త్ కారిడార్, సంవత్సరానికి 25,000 టన్నుల ఉత్పత్తి లక్ష్యం. మూడవది మచిలీపట్నంలో సమగ్ర టైటానియం, రేర్ ఎర్త్ కారిడార్ అని సిఎం తెలిపారు. రేర్ మినరల్స్ విషయంలో కేంద్రం, మిగిలిన రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలు, వాల్యూ ఎడిషన్ పైనా అధికారులను మరింత అధ్యయనం చేయాలని ఆదేశించినట్లుసీఎం స్పష్టం చేశారు. వనరుల సద్వినియోగం చేసుకోవాలంటే వాటిపై అవగాహన పెంచుకోవాలని, భవిష్యత్ డిమాండ్‌కు అనుగుణంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలన్నారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తిరుపతి

fb.com/vaartha Digital

Published from Tirupathi, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Waranga Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-6-2026 సోమవారం సంపుటి: 32 సంచిక: 135 పేజీలు: 10+4 వెల: 6.50



స్వర్ణంతో మెరిసిన భారత్ ఆర్చర్లు

-'ఆట'లో




ఆదివారం ఫ్రాన్స్‌లోని నైస్ నగరంలో 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోడీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్

## 'భారత్ ఇన్నోవేట్స్'

- ప్రపంచానికి ఒక ఆహ్వానం
- ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్‌తో కలిసి పాల్గొన్న ప్రధాని మోడీ
- మేకిన్ ఇండియాను ఫ్రాన్స్ గౌరవిస్తుంది: మేక్రాన్
- ప్రవాస భారతీయులతో మోడీ భేటీ

**నైస్ (ఫ్రాన్స్), జూన్ 14:** భారతదేశం ఇకపై ప్రపంచ పరిష్కారాలను కేవలం వినియోగించే దేశం మాత్రమేకాదని, వాటికి ప్రధానంగా దోహద పడే దేశంగా మారిందని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ఆవిష్కరణలు, సాంకేతికత ద్వారా ప్రపంచానికి సుస్థిర భవిష్యత్తును అందించాలన్న న్యూఢిల్లీ దార్శనికతను ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఆదివారం మధ్యధరా తీరంలోని ఈ ఫ్రెంచ్ నగరంలో, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ సమక్షంలో జరిగిన 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమ ప్రారంభోత్సవంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో భారత దేశం, ఫ్రాన్స్, మరికొన్ని దేశాలకు చెందిన అగ్రశ్రేణి ఆవిష్కరణల స్టార్టప్‌లు పాల్గొంటున్నాయి. "ప్రపంచ ఆవిష్కరణల తదుపరి అధ్యాయాన్ని భారతదేశంతోకలిసి సృష్టిం >>2

# భారీగా సింగపూర్ పెట్టుబడులు!

## రెండు రోజుల పర్యటనకు వెళ్లిన సిఎం చంద్రబాబు బృందం

## స్టార్టప్ వెంచర్ కేపిటలిస్టులతో భేటీ

### సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్, పలువురు మంత్రులతోనూ సమావేశాలు

**విజయవాడ,జూన్ 14,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు పెట్టుబడులే లక్ష్యంగా ఆదివారం బెంగళూరు నుంచి సింగపూర్ బయలు దేరి సాయంత్రానికి అక్కడికి చేరుకున్నారు. రెండ్రోజుల పర్యటన కోసం సిఎం చంద్రబాబు సింగపూర్‌కు వచ్చారు. అక్కడ తెలుగు ప్రజలు, ఎన్ఆర్ఐలు చంద్రబాబుకు ఘనస్వాగతం పలికారు. అందరినీ పలకరించిన సిఎం చంద్రబాబు వారితో ఫొటోలు దిగారు. రాజధాని అమరావతి నిర్మాణ ప్రాజెక్టులు సహా రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు సిఎం బృందం సింగపూర్‌లో పర్యటించనుంది. 16 తేదీ రాత్రి ముఖ్యమంత్రి స్వదేశానికి తిరిగి రానున్నారు. సింగపూర్ కాలమానం ప్రకారం సోమవారం ఉదయం ఆ దేశంలోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులేతో మొదటగా సిఎం చంద్రబాబు సమావేశం అవుతారు.

పర్యటనలో తొలిరోజు స్టార్టప్ వెంచర్ కాపిటలిస్టులతో జరిగే రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌కు హాజరవుతారు. అనంతరం యుఎన్ హాబిటాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనాక్లాడియా రాస్ బాచ్‌తో విందు సమావేశంలో సిఎం పాల్గొంటారు. సింగపూర్ సీనియర్ మంత్రి లోయెన్ లింగ్‌తో సమావేశమవుతారు. గూగుల్ క్లౌడ్ అధ్యక్షుడు కరణ్ భజ్వా, జీఐసీ ఎగ్జిక్యూటివ్ కమిటీ అడ్వైజర్ లిమ్ సియాంగ్ గౌన్‌తో చర్చిస్తారు. వైసీహెచ్ లాజిస్టిక్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ రాబర్ట్ యాప్‌తోనూ, నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ టాన్ యెంగ్ చెయ్‌తో భేటీ అవుతారు. సింగపూర్ ప్రధానమంత్రి లారెన్స్ వాంగ్‌తోనూ పలు అంశాలపై చర్చిస్తారు. సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తో, సిఐఐ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి బృందంతోనూ సమావేశం అవుతారు. హోం మంత్రి కె షణ్ముగమ్, మానవ వనరుల శాఖ మంత్రి టాన్ సీ లెంగ్‌తో చివరిగా భేటీ అవుతారు. రెండవ రోజు పర్యటనలో భాగంగా 16వ తేదీ ఉదయం కాకతీయ కల్చరల్ అసోసియేషన్ సిబిఎన్ .361ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. ఎపిఎసి సెమికండక్టర్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. సుర్బానా జురాంగ్ అమరావతి ప్లానింగ్ సమావేశానికి హాజరవుతారు. అనంతరం సింగపూర్ ఉప ప్రధాన మంత్రి, వాణిజ్య మంత్రి గాన్ కిమ్ యాంగ్ బృందంతో సమావేశం అవుతారు. వరల్డ్ సిటీస్ సమ్మిట్ లీడర్షిప్ ప్లీనరీలో పాల్గొని ప్రసంగిస్తారు. వరల్డ్ సిటీస్ సమ్మిట్ ఎగ్జిబిషన్ సందర్శిస్తారు. సింగపూర్ పెవిలియన్, ఇన్నోవేటర్ల అలయ్, గూగుల్ టెక్నాలజీస్ స్టాల్స్ ప్రధానంగా పరిశీలిస్తారు. సీట్రియమ్ సమావేశం >>2



ఆదివారం సింగపూర్ చేరిన సిఎం చంద్రబాబుకు ఘనంగా స్వాగతం పలుకుతున్న ప్రవాస భారతీయులు

## ప్రకాశం బ్యారేజికి వరద కళ

### ఎగువ నుంచి భారీగా చేరుతున్న వర్షం నీరు



ప్రకాశం బ్యారేజ దగ్గర ప్రవహిస్తున్న వరద నీరు

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** ఎగువ పరీవాహక ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల వల్ల కృష్ణా నది జలకళను సంతరించుకుంది. ప్రకాశం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహం పెరిగింది. దీంతో ఈ ఉదయం గేట్లను ఎత్తివేశారు అధికారులు. సుమారు 2,000 నుంచి 3,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. నైరుతి రుతుపవనాలు ప్రవేశించిన తర్వాత ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా నది దిగువ భాగానికి నీరు వదలడం ఇదే మొదటిసారి. తెలంగాణా, ఎపీల్లోని ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు పడుతున్నాయి. దీంతో కృష్ణకు ఉప నది మున్నేరుకు వరద నీరు పెరిగింది. ఇదే సమయంలో వైరా, కట్టలేరులకు వరద నీరు పెరిగింది. ఈ వరద దిగువన కృష్ణా నదిలో కలుస్తుంది. దీంతో ప్రకాశం బ్యారేజీకి భారీ వరద నీరు వచ్చి చేరుతుంది. ఇకఇటీవల కురిసిన వర్షాల ప్రభావంతో స్థానిక పరివాహక ప్రాంతాల నుంచి బ్యారేజీకి వచ్చే నీటి ప్రవాహం పెరిగిందని అధికారులు తెలిపారు. దీంతో అదనపు నీటిని పరిమితంగా విడుదల చేసేలా నిర్ణయం తీసుకున్నారు. కృష్ణా సెంట్రల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం ఈ ఉదయం 9 గంటల నుంచి 10 గంటలమధ్య నాలుగుగేట్లు ఎత్తారు. ఆ సమయంలో >>2

## పలుచోట్ల పిడుగులు భారీ వర్షాలు

**విజయవాడ, జూన్ 14 (ప్రభాతవార్త):** పశ్చిమమధ్య బంగాళాఖాతం, దక్షి ణ నైరుతి బంగాళాఖాతం మీదుగా అల్పపీడన ద్రోణి విస్తరించి ఉందని దీని ప్రభావంతో సోమవారం మన్యం, అల్లూరి, తూర్పు గోదా వరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, నంద్యాల, >>2

# అమరావతిని ఆపలేరు..

### శరవేగంతో సాగుతున్న నిర్మాణం పనులు

### కళకళలాడుతున్న రాజధాని

### మంత్రి లోకేష్



**విజయవాడ, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి నిర్మాణం పనులకు అడ్డంకులు వేయడం సాధ్యం కాదని మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. ఈ పనులు ఆగిపోవాలనుకునే వారికి ఆ అవకాశం ఇవ్వమని స్పష్టం చేసారు. ఎక్స్ వేదికగా అమరావతిపై వస్తున్న విమర్శలకు ఘాటుగా బదులిచ్చారు. అమరావతి నిర్మాణం ఇప్పుడు వేగంగా దూసుకెళ్తోంది. ఐదేళ్ల నిరీక్షణ తర్వాత రాజధాని కళకళలాడుతోంది. పనులు ఎక్కడా ఆపడం లేదు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా కార్మికులు శ్రమిస్తున్నారు. భారీ యంత్రాలతో నిర్మాణ పనులు పరుగులు పెట్టిస్తున్నారు. అమరావతి నిర్మాణ ప్రయాణంలో ఇక పాజ్ అనే మాటే లేదని లోకేశ్ స్పష్టం చేశారు. స్పీడ్ పెంచిన అమరావతి, నవ్యాంధ్ర భవిష్యత్తుకు అసలైన గ్యారంటీ అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సారీ బ్రో ఏమనుకోవద్దు, అమరావతిలో పనులు >>2



ఆదివారం జె గుమడంలో రైతులతో మాట్లాడుతున్న మంత్రి కొండపల్లి

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

### గజపతినగరంలో 10వేల ఉద్యోగాల భర్తీ లక్ష్యం

### కొత్తపాలెం, జె గుమడంలో రోడ్లు ప్రారంభం

### డబులింజన్ సర్కార్‌తో అభివృద్ధి పరుగులు: మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**బొండపల్లి (విజయనగరం జిల్లా), జూన్ 14 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం రెండేళ్ల సమయంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ చేపట్టిన రెండేళ్ల ప్రజా పాలన విజయోత్సవ సభా సమావేశంలో పాల్గొనడం సంతోషంగా ఉందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం బొండపల్లి మండలం జె గుమడం గ్రామంలో విజయోత్సవ సభా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రూ.2 కోట్ల 34 లక్షలతో నిర్మించిన కొత్తపాలెం-జీడిపాలెం రోడ్డు, 50 లక్షల రూపాయలతో నిర్మించిన జె.గుమడం రోడ్డు ప్రారంభించి ప్రజలకు అంకితంచేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను శాలువాలతో మంత్రి కొండపల్లి సత్కరించారు. ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు మండలాలకు ప్రభుత్వం నుంచి వచ్చిన అభివృద్ధి కార్యక్రమాల నిధులను తెలియపరిచారు. గంట్యాడ మండలం తరపున పార్టీ అధ్యక్షులు భాస్కర నాయుడు ఆధ్వర్యంలో భారీ గజమాలతో మంత్రి కొండపల్లిని సత్కరించి నాగలి బహుకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని మోడీ నాయకత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం డబుల్ ఇంజిన్‌తో ఎపి అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. రెండు సంవత్సరాల కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధితో ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రాన్ని విడగొట్టి కాంగ్రెస్ చేసిన నష్టంతో పాటు వైసీపీకి ఒక్క ఛాన్స్‌తో రెండింతల నష్టం జరిగిందని, వైసిపి 10 లక్షలకోట్ల రూపాయల అప్పుల భారాన్ని ఆంధ్ర ప్రజలపై మోపిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రతినిత్యం ప్రజల్లో ఉండాలని సంక్షేమ పథకాల అమలు తీరును పర్యవేక్షించాలని, ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారన్నారు.

**వైసీపీ ఐదేళ్లలో ఆంధ్రాకు చేసింది సున్నా ప్రోగ్రామ్ చేయాలి :**
వైసిపి చేయాల్సింది రెండేళ్ల వెన్నుపోటు కార్యక్రమం కాదు... ఐదేళ్లలో ఆంధ్రాకు చేసింది సున్నా అన్న కార్యక్రమం చేయాలన్నారు. యువగళం కార్యక్రమంలో వచ్చిన ప్రతి సమస్యను మంత్రి లోకేష్ సారథ్యంలో పరిష్కారానికి కృషి చేస్తున్నారనీ, ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, >>2



## నేడు ఢిల్లీలో జనసేన సమావేశం

### పాల్గొననున్న డి.సిఎం పవన్

**విజయవాడ,జూన్ 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో 15వ తేదీన జనసేన సమావేశం నిర్వహిస్తున్నారు. జనసేన పార్టీ అధ్యక్షుడు, ఎపి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం పార్టీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ప్రాంతీయతను విస్మరించని జాతీయవాదం, భాషలను గౌరవించే సంప్రదాయం, సంస్కృతులను >>2

# కొత్త మెడికల్ కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటా విధానం


### - మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ.జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** నూతన ప్రభుత్వ వైద్య కళాశాలల్లో వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన మేనేజ్‌మెంట్ కోటా విధానం కొనసాగుతుందని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఈ మేరకు ఆయన కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. కొత్త మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో చేపట్టాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందులోభాగంగా పిపిపివిధానంలో అప్పగిస్తున్నామని, ఈ విధానం ద్వారా కేంద్ర ప్రభుత్వంనుంచి వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ వస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వం కూడా పిపిపిలో భాగంగానే ప్రభుత్వ వైద్య కళాశాలల్లో మేనేజ్‌మెంట్ కోటా, ఎన్ఆర్ఐ కోటా ప్రవేశపెడుతూ వైసిపి ప్రభుత్వం 107,108 జివోలను విడుదల చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా మేనేజ్‌మెంట్ కోటాను రద్దుచేస్తారా? కొనసాగిస్తారా? అని విలేకరులు అడగగా రద్దుచేయలేమని చెప్పారు. ఇప్పటికే దీనిపై నిర్ణయం జరిగిందని, దీనిని మార్చలేమన్నారు. గత రెండేళ్లుగా చిత్తశుద్ధితో కూటమి ప్రభుత్వంచేసిన ప్రయత్నాలవల్ల ప్రభు త్వాసుపత్రుల్లో డాక్టర్లు, ఇతర సిబ్బంది హాజరు >>2

## 'సత్తుపల్లి, కొవ్వూరు రైల్వే లైన్ చేపట్టండి'

**విజయవాడ,.జూన్ 14,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల రవాణా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సత్తుపలి -కొవ్వూరు రైల్వే లైన్ ప్రాజెక్టును వెంటనే చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైల్వే బోర్డును కోరింది. ఈ ప్రాజెక్టు అమలైతే రైల్వే శాఖకు గణనీయమైన ఆదాయం లభిస్తుందని, ఫైనాన్షియల్ ఇంటర్నల్ రేట్ ఆఫ్ రిటర్న్ (ఎఫ్ఐఆర్ఆర్) 14 శాతానికి పైగా ఉంటుందని ప్రభుత్వం వివరించింది. సత్తుపలి-కొవ్వూరు రైల్వే లైన్ పూర్తయితే కొత్తగూడెం, మణుగూరు ప్రాంతాల్లోని సింగరేణి గనుల నుంచి బొగ్గును కాకినాడ పోర్టుకు తరలించే దూరం 140 కిలోమీటర్లకు పైగా తగ్గనుంది.



ఆదివారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి ఎన్సీపిలో విలీనానికి సంబంధించిన లేఖను సమర్పిస్తున్న తృణమూల్ ఎంపీలు

## చీలిన తృణమూల్

### 20 మంది ఎంపీలు ఎన్డీయేకు మద్దతు

### త్రిపుర ప్రాంతీయపార్టీ 'నేషనల్ సిటిజన్స్'లో చేరిక

**న్యూఢిల్లీ,జూన్ 14:** తృణమూల్ కాంగ్రెస్‌లో రాజకీయ సంక్షోభం మరింత ముదిరింది. లోక్‌సభలో పార్టీకి చెందిన 20 మంది తిరుగుబాటు ఎంపీలు త్రిపురకు చెందిన ప్రాంతీయ పార్టీ అయిన నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ (ఎన్‌సిపి)లో విలీనమవుతున్నట్లు ప్రకటించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి విలీనానికిసంబంధించిన లేఖను సమర్పించిన అనంతరం తిరుగుబాటు వర్గ నేత కాకోలి ఘోష్ దస్తిదార్ ఈ సమాచారం వెల్లడించారు. తమ వర్గానికి తృణమూల్ లోక్‌సభ సభ్యుల్లో మూడింట రెండొంతుల మద్దతు ఉందని ఆమె పేర్కొన్నారు. మేము ఎన్డీయేలో భాగమవుతాం. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేస్తాం. పార్లమెంట్‌లో >>2

## కృష్ణలో పడవ బోల్తా

### నలుగురి మృతి

**సత్తెనపల్లి, జూన్ 14, ప్రభాతవార్త:** అచ్చంపేట మండలం కోనూరు గ్రామంలో ఆదివారం విషాదం చోటుచేసుకుంది. బంధువుల ఇంటి కార్యక్రమానికి వచ్చిన 9 మంది సరదాగా కృష్ణా నదిలో పడవపై లంకకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో పడవ ఒక్కసారిగా బోల్తా పడటంతో అందరూ నీటిలో పడ్డారు. స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి ఐదుగురిని సురక్షితంగా రక్షించారు. అయితే నలుగురు గల్లంతవగా, అనంతరం కార్తీక్ (12), గంధం సంధ్య (9), గంధం సైని (11), కొనతం చైతన్య (28) మృతదేహాలను వెలికితీశారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

**సిఎం చంద్రబాబు తీవ్రవిచారం : మృతుల కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియో**
పలనాడు జిల్లా కోనూరు వద్ద కృష్ణా నదిలో పడవ బోల్తాపడి నలుగురు >>2

వార్త

విశ్వవిద్యాలయాల్లో చదివిన వారు, పట్టాలు పుచ్చుకున్నవారు మాత్రమే విద్యావంతులు కారు. గడ్డుకాలంలో తొణకనివారు, సామాజిక వ్యవహారాల్లో తెలివిగా ఉండేవారు కూడా విద్యావంతులే.

న- లావోసు


# రాచపుండుకు ధరల సలుపు!

బతుకగలిగినంత కాలమే కాదు బతకాలనుకున్నంత కాలం కేన్సర్ మహమ్మారి మానవాళి దరి చేరకపోవడం వైద్యశాస్త్ర అద్భుతం. అలనాడు రాచపుండుకు వైద్యం లేదు. ఆధునిక వైద్య విధానంలో కేన్సర్‌ను ముందుగా కన్గొని వైద్యం చేయడంతో రోగి జీవన ప్రమాణాన్ని పెంచగలుగుతున్నారు. అది సంప్రదాయ వైద్యమా? ఔషధ సేవనమా? కీమోథెరపీలా? ఎలాంటి చికిత్సకైనా కేన్సర్ లొంగుతుందనే ప్రజల్లో నమ్మకం కలిగించడంలో ఎంతో మంది వైద్యులు కృతకృత్యులయ్యారు. అందుకే కేన్సర్‌చికిత్సలో అధునాతన శాస్త్రీయ చికిత్సలు రోగుల్లో ఆశలు రేపుతున్నాయి.వచ్చింది కేన్సర్ కదా! దాని ప్రస్థానం అంతిమయాత్రేనని బాధపడుతూ వైద్యం ఎందుకులే డబ్బులు దండుగ అనే ఆలోచన నుండి చాలా మంది బయటపడిపోయారు. భారత్‌లో గత పదేళ్లకాలంలో మహిళల్లో కేన్సర్ రుగ్మత బాగా పెరిగింది. 2024లో 7.8లక్షల మంది మహిళలే కేన్సర్ బారినపడ్డారు. ఆధునిక శాస్త్రీయ పరిశోధనలు కేన్సర్ కణ నిర్మూలనకు వీలైన వినూత్న చికిత్సలను అందుబాటులోకి తెచ్చాయి. కేన్సర్ మూలకణాలను, రూపాలను, దశలను కనుగొనేందుకు 'పెట్' స్కాన్‌లు అందుబాటులోనే ఉన్నాయి. ఇన్ని సౌకర్యాలున్నా కేన్సర్ నివారణ ఔషధాలు సామాన్యుడికి అందకుండాపోతున్నాయి. ఎన్నో ఔషధాలకు జనరిక్ ఔషధాలను సామాన్యుడికి అందించగలుగుతున్నా కేంద్ర ప్రభుత్వం కేన్సర్ రోగులకు చౌకధరకు ఔషధాలు అందించడంలో వెనుకబడింది. తాజాగా కేన్సర్ నిరోధక ఔషధాలను 50 శాతం పెంచాయి. రానురాను ఆధునిక వైద్య చికిత్సలు తక్కువ ఖర్చుకే అందుబాటులోకి రావడంతో కేన్సర్ రోగాల్లో తమ జీవన ప్రమాణంపై ఎంతో భరోసా ఏర్పడి మనోవ్యాకులత లేకుండా దర్జాగా కాలం గడిపేస్తున్నారు. ఎంతో ధీమాగా ఉన్నారు. కేన్సర్ అధునాతన చికిత్సలు వ్యాధి నిర్ధారణ పరికరాలు ఎన్నెన్నో ఆవిష్కరణలు సమాజానికి అందుతున్న వేళ ఔషధ ధరలు పెరిగిపోవడం అత్యంత విచారకరం. కేన్సర్ మందులు, టెటనస్ సీరం, చిన్న పిల్లల వాక్సిన్‌ల ధరలను ఒక్కసారిగా 50 శాతం పెంచుతూ జాతీయ ఫార్మాస్యూటికల్ ధరల నియంత్రణ అథారిటీ (ఎన్.పి.పిఎ) తీసుకున్న నిర్ణయం కేన్సర్ రోగులు మీద శరాఘాతమే. వీరి రోగ చికిత్సలో ఒక్క డోస్ ఆలస్యమైనా రోగి ప్రాణాలపై ప్రభావం చూపుతుంది.పెరిగిన ధరల ప్రభావమూ ప్రాణాంతకమే. ఈ రెండు సమస్యలూ రోగిని చావనివ్వక, బతుకనివ్వక త్రిశంకు నరకంలో ఉంచే పరిస్థితి కాగలదు. ఒకపక్క ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సామాన్యుడి ప్రయోజనాలు కాపాడే వైపుగా తీసుకుకెళ్లే లక్ష్యంతో ముందుకు సాగుతుంటే అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మూలిగే నక్కపై తాడిపండు పడ్డ చందంగా కనపడుతోంది. ప్రస్తుత దేశ కాలమానఆరోగ్య వాతావరణ పరిస్థితుల్లో కీలక ఆంకాలజీ ఔషధాలు, ఇమ్యూనో గ్లోబులిన్ ఇంజెక్షన్‌లు వ్యాక్సిన్‌ల గరిష్ట ధరలను సవరించడం అవసరమని ఔషధ తయారీదారుల వాదన. కానీ ఒక్కసారిగా ఈ భారం రోగి తట్టుకోలేనిది. దేశంలో కేన్సర్ చికిత్స పొందుతున్న 35 లక్షల మంది రోగులది మోయలేని దైన్యం. సిస్ప్లాటిన్, కార్బోప్లాటిన్ మందులు కేన్సర్ రోగనివారణలో కీలకంగా వాడుతుంటారు. ఇవి రెండూ కీమోథెరపీ ఔషధాలు. ఈమందుల ధరల పెంపులో వాడే అతిఖరీదైన 'ప్లాటినం' ముడి సరుకుల గురించి చెప్పచ్చునేమోకానీ మిగిలిన ఔషధాల ధరలు అదే స్థాయిలో పెంచడం అంత సమర్థనీయం కాదు. పెరిగిన ఉత్పత్తివ్యయాల విషయంలో మందుల తయారీదారులు ఆందోళన కాదనలేం.కానీ కేన్సర్ రోగుల మీద పడే భారం గురించి ప్రభుత్వమే ఆలోచించాలి. లేకుంటే ప్రధాని తన మానస పుత్రికగా చెప్పుకునే 'ఆయుష్మాన్ భారత్' పథకం లక్ష్యం నెరవేరనట్లే! ఆయుష్మాన్ భారత్ లక్ష్యాలు అందనంత ఆకాశంలో ఉంటే ఆపథకం ప్రయోజనాలు సామాన్యుడికి చేరకుండా దూరంగా జరగడం ప్రభుత్వ ప్రతిష్టకు అంత మంచిది కాదు. ఆయుష్మాన్ భారత్ పథకంలో 5 లక్షల రూపాయల మేరకు నగదు రహిత వైద్యంతోపాటు కేన్సర్ శస్త్రచికిత్సలు,కీమోథెరపీ, రేడియోథెరపీ వంటి సేవలున్నాయి. ఇప్పుడీ ప్రాణాంతక వ్యాధులను నయంచేసే ఔషధాల ధరలుపెంచిన నేపథ్యంలో కేన్సర్ రోగుల బతుకు అంధకారం కాకుండా చూసుకునే బాధ్యత కేంద్రప్రభుత్వం మీదఉంది.ఒకవైపు ప్రభుత్వం ధరలను నియంత్రించాలని చూస్తూ మరోపక్క తయారీదారుల లాభదాయకతను దృష్టిలో ఉంచుకుని, వారికి నష్టాలొస్తే ప్రాణాధార ఔషధ ధరల ఉత్పత్తి ఆగిపోతుందన్న భయంతో కేంద్రంవారికి అవసరమైన విధంగా ధరల సర్దుబాటు చేయడం భారతీయ ఆరోగ్య విధానంలో వైరుధ్యం ఉన్నట్లు స్పష్టమౌతోంది. కేన్సర్ నివారణలో కీలక మందులు ఉత్పత్తి, సరఫరా సాధ్యాసాధ్యాల రీత్యానే ప్రాణాధార మందుల ధరలు పెంచాల్సిన అవశ్యకత ఏర్పడిందని ఎన్‌పిపిఎ వివరణనిస్తోంది. కర్ర విరగదు పాము చావదు' అన్నరీతిలో కాకుండా పేదలకు ప్రాణాధారాల మందులు అందుబాటులో ఉంచే విధంగా కేన్సర్ నివారణ 'ఔషధ సబ్సిడీ'ని ప్రవేశపెట్టడం కేంద్ర ప్రభుత్వం తక్షణకర్తవ్యం. ఇప్పుడు పెరిగిన ధరల నేపథ్యంలో ఆయుష్మాన్ భారత్ వైద్యప్యాకేజిల మీదకూడా పడుతుంది. ఆసుపత్రులు ఒత్తిడి తట్టుకోలేక చేతులు ఎత్తేస్తే తొలుత ఇబ్బంది పడేది పేదరోగులే. భారత్‌లో దొరికే ఆధునిక వైద్యం కోసం ఎంతోమంది విదేశీయులు కూడా వస్తుండడమే మెడికల్ టూరిజంకానీ వైద్యం ఖరీదౌతోందని తెలిస్తే వెనుకంజే తప్ప వారికి గత్యంతరం లేదు. ఆయుష్మాన్ భారత్ వైద్య సౌకర్యాలకు, ఔషధ ధరలకూ మధ్య పొంతన కుదరక ధరల చట్టంలో రోగి సతమతమవకుండా పథకాన్ని పునర్నిర్వచించాలి.



చేజారిన ఓ నిమిషాన్ని భూమిపై ఉండే సిరిసంపదలేవీ తిరిగి చేకూర్చజాలవు.

మార్టిన్ లూథర్ కింగ్



దేనినైనా ఆశించబోయే ముందు అందుకు కావలసిన అర్హతను సంపాదించుకో.

బర్ట్రండ్ రస్సెల్

# ఆధార్‌తో 'సర్'ను సరిచేయలేమా!

**ప్రతి చిన్న విషయానికి గుర్తింపు కార్డుగా ఆధార్ కార్డును ఉపయోగిస్తున్నారు. ఎవరైనా ఆధార్ కార్డు ఉన్నచోటే ఓటు హక్కును కూడా కలిగి ఉండటం మంచిది. ఒకవేళ ఆధార్ కార్డు ఒక అడ్రస్‌లో ఉండి, ఓటుహక్కు ఇంకొక అడ్రస్‌లో ఉంటే ఆధార్ కార్డు అడ్రస్‌ను త్వరితగతిన సులభంగా మార్చుకునే అవకాశం కల్పించాలి. దీంతో అనేక సమస్యలు పరిష్కారం అవుతాయి. అప్పుడు మాత్రమే ఓటర్ల జాబితా ప్రక్షాళన అనేది బాగా జరుగుతుంది. ఏది ఏమైనా ఓటర్ జాబితా ప్రక్షాళనలో బిఎల్ ఓ లు, వారి పైఅధికారులు, బిఎల్‌ఎలు ,రాజకీయ పార్టీలు ప్రజలు నిష్పక్షపాతంగా, నిజాయితీగా వ్యవహరించినట్లయితే ఓటరు జాబితా పూర్తిగా ప్రక్షాళన అవుతుంది. అప్పుడే 'సర్' లక్ష్యం నూటికి నూరు పాళ్లూ నెరవేరినట్లే.!**

డాక్టర్ టి .సేవకుమార్

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్)మూడవ దశ జూన్ నెలలో కొన్ని ఇతర రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో ప్రారంభం కాబోతోంది. ఇందులో ఎన్నో దశల ప్రక్రియలు ఉన్న,ముఖ్యంగా నెలరోజుల పాటు బూత్ లెవెల్ ఆఫీసర్స్ (బిఎల్ఓలు) ఇంటింటికి తిరిగి ఎన్యుమరేషన్ పత్రాలుఇచ్చి, పూర్తి చేసిన తర్వాత వాటిని స్వీకరించి, ఆ పత్రాలను ఇచ్చిన వారికే ఓటు హక్కు కల్పించడంలో కీలక పాత్ర పోషించబోతున్నారు. గతంలో 2002లో మన ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన ఈ సమగ్ర సవరణను 24ఏళ్ల తర్వాత మళ్లీ 2026లో మన తెలుగు రాష్ట్రాలలో చేపడుతున్నారు. దేశ స్వాతంత్రానంతరం జరుగుతున్న11వ సమగ్ర సవరణ ఇటీవల 2025లో తొలిసారిగా బీహార్‌రాష్ట్రం నుంచి ప్రారంభించారు.ఈ సవరణలో ఆ రాష్ట్రంలో సర్వసాధారణ గుర్తింపు కార్డుగా భావించే ఆధార్ కార్డును అంగీకరించకుండా ఈసీ సూచించిన మొత్తం 11రకాల కార్డులు, పత్రాలను ఆమోదించి ఓటు హక్కును కల్పించడంతో రాజకీయ పార్టీలలో కలవరం మొదలైంది. అదే లేకుంటే సర్ సజావుగా సాగిపోయేది. 20సంవత్సరాల వ్యవధిలో ఈసీ ప్రకటించిన గణాంకాల ప్రకారం చనిపోయిన వారు, డూప్లికేట్ ఓటర్లు, వివిధ కారణాలతో రాష్ట్రం పరిధి దాటి వెళ్లి పోయినవారు, ఇంకా అసలు ఆచూకీ తెలియని వారు మొత్తం 68లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. ఈ విషయంలో ఈసీ, ప్రతిపక్ష పార్టీల మధ్య పెద్ద యుద్ధమే జరిగింది. రాహుల్ గాంధీ 'ఓట్ చోర్' యాత్రకు అంకురార్పణకు ఈ తకరారుతో మొదలు, దేశవ్యాప్త ప్రతిపక్షాల నిరసనలు సర్‌పై ప్రభావం చూపలేకపోయాయి. రెండో దశలో మరి కొన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో జరిగింది. ఈ దశలో పశ్చిమ బెంగాల్‌లో జరిగిన రభస ఏ రాష్ట్రంలోనూ జరగలేదు. 90లక్షలకు పైగా ఓట్లను తొలగించారు. ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా, ఈ అంశంలో ఏర్పడిన సందేహాలపై సుప్రీంకోర్టులో వాదించారు కూడా. చివరికి ఈసీ, టిఎంసి, బిజెపిల పరస్పర ఆరోపణలు, దాడులు సుప్రీంకోర్టుకే తలనొప్పి తెప్పించాయి. ముఖ్యంగా'సర్' లో చాలా రాష్ట్రాలలో అధికార పక్షం, ప్రతిపక్షాల ఓటర్లను గుర్తించి..ఆయా రాష్ట్రాలలో రాజకీయ పార్టీల అధికారమే లక్ష్యంగా..కొందరి ఓటర్లను కొందరు కావాలనే ఉద్దేశపూర్వకంగా ,అక్రమంగా తొలగించారన్నది ప్రస్తుత ప్రధాన ఆరోపణ. ఈ ఆరోపణలలో వాస్తవం లేదని నిరూపించుకోవాల్సిన బాధ్యత 'సర్' పై అంటే ఈసీ పైనే ఉంది. ఇటీవల సుప్రీంకోర్టు'సర్' చట్టబద్ధమైనదని ఆ హక్కు ఈసీకి ఉందని తేల్చి చెప్పింది. ఈసీ మాత్రం తన పని తాను చేసుకుపోతూనే ఉంది. ఇక అసలు విషయానికి వస్తే.. మన రెండు తెలుగురాష్ట్రాల్లో దేశ సరిహద్దు రాష్ట్రాలైన బీహార్, పశ్చిమ బెంగాల్‌లలో లాగా ఎక్కువ మంది అక్రమ వలసదారులు ఉండకపోవచ్చు. అయితే హైదరాబాద్ వంటి నగరాలలో అక్రమ వలసదారులుకొందరు ఉండవచ్చు. ఇటీవల ఉగ్రవాదుల మూలాలు విజయవాడలో గుర్తించాక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అక్రమవలసదారులు లేరనే నిర్ణయానికి రాలేని పరిస్థితి. ఈ నేపథ్యంలోసర్ ఓటర్ల జాబితా ప్రక్రియలోలోపాలు ఎక్కడ ఉంటున్నాయి?ఎవరు,ఎలా సరిదిద్దాలి? అనే అంశంపై చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్క భారతీయ పౌరుడికి ఓటు హక్కు కల్పించాలన్న రాజ్యాంగబద్ధహక్కును ఎలా పరిరక్షించుకోవాలనే అంశంపై దృష్టి సారించాలి. ఇతర రాష్ట్రాల్లోని అనుభవాలను స్వీకరించి ,అధ్యయనం చేసి లోపరహిత ఓటర్ జాబితా తయారు చేయవలసిన కర్తవ్యం ఈసీ,ప్రభుత్వ అధికారుల పైన ఉంటే... అందుకు పూర్తిగా సహకారం అందించవలసిన



బాధ్యత ప్రజల పైన, రాజకీయ పార్టీల పైన ఉందన్నది వాస్తవం. ఆ బాధ్యతా యుత, కర్తవ్య నిర్వహణలో భాగంగా ప్రభుత్వ అధికారు లతో పాటు ,ఈసీ గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలకు భాగస్వామ్యం కల్పించింది. ఆ జాతీయ ,రాష్ట్ర పార్టీల తరపున బూత్ లెవెల్ ఏజెంట్ (బిఎల్ఏ) లను నియమించుకునే అవకాశం కల్పించింది. అంతేగాక వీరికి ఈసీ,సర్‌పై పూర్తిస్థాయి శిక్షణ కూడా ఇస్తున్నారు. జూలై 1 నాటికి 18 సంవత్సరాలు నిండిపోతున్న వారు కూడా ఎన్యుమరేషన్ పత్రం ద్వారా ఓటు హక్కు పొందే అవకాశం కల్పించారు. ఎవరైతే ఆమోదించబడిన ధ్రువీకరణ పత్రాలతో ఎన్యుమరేషన్ పత్రాలను తిరిగి ఇస్తారో...వారికే ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని ఈసి స్పష్టం చేసింది. తాత్కాలికంగా ఇతర ప్రాంతాలకు వెళ్ళిన వారికి ఆన్ లైన్ లో కూడా సంబంధిత పత్రాలతో ఓటు హక్కును నమోదు చేసుకునే అవకాశం కల్పించింది.అంతేగాక కుటుం బ యజమాని కూడా వారి తరఫున ఎన్యుమరేషన్ పత్రా నికి, సంబంధిత ధ్రువీకరణ పత్రాలనుజతచేసి గార్డియన్ గా సంతకంచేసి ఇచ్చే అవకాశం కూడా కల్పించింది. ఇక్కడ గమనించాల్సిన ముఖ్య విషయం ఏమిటంటే చనిపోయిన వారి తరఫున, మరోచోట ఓటుఉన్న వారి తరఫున ఎన్యు మరేషన్ పత్రాలను పూర్తి చేసి ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఇస్తే వారి ఓట్లను గుర్తించి తొలగించడం ఎంతవరకు సాధ్య మన్న విషయాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఒక యాప్ ద్వారా జరుగుతోన్న ఈ తతంగంలోనే అసలు సమస్య మొదలవుతుంది. ఆధార్‌కార్డును పరిగణలోకి తీసుకోకపోవడం వల్ల డూప్లికేట్ ఓట్లను తొలగించే అవకాశం తగ్గిపోతుంది. డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీ ద్వారా కంప్యూటర్లో కొన్ని డూప్లికేట్ ఓట్లను గుర్తించిన, సరైన నిర్ధారణ లేకుండా తొలగించలేకపోతున్నారు. ఎన్నికల సంఘం నిర్వహించిన గత స్పెషల్ సమ్మరీ రివిజన్‌లో అనేక లోపాలు ఉన్నాయి.చనిపోయిన వారిని ఓటర్ లిస్ట్‌నుండి తొలగించడంలో బిఎల్ఓలు అనేకఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఒక ఓటర్‌ను తొలగించాలంటే 2024 ఎన్నికలకు ముందు ఎన్నో నిబంధనలు ఉన్నాయి. తర్వాత వాటిని కొంతమేర సవరించారు.డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలను గుర్తించి వారి డూప్లికేట్ ఓట్లను కొంతవరకు బయటకు తీశారు. మీరు ఎక్కడ ఓటు ఉంచుకోవాలనుకుంటున్నారో తెలుపమనివారికి అప్పుడు నోటీసులు జారీ చేశారు. అందులో కొద్ది మంది మాత్రమే స్పందించారు. మరికొద్దిమంది అసలు స్పందించలేదు. డూప్లికేట్ ఓటర్ ను కచ్చితంగా తొలగించాలి అంటే ఆధార్ కార్డుతో అనుసంధానం ఒకటే మార్గం. అయితే సర్‌లో ఆధారకార్డును ఒక గుర్తింపు కార్డుగా మాత్రమే ఉపయోగించాలి గాని, పౌరసత్వం నిర్ధారణ కోసం ఉపయోగించకూడదని... ఆధార్ కార్డు ఉన్నంత మాత్రాన ఓటు హక్కు కల్పించబోమని చెప్పడం కుదరదని సుప్రీం కోర్టు ఆదేశాలు ఉండటంతో ఆధార్‌కార్డు ద్వారా డూప్లికేట్ ఓట్లను తొలగించడంలో కొంత స్తబ్దత ఏర్పడింది. సర్‌లో కుటుంబ యజమాని ప్రస్తుతం ఇంట్లోలేని వ్యక్తుల ఎన్యుమరేషన్ పత్రాలను పూర్తిచేసిఇచ్చే అవకాశం కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో నియమించే బిఎల్ఏలకు అక్కడ ఓటర్లందరూ తెలిసి ఉండే అవకాశం ఉంటుంది. అర్బన్ ఏరియాలో ఆ పరిస్థితి లేదు .నేడు తమ ఇంటి పక్కన ఎవరు ఉంటున్నారో కూడా తెలియని పరిస్థితి నగరాలలో నెలకొనిఉంది.ఈ నేపథ్యంలో అర్బన్ ఏరియాలో డూప్లికేట్ ఓట్లను తొలగించడం కోసం గుర్తింపు కార్డుగా ఆధార్ కార్డు ఉపయోగిస్తే డూప్లికేట్ ఓట్లు తొలగించడం చాలా సులభతరం అవుతుంది.సుప్రీంకోర్టు ఆధార కార్డును పౌరసత్వ నిర్ధారణకు ఉపయోగించకూడదని చెప్పిందే కానీ డూప్లికేట్ ఓట్లను తొలగించటంలో ఉపయోగించ వద్దని చెప్పలేదు. నేడు ఆధార్ కార్డు భారతదేశంలో ,తెలుగు రాష్ట్రాల్లో లేనివారు దాదాపు లేరనేచెప్పాలి.పుట్టిన తర్వాత కొద్ది రోజులకే ఆధార్ కార్డు తీసుకుంటున్నారు. ప్రతి చిన్న విషయానికి గుర్తింపు కార్డుగా ఆధార్ కార్డును ఉపయోగిస్తున్నారు. ఎవరైనా ఆధార కార్డు ఉన్నచోటే ఓటు హక్కును కూడా కలిగి ఉండటం మంచిది. ఒకవేళ ఆధార్ కార్డు ఒక అడ్రస్‌లో ఉండి, ఓటుహక్కు ఇంకొక అడ్రస్‌లో ఉంటే ఆధార కార్డు అడ్రస్ ను త్వరితగతిన సులభంగా మార్చుకునే అవకాశం కల్పించాలి. దీంతో అనేక సమస్యలు పరిష్కారం అవుతాయి. అప్పుడు మాత్రమే ఓటర్ల జాబితా ప్రక్షాళన అనేది బాగా జరుగుతుంది. ఏది ఏమైనా ఓటర్ జాబితా ప్రక్షాళనలో బిఎల్ ఓ లు,వారి పై అధికారులు, బిఎల్‌ఎలు ,రాజకీయ పార్టీలు ప్రజలు నిష్పక్షపాతంగా, నిజాయితీగా వ్యవహరించినట్లయితే ఓటరు జాబితా

# అపరిశుభ్రతకు నిలయాలుగా ప్రభుత్వ ఆసుపత్రులు!


బుగ్గన మధుసూదనరెడ్డి

మన రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి పట్ల ఎంతో శ్రద్ధాశక్తులు కనబరుస్తూ అక్కడి పరిసరాల పరిశుభ్రతను, మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు తగిన బడ్జెట్ ఏర్పాటు చేసి ఎన్నో చర్యలు తీసుకుంటున్నప్పటికి ప్రభుత్వ అసువత్రిలోని కొంతమంది సిబ్బంది నిర్లక్ష్య వైఖరి మూలాన అక్కడి రోగుల వార్డులు ఎలుకలకు, దోమలకు, పాములకు, విషసర్పాలకు నిలయా లుగా మారుతూ అక్కడికి వైద్య నిమిత్తమై వస్తున్న రోగు లకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోని వార్డులు ఒక నరకకూపంగా మారుతుండటం కడు శోచనీయం.ప్రయివేటు వైద్యశాలల్లో చికిత్స శక్తికి మించిన పని కావడంతో బీద,బిక్కి,నిరుపేదలు తప్పనిసరి పరిస్థితుల్లో వైద్యం చేయించుకునే నిమిత్తమై ప్రభుత్వ ఆసుపత్రులకు నిత్యం ఎంతో దూర ప్రాంతాల నుంచి వందలాది మంది వస్తూ వుంటారు. మరీ వారికి లక్షలాది రూపాయలు జీతాలు తీసుకుంటున్న డాక్టర్లు, వేలాది రూపాయల జీతాలు తీసుకుంటున్న దిగువ స్థాయి ఆరోగ్య సిబ్బంది వంటివారు తమ వృత్తికి తగిన న్యాయం చేస్తూ రోగుల వార్డులు పరిశుభ్రంగా ఉండేలా తగు జాగ్ర త్తలు తీసుకునే గురుతర బాధ్యత ముమ్మాటికీ వారి భుజస్కందాలపై వుంది. ఇందులో భాగంగా అక్కడి బాత్రూంలలో గాని,వార్డులలో గాని ఎక్కడైనా పెద్ద పెద్ద రంధ్రాలు వుంటే తక్షణమే వాటిని పూడ్చివేయడంతోపాటు అక్కడి బండ సట్టం మరీ పాతపడిపోయి చీలికలు వచ్చి వుంటే తక్షణమే వాటి మరమ్మత్తులపై దృష్టి పెట్టాలి. అప్పుడే అక్కడి వార్డులలో పాములు, ఎలుకలు,దోమలు వంటివి చొరబడకుండా రోగులు తగిన రక్షణలో ఉండగలుగుతారు. ఎందుకంటే అక్కడికి వచ్చే రోగులు ఎంతో అపాయకరమైన పరిస్థితుల్లో, ఆందోళనతో ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తూ వుంటారు. అలాంటి రోగులు వారి తరపున సహాయకారిగా ఉండేందుకు వచ్చే వారి కుటుంబసభ్యులకు తగిన సౌకర్యాలు కనీసం ఒక మోస్తారులోనైనా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వ ఆసుపత్రులలోని సిబ్బంది పై ఎంతైనా వుంది. ఏదిఏమైనా ప్రభుత్వ సర్వజన వైద్యశాలలు అనేవి సామాన్యులకు,నిరుపేదలకు ఒక దేవాలయాల వంటివి కాబట్టి అక్కడికి విచ్చేసే రోగుల పట్ల భగవంతుడు భక్తులకు అనుగ్రహమిచ్చినట్లు, అక్కడి డాక్టర్లు, మిగతా ఆరోగ్య సిబ్బంది వారి పట్ల ఎంతో ప్రేమానురాగాలతో, అప్యాయతతో నడుచుకొని, వారు చేరిన వార్డులలో ఎలాం టి అపరిశుభ్రత వాతావరణం లేకుండా యుద్ధ ప్రాతిపదికన తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఏమైనా 'ఆరోగ్యమే మహా భాగ్యం' అంటారే అలా ఆనారోగ్యం పాలైన తమ ఆరోగ్యా న్ని మెరుగుపరచుకునేందుకు ప్రభుత్వ సర్వజన వైద్యశాల లకు వచ్చే నిరుపేద రోగుల పట్ల కాస్త కనికరం చూపి అక్కడి పరిసరాలలో దుమ్ము, ధూళి పేరుకుపోకుండా,విష పురుగులు, తేళ్లు వంటివి సంచరించకుండా అత్యంత అప్ర మత్తతతో వ్యవహారించాల్సిన తక్షణ కర్తవ్యం, బాధ్యత ప్రభుత్వ ఆసుపత్రిసిబ్బంది పై ఎంతైనా వుంది ఇలా అపరి శుభ్రతకు నిలయాలుగా దురదృష్టవశాత్తు ప్రభుత్వ ఆసుప త్రులు మారితే పేద,నిరుపేద రోగులకు వచ్చినజబ్బుమాట దేవుడెరుగు లేని కొత్తజబ్బులు కొనితెచ్చుకున్నవారవుతారు. కాబట్టి

# విద్య నాణ్యత పేరుతో గతానికి 'పరీక్ష' శిక్షలా?

తరిగోపుల నారాయణస్వామి

భారత రాజ్యాంగం ప్రతి బాలబాలికకు విద్యను ప్రాథమిక హక్కుగా గుర్తించిన నేపథ్యంలో విద్యా హక్కు చట్టం అమలులోకి రావడం దేశ విద్యా చరిత్రలో ఒక కీలక ఘట్టం. విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, బోధనలో నాణ్యతను పెంపొందించడం, దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ నియామకాలకు ఒకే విధమైన ప్రమాణాలను తీసుకురావడం వంటి లక్ష్యాలతో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ప్రవేశపెట్టబడింది. ఈ లక్ష్యాలను ఎవరూ వ్యతిరేకించరు.అయితే చట్టం అమలులోకి వచ్చిన తర్వాత రూపొందించిన అర్హత ప్రమాణాలను, ఆచట్టం అమలులోకి రాకముందే చట్టబద్ధంగా నియమితులైన ఉపాధ్యాయులపై కూడా తప్పనిసరిగా వర్తింపజేయడం ఎంతవరకు న్యాయసమ్మతం అనే ప్రశ్న నేడు దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఉపాధ్యాయులను ఆలోచింపజేస్తోంది. 2010కు ముందు దేశంలోని రాష్ట్ర ప్రభుత్వాలు అప్పటికి అమలులో ఉన్న నిబంధనల ప్రకారం ఉపాధ్యాయ నియామకాలను చేపట్టాయి. టిటిసి, డీఈడీ, బిఈడి వంటి విద్యార్హతలను పరిశీలించి, ప్రభుత్వ నియామక పరీక్షలను నిర్వహించి, మెరిట్ ఆధారంగా ఉపాధ్యాయులను నియమించాయి. ఆ సమయంలో టెట్ అనే పరీక్ష విధానం అమలులో లేదు. టెట్ లేకపోయినకాలంలో టెట్ అర్హత లేకపోవడం ఎలాంటి లోపంగా పరిగణించబడలేదు. ఎందుకంటే ఆ వ్యవస్థే అప్పట్లో లేదు. ప్రభుత్వం స్వయంగా అర్హులుగా గుర్తించి నియమించిన వ్యక్తులను, దశాబ్దాల తర్వాత మరోసారి కొత్త ప్రమాణాలతో అర్హత నిరూపించుకోమని కోరడం సహజ న్యాయ సూత్రాల పరంగా అనేక సందేహాలను లేవనెత్తుతోంది.చట్టపరమైన వ్యవస్థలో ఒక ప్రధాన సూత్రం ఏమిటంటే చట్టాలు సాధారణంగా భవిష్యత్తుకు వర్తించాలి. ఇప్పటికే పూర్తయిన చర్యలను తిరిగి కొత్త ప్రమాణాలతో కొలవకూడదు. దీనినే న్యాయశాస్త్రంలో 'ప్రాస్పెక్టివ్ అప్లికేషన్'అని వ్యవహరిస్తారు. ఒక వ్యక్తి ఉద్యోగంలో చేరినప్పుడు అమలులో ఉన్న అర్హతలు, నిబంధనలు, ఎంపిక విధానాలే అతని నియామకానికి ప్రామాణికం కావాలి. భవిష్యత్తులో కొత్త ప్రమాణాలు తీసుకురావడం ప్రభుత్వ హక్కే అయినప్పటికీ, వాటిని గతానికి వర్తింపజేయడం అనేక సమస్యలకుదారితీయవచ్చు. నేడు అనేక మంది ఉపాధ్యాయులు 20,25,30 సంవత్సరాల అనుభవాన్ని కలిగి ఉన్నారు. వారు వేలాది మంది విద్యార్థులకు బోధించారు. వారి శిష్యులు వైద్యులు, ఇంజినీర్లు,న్యాయవాదులు, శాస్త్రవేత్తలు, పరిపాలనా అధికారులు, ప్రజాప్రతినిధులుగా ఎదిగారు. అలాంటి ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని ఒక్క పరీక్ష ఆధారంగా మళ్లీ అంచనా వేయడం సముచితమా అనే ప్రశ్నను విస్మరించలేం. ఉద్యోగంలో చేరిన తర్వాత సంవత్సరాల తరబడి నిర్వహించిన బోధన, సేవా రికార్డు, శిక్షణా కార్యక్రమాలు, విద్యార్థుల





ఫలితాలు, పాఠశాల అభివృద్ధిలో వారి పాత్ర వంటి అంశాలను పక్కనబెట్టి కేవలం ఒక పరీక్షనే తుది ప్రమాణంగా పరిగణించడం సమగ్ర మూల్యాంకనం కాదని ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే ప్రస్తుతం బోధిస్తున్న సబ్జెక్టుకు సంబంధం లేని అంశాలు కూడా టెట్‌లో ఉంటాయి. ఉదాహరణకు ఒక ఉపాధ్యాయుడు ఎన్నో సంవత్సరాలుగా ఒక నిర్దిష్ట సబ్జెక్టును బోధిస్తూ ఉండవచ్చు. కానీ పరీక్షలో అతని రోజువారీ బోధనతో ప్రత్యక్ష సంబంధం లేని ఇతర అంశాలపై కూడా ప్రశ్నలు రావచ్చు. అటువంటి పరిస్థితిలో పరీక్ష ఫలితాన్ని మాత్రమే ఆధారంగా తీసుకుని అతని బోధనా సామర్థ్యాన్ని నిర్ణయించడం ఎంతవరకు శాస్త్రీయం అనే ప్రశ్న తలెత్తుతోంది. వయోభారంతో పాటు ఆరోగ్య సమస్యలు, కుటుంబ బాధ్యతలు, సేవా ఒత్తిడులు కూడా అనేక మంది ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులను ప్రభావితం చేస్తుంటాయి. యువకుడిగా ఉద్యోగంలో చేరిన వ్యక్తి, మూడు దశాబ్దాల తర్వాత అదే పోటీ పరీక్షా వాతావరణంలో మళ్లీ ఉత్తీర్ణత సాధించాలని కోరడం ఆచరణాత్మకంగా కూడా సవాలుతో కూడుకున్న అంశమే. అనుభవం ద్వారా సంపాదించిన నైపుణ్యాన్ని కేవలం పరీక్షా మార్కులతో కొలవడం విద్యా రంగం సంక్లిష్ట స్వభావాన్ని పూర్తిగా ప్రతిబింబించదు. ఇక్కడ మరో కీలక ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఇదే సూత్రాన్ని ఇతర ఉద్యోగ వ్యవస్థలకు కూడా వర్తింపజేస్తే పరిస్థితి ఎలా ఉంటుంది? కొత్త న్యాయ విద్యా ప్రమాణాలు అమలులోకి వచ్చాయని ఇప్పటికే సేవలందిస్తున్న న్యాయవాదులను మళ్లీ పరీక్ష రాయమంటే అంగీకరిస్తారా? కొత్త న్యాయపరమైన ప్రమాణాలు వచ్చాయని న్యాయమూర్తులను మరోసారి అర్హత పరీక్షకు హాజరు కావాలని చెబుతారా? పోలీసు శాఖలో కొత్త శిక్షణ విధానాలు వచ్చాయని ఇరవై సంవత్సరాల సేవ కలిగిన పోలీసు సిబ్బందిని మళ్లీ నియామక పరీక్షలకు పంపుతారా? వైద్య రంగంలో కొత్త ప్రమాణాలు అమలులోకి వచ్చాయని ఇప్పటికే సేవలందిస్తున్న వైద్యులను మళ్లీఅర్హత పరీక్షలకు హాజరు కావాలని ఆదేశిస్తారా? ఈ ప్రశ్నలకు సమాధానం 'కాదు' అయితే ఉపాధ్యాయుల విషయంలో మాత్రమే భిన్నమైన ప్రమాణాలు ఎందుకు అమలవుతున్నాయనే సందేహం సహజంగానే వస్తుంది. ఉపాధ్యాయులు టెట్‌ను వ్యతిరేకించడం లేదు. కొత్తగా నియమితులయ్యే వారికి ఉన్నత ప్రమాణాలుండాలని వారూ కోరుకుంటున్నారు. కానీ చట్టంఅమలులోకి రాకముందే చట్టబద్ధంగా నియమితులైన వారిని తిరిగి కొత్తఅర్హతల కిందకు తీసుకురావడమే తమ అభ్యంతరమని చెబుతున్నారు. ఇది టెట్‌కు వ్యతిరేక ఉద్యమం కాదు. ఇది చట్టాల కాలపరిమితి అమలుపై జరుగుతున్న చర్చగా చూడాలి. ఈ మొత్తం వివాదం మరో పెద్ద వాస్తవాన్ని కూడా బయటపెడుతోంది. ప్రజాప్రతినిధులు శాసనాలు రూపొందించే సమయంలో వాటి దీర్ఘకాలిక ప్రభావాలను, ఇప్పటికే సేవలో ఉన్న ఉద్యోగుల హక్కులను, న్యాయపరమైన చిక్కులను, పరిపాలనా వాస్తవాలను మరింత లోతుగా పరిశీలించాల్సిన అవసరంఉంది. కొన్నిసార్లు మంచి ఉద్దేశంతో రూపొందించిన చట్టాలు కూడా అమలు దశలో అనేక అనుకోని సమస్యలను సృష్టిస్తాయి. అందుకే చట్ట నిర్మాణ ప్రక్రియలో విస్తృత చర్చలు, నిపుణుల సూచనలు, ప్రభావ విశ్లేషణలు తప్పనిసరి కావాలి. విద్యా నాణ్యతను పెంచడం ఎంత ముఖ్యమో, ఇప్పటికే సేవలో ఉన్న ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడడం కూడా అంతే ముఖ్యం. అనుభవాన్ని, సేవా రికార్డును, విద్యార్థుల అభివృద్ధిలో వారి పాత్రను, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొనడాన్ని, పాఠశాలల అభివృద్ధికి చేసిన కృషిని కూడా సమానంగా పరిగణించాలి. ఒక ఉపాధ్యాయుడి విలువను కేవలం ఒక పరీక్ష ద్వారా మాత్రమే నిర్ణ యించడం విద్యావ్యవస్థకు కూడా నష్టం కలిగించే అవకాశం ఉంది. ●

# ప్రజావాక్కు



### అనాధలవుతున్న తల్లిదండ్రులు

ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం పిల్లలు విదేశాలకు వెళ్లడం నేటి కాలంలో సహజమైపోయింది.చిన్నప్పుడు పిల్లల ప్రతి అడుగులోనూ తోడుగా నిలిచిన తల్లిదండ్రులు, నేడు వృద్ధాప్యంలో వారికోసం ఎదురుచూస్తూ గడుపుతున్నారు. పిల్లలు డబ్బుసంపాదించి పంపుతున్నాతల్లిదండ్రులకు కావాల్సింది డబ్బుకాదు, పిల్లల ప్రేమాభిమానాలు.ఆప్యాయమైన పలకరింపు, ఆత్మీయమైన సాన్నిహిత్యమే. ఫోన్‌లో వినిపించే స్వరం క్షణిక ఆనందాన్ని ఇచ్చినా, పక్కన ఉండే ప్రేమను భర్తీ చేయలేకపోతుంది. పిల్లలుదూరంగా ఉంటే,తల్లిదండ్రులు తమసొంత ఇంట్లో నేఅనాధలుగా మారుతున్నపరిస్థితిఆందోళన కలిగిస్తోంది.

- నిమ్మగడ్డ కృష్ణ హైదరాబాద్

### టీచింగ్ డైరీ నుండి మినహాయింపు ఇవ్వాలి

వివిధ శారీరక వైకల్యాలతో, దృష్టిలోపం, అంధత్వంతో బాధపడుతూ విద్యాబోధన చేయుచున్న లెక్చరర్స్, టీచర్స్‌కు టీచింగ్ డైరీ రాయడం నుండి మినహాయింపు ఇవ్వాలి.సహాయకులు లేనిదే తమ పనులు తాము చేయలేకపోవుచున్నారు.అందరి వలెటీచింగ్ డైరీ రాయడం వికలాంగులైన టీచింగ్ స్టాఫ్‌కు కొంత ఇబ్బందికరం. అందుకోసం కూడా సహాయకుల సహాయం అవసరం ఉంటుంది. కనుక 2026-2027 నూతన విద్యా సంవత్సరం ప్రారంభంకాబోతున్నది. కనుకగురుకులాలలో అదనంగా పని ఒత్తిడి వలన వికలాంగులు గురుకులాలలో ఇబ్బందులు పడుతున్నారు.కనుక వికలాంగులైన టీచింగ్ స్టాఫ్‌కు టీచింగ్ డైరీరాయడం నుండి మినహాయింపు ఇవ్వాలి.

- కదురు శ్రీనివాస్, వరంగల్

### రైతులకు ఆసరా కల్పించాలి

ఈ సీజన్లో తెలంగాణలో ఎక్కువ మొత్తంలో పూడిక తీత పనులు జరుగుతున్నాయి. తెలంగాణ గ్రామీణా ఆర్థిక వ్యవస్థ స్థిరీకరణలోను తెలంగాణ వ్యవసాయంలో ఉత్పత్తి ఉత్పద్దకతను పెంచడంలో పూడిక తీత పనులు ఉపయోగపడుతాయి. అయితే తెలంగాణలో నీటి వసతులు వివిధ మార్గాల ద్వారా పెరిగినా ఇప్పటికీ స్థిరనీటి వసతి లేని మారుమూల గిరిజన తాండాలు గ్రామాలున్నాయి. తెలంగాణలో ప్రతి గ్రామంలో మల్లమ్మ ఎల్లమ్మ పోషమ్మ దేవాలయాలు ఎట్లా ఉంటాయో అట్లనే ప్రతి గ్రామానికి కుంటలు చెరువులు సర్వసాధారణంగా ఉంటాయి. అయితే వాటిని పూడిక తీయించడం ముఖ్యం.

- భారత అవినాష్, జనగామ

### ఇల్లాలే జాతి నిర్మాత అంటున్న సుప్రీం

సుప్రీం కోర్టు నిన్న ఇల్లాలి ఘనతను చాటేలా తీర్పు వెలువరించింది.పంజాబ్‌లో2001లో రోడ్డుప్రమాదంలో దుర్మరణం పాలైన ఓ గృహిణికి రావాల్సిన పరిహారం విషయమై కేసు నడవగా, తుదితీర్పులో ఆమె ప్రాముఖ్యతను ఎలా చూడాలో చెప్తూ సమాజానికి దిశానిర్దేశం చేసింది. పరిహారం లెక్క కట్టేటప్పుడు ఆమెను కేవలం ఇంటిని చూసుకునే ఇల్లాలిగా పరిగణించడం తప్పు అన్నది సారాంశం. ఇంట్లో భర్త సంపాదన పై బ్రతికేమనిషిగా చూడడం అన్యాయమని,ఆమెని చూడాల్సింది ఇంటిని నిలబెట్టే మూలాధారం అన్నది నొక్కి చెప్పింది. ఆమె చేసే చాకిరీ,సేవలు వెలకట్టలేనివి. అవి లేకుంటే ఇంట్లో వారి పనితీరు ప్రభావితమై,జాతి సంపదకు నష్టం వాటిల్లుతుంది. పరోక్షంగా ఆ కుటుంబమే కాకుండా దేశం ఆర్థికంగా నష్టపోతుంది. కనుక ఇల్లాలి ఇంటి పనికి ఖరీదు కట్టాల్సిందేనంటూ చెప్పింది. ప్రస్తుతానికి ఆసేవల్ని డొమెస్టిక్ వాల్యూగా లెక్కించి కనీసంగా నెలకు 30వేల రూపాయలుగా నిర్ణయించింది.

- డా.డి.వి. జి. శంకరరావు, విజయనగరం

### జన్మిస్తే మాత్రమే చాలదు

జన్మదినం అంటే కేవలం జన్మిస్తే చాలదు నీ జననం వలన కుటుంబానికి ఏవిధంగా మేలుచేసావు. విపత్కర పరిస్థితుల్లో స్నేహితులకు,ఇతరులకు నీ వంతుగా ఏ విధమైన సహాయం చేశావు,ఇతరుల పట్ల గౌరవం,పేరు ప్రఖ్యాతలు అనేది మాత్రమే జననానికి నీవుఇచ్చే అర్థం.సార్థకతలేని జన్మదినం వృథా.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### అంతరాయం లేని విద్యుత్ అందించాలి

ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలిచిన ఆక్వా రంగాన్ని ఆదుకోవడం అత్యవసరంగా మారింది. దేశ విదేశీ మార్పిడి ఆదాయంలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ రంగం ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. అంతర్జాతీయ మార్కెట్లలో రొయ్యలు, చేపల ధరలు పతనం కావడం,రవాణా ఖర్చులు విపరీతంగా పెరగడం వల్ల రైతులు కోట్లలో నష్టపోతున్నారు. దీనికి తోడు నాణ్యమైన మేత, మందుల ధరలు నియంత్రణ లేకుండా పెరిగిపోవడం సాగు వ్యయాన్నిభారంగామార్చింది.విద్యుత్ రాయితీల కోత, నాణ్యమైన విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల నిర్వహణ ఖర్చులు మరింతపెరిగాయి.ఆక్వా ప్రాసెసింగ్ కంపెనీలు,మధ్య వర్తుల సిండికేట్ వల్ల రైతులకు గిట్టుబాటు ధర లభించక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# తిరుమల సమాచారం



## ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.కోటి విరాళం

**తిరుమల, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న అనేక పథకాలు, ట్రస్ట్‌లలో ప్రాణదానం కూడా ఒకటి. ఆదివారం ఉదయం కోల్‌కతాకు క్రిప్టాన్ ఫ్యామిలీ ట్రస్టుకు చెందిన పదమ్ కుమార్ అగర్వాల శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.1,00,00,536 కోట్ల విరాళంగా అందించారు. దాత తరఫున టిటిడి బోర్డు సభ్యుడు నన్నపనేని సదాశివరావు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథంకు విరాళం డిడిని అందజేశారు.

## పద్మావతీ ఆలయానికి రెండు గొడుగులు



**తిరుమల, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుచానూరు పద్మావతి అమ్మవారికి తమిళనాడు రాష్ట్రం సేలంకు చెందిన విష్ణు వారి ఫౌండేషన్ ప్రతినిధులు ఆదివారం రెండు గొడుగులను విరాళంగా అందజేశారు. ఆ గొడుగులను ఆలయ సూపరింటెండెంట్ సురేష్‌కు అందజేశారు. అంతకుముందు ఫౌండేషన్ ప్రతినిధులు పద్మావతీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఇన్‌స్పెక్టర్లు చలపతి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


## 18న ఆన్‌లైన్‌లో సెప్టెంబర్ ఆర్జితసేవ టిక్కెట్లు

- 18న ఎలక్ట్రానిక్ డిప్, 21న ఆర్జితసేవా టిక్కెట్లు



**తిరుమల, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న సెప్టెంబర్ నెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జితసేవలకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఈ నెల ఆర్జిత సేవా టిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్‌లో 18 గురువారం ఉదయం 10గంటలకు విడుదల చేస్తుండగా 20 వరకు బుక్ చేసుకునే సదుపాయం ఉంది. ఇక ఆర్జితసేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవల టిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 21వ తేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. సెప్టెంబర్‌లో వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనుండటంతో ఆర్జిత సేవలు ఆ తొమ్మిది రోజులు టిక్కెట్లు జారీ నిలుపుదల చేశారు. ఇక ఆర్జితసేవల టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో, కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్ చేసుకునే సదుపాయం కల్పించారు. అంగప్రదక్షణ టోకెన్లను 23 ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప) 750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 24వ తేదీ ఉదయం 10గంటలకు, వసతి కల్పన అదేరోజు విడుదల చేస్తారు. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 23వ తేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు.

## 25 నుండి పద్మావతి వార్షిక తెప్పోత్సవాలు



**తిరుమల, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుచానూరులో వెలసిన పద్మావతి అమ్మవారి ఆలయంలో వార్షిక తెప్పోత్సవాలు ఈనెల 25 నుండి 29వ తేదీ వరకు ఐదు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వ హించనున్నారు. ప్రతిరోజూ సాయంత్రం 6.30 గంటల నుండి రాత్రి 7.30 గంటల వరకు పద్మసరోవరంలో సుందరంగా అలంకరించిన తెప్పలపై విహరిస్తూ అలమేలుమంగమ్మ భక్తులకు దివ్య దర్శనమివ్వనున్నారు. ఈ తెప్పోత్సవాల్లో 25వ తేదీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణస్వామి, 26న సుందరరాజస్వామివారి తెప్పోత్సవం, 27 నుండి 29 వరకు పద్మావతి అమ్మవారి తెప్పోత్సవం నిర్వహిస్తారు. జూన్ 28వ తేదీ రాత్రి 8.30 గంటలకు గజవాహన సేవ, జూన్ 29వ తేదీ రాత్రి 8.30 గంటలకు గరుడవాహన సేవ వైభవంగా జరుగనున్నాయి. తెప్పోత్సవం అనంతరం ప్రతిరోజూ ఆలయ మాడవీధుల్లో అమ్మవారి ఉత్సవమూర్తుల ఊరేగింపు నిర్వహించనున్నారు.

**ఆర్జిత సేవలు రద్దు:** తెప్పోత్సవాల సందర్భంగా ఐదు రోజుల పాటు పద్మావతి అమ్మవారి ఆలయంలో నిర్వహించే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, జూన్ 26న జరిగే లక్షీ క్మపూజలను రద్దు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ భక్తి సంగీత కచేరీలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, భజనలు, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ఆధ్యాత్మికానందాన్ని పంచనున్నారు. అలమేలుమంగ తల్లి దివ్య కటాక్షం పొందేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని టిటిడి కోరింది.

## తిరుపతిలో మంచినీళ్లగుంట శుభ్రత



**తిరుపతి, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం మంచినీళ్ల గుంట (నరసింహ తీర్థం) శుభ్రత కార్యక్రమాన్ని కొనసాగించారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు అనూష రామకృష్ణ ఆధ్వర్యంలో వడ్డిపర్తి పద్మాకర్ శిష్య బృందం "గుడిబడి" వాలంటీర్ల సహకారంతో గత వారం ప్రారంభమైన ఈ కార్యక్రమంలో చెరువు ఒడ్డున పేరుకుపోయిన రాళ్లు, చెట్ల కొమ్మలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా అనూష రామకృష్ణ మాట్లాడుతూ, తిరుపతిలో గోవిందరాజస్వామి ఆలయా నికి తీసుకెళ్లే నీరు ఈ మంచినీళ్ల గుంట నుంచే సేకరిస్తున్నందున, ఈ పవిత్ర జలాశయాన్ని కాలువ మురుగునీరు కలుషితం కాకుండా కాపాడేం దుకు మున్సిపల్ కార్పొరేషన్ తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. పర్యావరణ పరిరక్షణతో పాటు చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన ఈ జలాశయాన్ని సంరక్షి ంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు.

# రాజకీయాల్లోకి రండి అమ్మాయిలకు బిజెపి ఆహ్వానం

- యువత రాజకీయాల్లోకి రావాలి
- వికసిత భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలి
- బిజెవైఎం రాష్ట్ర పదాధికారుల సమావేశంలో బిజెపి చీఫ్ మాధవ్



**విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిది:** అమ్మాయిలు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివియన్ మాధవ్ అభిప్రాయపడ్డారు. 25యేళ్ల లోపు ఉన్న అమ్మాయిలు తప్పకుండా రాజకీయల్లోకి వచ్చి రాణించాలని, యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవ చేసేలా బిజెపి తన వంతు కృషి చేస్తుందని చెప్పారు. విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సునీల్‌కుమార్ రెడ్డి అధ్యక్షతన బిజెవైఎం పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివియన్ మాధవ్ ముఖ్య అతిథిగా హాజరై యువతకు మార్గనిర్దేశం చేశారు. "యువత ప్రతీ ఏడాది క్యాలెండర్‌ను పెట్టుకుని వాటిని అమలు చేసే విధానాన్ని అలవరచుకోవాలి. ప్రజా సమస్యల పరిష్కారం కోసం గళమెత్తాలి. అదే సమయంలో విపక్షాలు చేసే కుట్రపూరిత దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి. కేంద్రం వంద శాతం నిధులు ఇచ్చిన ఏకైక ప్రాజెక్టు పోలవరం, త్వరలోనే పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం. రాజధాని అమరావతి నిర్మాణంలో భాగస్వామ్యమైన తీరును ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులు నేడు ఎపికి వచ్చాయి. అనేక ప్రాజెక్టులు పెట్టేందుకు ఎపికి చాలా మంది పారిశ్రామిక వేత్తలు వస్తున్నారు. విశాఖలో డేటా సెంటర్‌తో పాటు అనేక భారీ పరిశ్రమలు నెలకొల్పుతున్నారు. మోడీ ఆలోచనలు ఆకాంక్షలు, అభివృద్ధి అంశాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి. ప్రపంచంలో భాతరదేశం ప్రత్యేకంగా తన స్థానాన్ని నిలబెట్టుకున్న తీరు, మోడీ అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలి. కీటకాలతో పార్టీ పెట్టుకున్నవారి వెనుక ఎవరున్నారనేది బహిర్గతం అయింది. దేశాన్ని అభివృద్ధి బాటలో నడిచేలా యువత నుంచి లక్ష్యంతో పనిచేయాలి" మాధవ్ బిజెవైఎం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోషల్ మీడియాను సమర్థవంతంగా వినియోగించి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ సముద్ర తీర ప్రాంతంలో వెయ్యి కిలోమీటర్ల మేర పది లక్షల తాటి చెట్ల నాటే లక్ష్యంతో యువమోర్చా చేపట్టిన కార్యక్రమంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

ప్రతి ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకుని కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఏ రంగంలోకి వెళ్లాలన్నా భయాన్ని విడనాడి, కష్టపడే తత్వాన్ని అలవరచుకోవాలని అన్నారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా సమగ్ర ఆలోచనతో ముందుకు సాగాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, యువమోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుత బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సునీల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువ మోర్చా బలోపేతానికి చేరికలను ప్రోత్సహిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎపికి చేసిన సేవలు యువతకు వివరిస్తామన్నారు. రాష్ట్ర యువమోర్చాకు ఇంఛార్జి గా ఉన్న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్‌రాజు మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం యువమోర్చా చేస్తున్న కృషిని అభినందించారు. బిజెపి రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ, బిజెవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు హరికృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిత్య, బిజెవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు మిట్టా వంశీకృష్ణ, బిజెవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గోవిందా... గోవింద.. వెంకన్న దర్శనానికి 40గంటలు

- అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి వెనుదిరుగుతున్న సామాన్యభక్తులు





**తిరుమల, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశవ్యాప్తంగా విద్యాసంస్థలు ప్రారంభమైనా, వారాంతం సెలవులు వరుసగా రెండరోజులు సెలవులు రావడంతో కలియుగ వైకుంఠం తిరుమల భక్తజనసంద్రంగా మారింది. ఆదివారం వేకువజామునకే తిరుమలలో వైకుంఠమ్ 1, 2, క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లన్నీ భక్తులతో నిండిపోయి గోగర్భమ్ డ్యామ్ వరకు ఐదు కిలోమీటర్లు ఆలయం వెలుపలకు చేరాయి. దీంతో సాధారణ సర్వదర్శనానికి 40గంటలు సమయంపైగానే భక్తులు దర్శనానికి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. భారీగా పెరిగిన భక్తులతో కొండంతా గందరగోళంగా మారింది. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు క్యూలైన్లలో నిలబడే ఓపికలేక ఆలయం ముందు అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకుని వెనుదిరుగుతున్నారు. లడ్డూ వితరణశాలలో భక్తులు బారులుతీరి నిలబడినా ఒక్కో భక్తునికి 4లడ్డూలు విక్రయిస్తున్నారు. వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు 24గంటలు దర్శనానికి పడుతుండగా వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులు కంపార్టుమెంట్లకు చేరుకునేందుకు మరో 16గంటలు సమయంపైగానే పట్టే సూచనలు ఉన్నాయి. భక్తులు క్యూలైన్లలో గోవిందా... గోవింద నామస్మరణ చేస్తున్నారు. ముందుగానే రద్దీని ఊహించిన టిటిడి అధికారులు భక్తులకు నిరంతరాయంగా శ్రీవారి సేవకులతో పాలు, అన్నప్రసాదాలు, తాగునీరు, కాఫీ పంపిణీ చేస్తున్నారు.

భక్తులు కూడా సంయమనం పాటించాలని, తమ దర్శన సమయం వచ్చేవరకు ఓపికతో క్యూలైన్లలో సకల సౌకర్యాలు అందుకోవాలని టిటిడి అదనపు ఇఒ చిరూమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, విఎస్ఒ ఆల్లం సురేంద్ర పర్యవేక్షిస్తున్నారు. పూర్తిగా విజిలెన్స్ సిబ్బంది, తిరుమల పోలీసులు సేవాభావంతో భక్తులకు సేవలందిస్తున్నారు.

ఆదివారం సాయంత్రానికి 51వేల మంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. వెంగమాంబ అన్నదాన భవనంలో లక్షమంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. తిరుమల నుండి తిరుగు ప్రయాణమయ్యే భక్తులు బస్సుల కోసం బస్టాండ్లలో తోపులాట తప్పడంలేదు. బస్సుల కోసం పరుగులు తీస్తున్నారు. ట్యాక్సీలు రూ.150లు వసూలు చేస్తూ భక్తులను నిలువుదోపీడీ చేస్తున్నారు.

## ఏడుకొండలవాడా.. ఎక్కడున్నావయ్యా!

- పెరిగిన రద్దీతో నిరంతరం క్యూలైన్ల పర్యవేక్షణ



**తిరుమల, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** వేసవి సెలవులు ముగుస్తుండటం, రెండో శనివారం, ఆదివారం సెలవులు కావడంతో తిరుమలకు భక్తులు గత మూడు రోజుల నుండి పోటెత్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరాయంగా టిటిడి సేవలు అందిస్తోంది. వైకుంఠ క్యూ కాంప్లెక్స్ 1, 2, నారాయణగిరి షెడ్లు బయట క్యూలైన్లలో భక్తులకు అందుతున్న సౌకర్యాలను వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో అనునిత్యం పర్యవేక్షి స్తూ భక్తులకు మెరుగైన సేవలు అందిస్తున్నారు.

టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదేశాల మేరకు శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అన్న ప్రసాదం విభాగం డిప్యూటీ ఇఒ రాజేంద్ర, ఆరోగ్య విభాగం డిప్యూటీ ఇఒ సోమన్నారాయణ, రిసెప్షన్ డిప్యూటీ ఇఒ భాస్కర్, శ్రీవారి సేవా విభాగం పర్యవేక్షకుడు సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి అందరూ సమన్వయంగా వివిధ కళ్యాణ కట్టలను ఆ విభాగాధిపతి రమాకాంత్, అశ్విని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి, భద్రతా విభాగం విఎస్ఒ సురేంద్ర తమ బృందాలతో క్యూలైన్లలో భక్తులకు తమ తమ విభాగాల అందిస్తున్న సౌకర్యాలను నిరంతరాయంగా పర్యవేక్షి స్తున్నారు. క్యూలైన్లలో 29 పాయింట్లలో భక్తులకు అన్న ప్రసాద పంపిణీ చేస్తున్నారు. ఒక్కో పాయింట్ దగ్గర నలుగురు మంది శ్రీవారి సేవకులు భక్తులకు అన్న ప్రసాదాలు, టీ, కాఫీ, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. బాట గంగమ్మ వద్ద గల 69వ గేట్ నెంబర్ నుండి నారాయణ గిరి షెడ్ల వద్ద ఉన్న సర్వీస్ లైన్ గేట్ నెంబర్ 1 వరకు భక్తులకు అందుబాటులో తాగునీటి కుళాయిలు ఉన్నాయి. టిటిడి విజిలెన్స్ విభాగం ఎప్పటికప్పుడు భక్తుల రద్దీని అంచనా వేస్తూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా భక్తులు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు. బాట గంగమ్మ గుడి సర్కిల్ నుండి పాచికాల్వ గంగమ్మ గుడి సర్కిల్ వరకు మరో 29 బ్లాకులను ఏర్పాటు చేయడంతో భక్తులు సౌకర్యవంతంగా, క్రమపద్ధతిలో క్యూలైన్లలో వేచి ఉంటున్నారు. ఒక్కో బ్లాకులో 150 మంది భక్తులు వేచి ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ ప్రాంతాల్లో తాత్కాలిక మరుగుదొడ్లు, అదనపు తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశారు. ఒక్కో బ్లాక్ వద్ద ఒక సెక్యూరిటీ గార్డుతో పాటు ఇద్దరు శ్రీవారి సేవకులు విధులు నిర్వహిస్తున్నారు.

గత మూడు రోజుల్లో 2,42,894 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోవడం విశేషం. శనివారం 92,830 మందికి టిటిడి శ్రీవారి దర్శనం కల్పించగా, స్వామివారి కైంకర్యాల నేపథ్యంలో దర్శన సమయం తక్కువగా ఉన్నప్పటికీ ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయడంతో అత్యధిక సంఖ్యలో శుక్రవారం 74,636 మంది భక్తులు, గురువారం 75,428 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. మరోవైపు తిరుమలలో ఉన్న ఐదు యాత్రికుల వసతి సముదాయాల్లో భక్తులు వసతి పొందేందుకు వీలుగా టిటిడి ఏర్పాట్లు చేసింది. ఈ ఐదు ప్రాంతాల్లో దాదాపు తొమ్మిది వేల లాకర్లు అందుబాటులో

## తిరుమలలో స్వచ్ఛందంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం



**తిరుమల, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం తిరుమలలోని అశ్విని ఆసుపత్రిలో భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మొత్తం 52 మంది భక్తులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అశ్విని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గౌరి, హెడ్ నర్స్ పుష్ప, బ్లడ్ బ్యాంక్ స్టాఫ్ నర్స్ విజయలక్ష్మి ్మ, ల్యాబ్ టెక్నీషియన్ కోదండపాణి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


## FORMAT C-7

(For Political Party to Publish in website, Newspaper, TV)

**Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also to why other individuals without criminal antecedents could not be selected as candidates.**

(As per the Commission's directions issued in Pursuance of the order Dt.13.02.2020 of the Hon'ble Supreme Court in Contempt Petition (C) No.2192 of 2018 in WP(C) No.536 of 2011)

Name of the Political Party : **JANASENA PARTY**
Name of Election : **To the Council of States (Rajya Sabha) by the Members of the Legislative Assembly**
Name of State / UT : **Andhra Pradesh**
Name of the Candidate : **Lingamaneni Ramesh**

| Sl.No | | | |
|---|---|---|---|
| 1. | Criminal Antecedents | | |
| A. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.292/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| B. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.294/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| C. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.296/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| D. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.311/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | Crl.P.No.15836/2024 is Reserved for Orders before the Hon'ble High Court of Telangana at Hyderabad for Quashing of the Proceedings and there is Stay of all Further Proceedings vide Order Dt.03.01.2025 and extended vide Order Dt.06.05.2026 |
| E. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.313/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| F. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.314/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| G. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.315/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| H. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.345/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | Crl.P.No.284/2025 is Reserved for Orders before the Hon'ble High Court of Telangana at Hyderabad for Quashing of the Proceedings and there is Stay of all Further Proceedings vide Order Dt.24.01.2025 and extended vide Order Dt.06.05.2026. |
| I. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.819/2022 |
| | c. | Name of the Court | XIIth Additional Chief Metropolitan Magistrate Court, Kukatpally |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| J. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.1160/2022 |
| | c. | Name of the Court | XIIth Additional Chief Metropolitan Magistrate Court, Kukatpally |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| K. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.1192/2022 |
| | c. | Name of the Court | XIIth Additional Chief Metropolitan Magistrate Court, Kukatpally |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| 2. | The reasons for the Selection of the Candidate, Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate and not mere winnability at the Polls (Not more than 100 Words) | | Sri.Lingamaneni Ramesh has been selected in recognition of his distinguished achievements as an entrepreneur, institution builder and philanthropist, and for his proven contribution to economic development, infrastructure growth and social welfare. He has consistently supported initiatives in education, healthcare and community development, demonstrating a sustained commitment to public service. Associated with Jana Sena Party since its formative years, he has shown unwavering dedication, integrity and loyalty to its ideals. His extensive experience in industry, governance-related matters and public affairs is expected to contribute valuable practical insights and informed perspectives to the deliberations of the Rajya Sabha. |
| 3. | Reasons as to why other individuals without Criminal antecedents could not be selected as Candidates (Not More than 100 Words) | | Upon a comparative assessment of merit, experience, contribution to public life and suitability for parliamentary responsibilities, Sri.Lingamaneni Ramesh was found to be the most appropriate candidate. The pending cases against him primarily arise from complaints under Section 138 of the Negotiable Instruments Act in connection with his position as Director of a company and do not involve allegations of moral turpitude, violence, corruption or offences against society. Moreover, one of the similar cases has already been quashed by the Hon'ble High Court of Telangana at Hyderabad, while in two other matters, proceedings are presently stayed and orders have been reserved. His distinguished professional achievements, philanthropic contributions and long-standing commitment to the Party's ideals outweighed such considerations. |

**RAM TALLURI, GENERAL SECRETARY, JANASENA PARTY.**



## వేగంగా రూఫ్ టాప్ సోలార్ అనుసంధానం

● ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి

**తిరుపతి, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్‌పిడిసిఎల్ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారుల గృహాలపై ఏర్పాటు చేస్తున్న రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్‌ను గ్రిడ్‌కు అనుసంధానించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి సూచించారు. తిరుపతి సర్కిల్, తిరుపతి టౌన్ డివిజన్, రేణిగుంట సబ్ డివిజన్, రేణిగుంట రూరల్ సెక్షన్ పరిధిలోని వెదుళ్ళ చెరువు గ్రామంలో రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు పనులు, గ్రిడ్‌కు అనుసంధాన ప్రక్రియను సిఎండి శివశంకర్ లోతేటి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ సంస్థ పరిధిలో సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ పనుల పురోగతిని ఆయా జిల్లాల నోడల్ ఆఫీసర్లు పర్యవేక్షి స్తూ, పనులను త్వరితగతిన పూర్తిచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది, అధికారులు, కాంట్రాక్టర్ల సమన్వయంతో నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా పనులను పూర్తిచేయని కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఐటి) పి.అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్ ఎం.ఉమాపతి, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.చంద్రశేఖర రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జయప్రకాష్, సుబ్రమణ్యం, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పుణ్యకోటి, మల్లికార్జున,

## టిటిడిలో ఉద్యోగం పేరుతో మోసం

**తిరుమల, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ నమ్మించి డబ్బులు తీసుకుని చివరకు మోసం చేసిన ఘరానా మోసగాడిపై తిరుపతి పోలీసులు కేసు నమోదు చేశారు. ఆలస్యంగా వెలుగుచూసిన ఈ ఉదంతం వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి చెన్నారెడ్డికాలనీలో నివాసముంటున్న నీరుగట్టి ప్రకాశ్‌కు జ్ఞానేశ్వర్ పరిచయమయ్యాడు. ఈ పరిచయంతో అతనికున్న వాక్చాతుర్యంతో జనాన్ని నమ్మించి పలు రకాలుగా మోసం చేసేవాడు. ఇలా తిరుపతికి చెందిన ప్రకాశ్‌కు టిటిడిలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ నమ్మించాడు. బాధితుల నుండి వివిధ దపాల్లో రూ.1.88 లక్షలు రాబట్టుకున్నాడు. నెలలు గడుస్తున్నా ఎంతకీ ఉద్యోగం ఇప్పించకపోవడంతో మోసపోయానని గ్రహించిన ప్రకాష్ చివరకు తిరుపతి అలిపిరి పోలీస్ స్టేషన్‌లో నిందితుడుపై ఫిర్యాదుచేశాడు. దీనిపై పోలీసులు పూర్తివివరాలు సేకరిస్తున్నారు. అలిపిరి ఎస్ఐ శ్రీవాణి కేసు నమోదు చేసి నిందితుడు ఆచూకీ కోసం గాలిస్తున్నారు.

## కోస్తాంధ్ర నుండి తమిళనాడు వరకు అల్పపీడన ద్రోణి

● రాష్ట్రంలో పలు చోట్ల పిడుగులు, ఉరుములతో వర్షాలు

**విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్త:** పశ్చిమమధ్య బంగాళాఖాతం, దక్షి ణ నైరుతి బంగాళాఖాతం మీదుగా అల్పపీడన ద్రోణి విస్తరించి ఉందని దీని ప్రభావంతో సోమవారం మన్యం, అల్లూరి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, నంద్యాల, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందనివిపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. శ్రీకాకుళం, పోలవరం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, గుంటూరు, బాపట్ల, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. ఈదురుగాలులు, ఉరుములతో వర్షం పడే సమయంలో ప్రజలు చెట్ల క్రింద, భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడవద్దని సూచించారు. వర్షాలతో పొంగిపొర్లే వాగులు, కాలువలుతో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రకాశం బ్యారేజి వద్ద నీటిని దిగువకు విడుదల చేస్తున్నందున కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నదిలో పశువులను వదిలేయకుండా సురక్షి త ప్రాంతాలకు తరలించాలన్నారు. సాయంత్రం 5 గంటల నాటికి విజయనగరం జిల్లా నెల్లిమర్లలో 38మిమీ, గుర్లలో 35.7, శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో 33, శ్రీకాకుళం జిల్లా లావేరులో 32, మన్యం జిల్లా సీతంపేటలో 32, శ్రీకాకుళం జిల్లా జి. సిగడాంలో 30.5 మిమీ వర్షపాతం రికార్డు అయినట్లు అధికారులు తెలిపారు. వర్షపు గాలుల వల్ల ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపడి ఉంటే వాటిని గమనిస్తూ వీలైనంత దూరంగా ఉండాలన్నారు. ఆకాశం మేఘావృతమై ఉరుములు వినిపించిన వెంటనే పొలాల్లో పనిచేసే రైతులు, పశుకాపరులు మరింత అప్రమత్తంగా ఉండాలని, సురక్షి త ప్రాంతాలకు వెళ్లాలని

## విజయవాడ పోలీసు అస్త్రం

● ఎఐ ఆధారిత అస్త్రం యాప్, బహుళ ప్రయోజనం

**విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏఐ ఆధారిత అస్త్రం యాప్ త్వరలో ప్రజల వినియోగం కోసం విడుదల కానుంది. ఇందులో ఇప్పటికే పౌరులకు ఉపయోగపడే అనేక ఫీచర్లు ఉండగా, మరికొన్నింటిని ప్రస్తుతం జోడిస్తోంది. ఈ యాప్ వాహనదారులకు వారి దైనందిన ప్రయాణాల్లో ఉపయోగపడే వివిధ అంశాలతో పాటు ట్రాఫిక్ హెచ్చరికలను కూడా అందిస్తుంది. ఈ నెలలోనే ఇది అధికారికంగా ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఆయా ప్రాంతాలలో ప్రమాదాలను నివారించడంలో సహాయపడ టానికి ఇది హెచ్చరికలను జారీ చేస్తుంది. ఫైండ్ మై పార్కింగ్ ఫీచర్ ద్వారా వినియోగదారులు విజయవాడ వ్యాప్తంగా పార్కింగ్ స్థలాలను గుర్తించి, తమకు సమీపంలో అందుబాటులో ఉన్న చోట తమ వాహనాలను పార్క్ చేసుకోవచ్చు. అంతేకాకుండా తమ వాహనాలకు జారీ అయిన ట్రాఫిక్ చలాన్‌లను (జరిమానాలను) తనిఖీ చేసుకుని వాటిని నేరుగా అప్లికేషన్‌లోనే చెల్లించేందుకు కూడా ఈ యాప్ వీలు కల్పిస్తుంది. రహదారిపై వాహనదారులు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడాన్ని గమనిస్తే, ఆ ఉల్లంఘనల ఫోటోలను తీసి అప్‌లోడ్ చేయడానికి బీ ఏ ట్రాఫిక్ కాప్ ఫీచర్‌ను ఉపయోగించవచ్చు. పోలీసులు వాటిని సమీక్షించి, నిబంధనలకు అనుగుణంగా జరిమానాలు విధిస్తారు. నగర పోలీసులు తమ సేవలను ప్రజలకు విస్తరించడానికి అస్త్రం యాప్‌లో ఏఐ సాంకేతికతను అనుసంధానిస్తున్నారు. ఇప్పటి వరకు, ఈ యాప్‌ను టెలిగ్రామ్ ద్వారా అనుసంధానమైన ట్రాఫిక్ పోలీసు సిబ్బంది అంతర్గతంగా ఉపయోగించేవారు. ఇది నగరంలోని కీలక ప్రాంతాలలో ట్రాఫిక్ రద్దీ, జామ్‌ల గురించి నిజసమయ హెచ్చరికలను అందిస్తుంది. ఈ యాప్‌ను పౌరులకు అందుబాటులోకి తీసుకురావడానికి, పోలీస్ కమిషనర్ రాజశేఖర బాబు ఆర్కాడిస్ సంస్థ సహకారంతో దీనిని మరింత అభివృద్ధి చేయిస్తున్నారు. ప్రస్తుతం మై రూట్స్, మ్యాప్, కన్జెషన్ ప్రెడిక్షన్, ఈవెంట్ క్యాలెండర్, ట్రాక్ మై రైడ్, అడ్వైజరీ, మై రూట్స్, వై యామ్ ఐ స్టక్ వంటి ఫీచర్లతో రూపొందించారు. దీని వినియోగాన్ని మెరుగుపరచడానికి అదనపు ఫీచర్లను జోడిస్తున్నారు. మొత్తం 13 ఫీచర్లను ప్లాన్ చేయగా, వాటిలో 12 ఇప్పటికే అభివృద్ధి చేశారు. వాహనదారుడు తమ మొబైల్‌లో జీపీఎస్ ఆన్ చేసి ఉంటే వారి మార్గంలో ట్రాఫిక్ బ్లాక్‌స్పాట్ సమీపిస్తున్నప్పుడు ఈ యాప్ హెచ్చరిక సందేశాన్ని పంపుతుంది, అలాగే ఆ ప్రదేశం కచ్చితమైన లొకేషన్‌ను కూడా ప్రదర్శిస్తుంది. విజయవాడ నగర పాలక సంస్థకి సంబంధించిన గుంతలు లేదా ఆక్రమణల వంటి పౌర సమస్యల ఫోటోలను తీసి, వాటిని అధికారుల దృష్టికి తీసుకురావడానికి మీరు ఖిపబ్లిక్ ఐఖి ఫీచర్‌ను కూడా ఉపయోగించవచ్చు. అదనంగా పార్కింగ్ స్లాట్‌లను ముందుగానే బుక్ చేసుకోవడానికి వివిధ మార్గాలలో సిటీ బస్సులను రియల్‌టైమ్‌లో ట్రాక్ చేయడానికి కూడా ఈ యాప్ మిమ్మల్ని అనుమతిస్తుంది. ఒక నిర్దిష్ట బస్సు కోసం ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం లేదు. యాప్‌లో బస్సు నంబర్‌ను నమోదు చేస్తే చాలు, దాని ప్రస్తుత లొకేషన్ తెలిసిపోతుంది. త్వరలో మై సిటీ బస్ ఫీచర్‌ను కూడా ప్రవేశపెట్టనున్నారు, దీనిపై ప్రస్తుతం ఆర్‌టిసి అధికారుల సమన్వయంతో పనులు జరుగుతున్నాయి.

# డిఎస్సీ నియామకాలపై తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు

● వైసిపి నేతలు నిజాలను మరుగునపెట్టి రాజకీయ లబ్ధి కోసం దుష్ప్రచారం చేస్తున్నారు ● అసత్య ఆరోపణలతో ఉపాధ్యాయుల మనోధైర్యాన్ని దెబ్బతీయడం దురదృష్టకరం ● మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**కడప, జూన్ 14 ప్రభాతవార్త:** డిఎస్సీ-2025 నియామకాలపై గత కొద్ది రోజులుగా కొందరు వ్యక్తులు ఒక పద్ధతి ప్రకారం తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. సంబంధిత ఉన్నతాధికారులు ప్రతి అంశంపై స్పష్టమైన వివరణలు ఇచ్చినప్పటికీ, అదే ఆరోపణలను పదేపదే ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యమని రాయచోటి కార్యాలయం నుండి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. తాజాగా స్పోర్ట్స్ కోటాలో టెట్ అర్హత లేకుండానే కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారికి డిఎస్సీ పోస్టులు కేటాయించారంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అసత్యమన్నారు. బాధ్యతాయుత పదవులు నిర్వహించిన వ్యక్తులే ఇటువంటి తప్పుడు ప్రచారానికి పాల్పడటం విచారకరమని అన్నారు. డిఎస్సీ-2025లో మొత్తం 15,941 మంది నియమితులయ్యారని, వారిలో 7,955 మంది మహిళలు



ఉన్నారని తెలిపారు. మాజీ సైనికులు, దివ్యాంగులు, వివిధ రిజర్వేషన్ వర్గాలకు చెందిన అభ్యర్థులకు నిబంధనల ప్రకారం అవకాశాలు కల్పించామన్నారు. స్పోర్ట్స్ కోటా కింద మొత్తం 372 మంది మాత్రమే ఎంపిక కాగా, వారిలో బిసిలు 50శాతం, ఎస్సీలు 30శాతం, ఎస్టీలు 8శాతం, ఓసిలు 12శాతం ఉన్నారని వివరించారు. ఓసి వర్గానికి చెందిన వారిలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు కేవలం 9మంది మాత్రమే ఉన్నారని, అదే కోటాలో కాపు, రెడ్డి, వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ, ముస్లిం వర్గాలకు చెందిన అభ్యర్థులు కూడా ఉన్నారని తెలిపారు. అన్ని నియామకాలు పూర్తిస్థాయి అర్హతలు, నిబంధనలు, రోస్టర్ విధానాలకు అనుగుణంగానే జరిగాయని స్పష్టం చేశారు. పూర్తి అర్హతతో ఎంపికై ప్రస్తుతం ఉపాధ్యాయ వృత్తిలో సేవలందిస్తున్న వారిపై తప్పుడు ప్రచారం చేయడం ద్వారా వారి మనోధైర్యాన్ని దెబ్బతీయాలని చూడటం సరి కాదన్నారు. సమాజంలో కల్లోలం సృష్టించేలా అసత్య ప్రచారాలు చేయడం క్షంతవ్యం కాదని హెచ్చరించారు. ప్రజలు ఇటువంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేసిన మంత్రి, అసత్య సమాచారం వ్యాప్తి చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే వారిపై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు.

## అనుమానంతోనే హత్య

● వివాహిత హత్య కేసులో నిందితుడి అరెస్ట్




**నెల్లూరు క్రైం, జూన్ 14 ప్రభాతవార్త:** అక్రమ సంబంధం నేపథ్యంలో ఏర్పడిన మనస్పర్థలు ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్నాయి. వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళను, తన మాట వినడం లేదనే కక్షతో ఓ వ్యక్తి కత్తితో పొడిచి దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటనకు సంబంధించి వేదాయపాలెం పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నెల్లూరు రూరల్ మండలం కనుపర్తిపాడు గ్రామానికి చెందిన కడప శ్రీకాంత్, ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన పీలం రేవతి అనే వివాహితతో అతనికి గత కొంతకాలంగా వివాహేతర సంబంధం ఉంది. ఐదేళ్ల క్రితం ఈ విషయం తెలిసి రేవతి భర్త ఆమెను వదిలేయగా, అప్పటి నుండి శ్రీకాంత్, రేవతి సహజీవనం సాగిస్తున్నారు. గత ఏడాది కాలంగా రేవతి నెల్లూరులోని ఓ బట్టల షాపులో పనిచేస్తూ, ఫోన్‌లో ఇతర వ్యక్తులతో మాట్లాడుతుండటం శ్రీకాంత్ గమనించాడు. ఈ విషయంలో ఇద్దరి మధ్య గొడవలు మొదలయ్యాయి. ఒక సందర్భంలో శ్రీకాంత్ రేవతిని కొట్టడంతో, ఆమె నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసును వెనక్కి తీసుకోవాలని శ్రీకాంత్ ఎంత బతిమిలాడినా రేవతి వినలేదు. దీంతో ఆమెపై కక్ష పెంచుకున్న శ్రీకాంత్, ఎలాగైనా హత మార్చాలని పథకం పన్నాడు. ఈ నెల 9న, రేవతి తన తండ్రికి లంచ్ బాక్స్ ఇచ్చి స్కూటీపై తిరిగి వస్తుండగా, శ్రీకాంత్ ఆమెను మాటల్లో పెట్టి పడారుపల్లి చెరువు కట్ట వద్ద ఉన్న ప్రహరీ గోడ వద్దకు తీసుకువెళ్లాడు. అక్కడ ఫోన్ కాల్స్ విషయంలో మరోసారి గొడవ జరగడంతో, వెంట తెచ్చుకున్న కత్తితో రేవతిని దారుణంగా పొడిచి హత్య చేశాడు. నిందితుడికి కూడా తన కుడి తొడపై గాయమైంది. ఆ తర్వాత, హత్యకు ఉపయోగించిన కత్తిని స్కూటీ డిక్కీలో పెట్టి, వేదాయపాలెం పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. నిందితుడికి ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స అందించారు. శనివారం మధ్యాహ్నం నిందితుడు డిశ్చార్జ్ అవ్వగానే, వేదాయపాలెం పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు అతడిని అధికారికంగా అదుపులోకి తీసుకున్నారు. హత్యకు ఉపయోగించిన కత్తితో పాటు, నిందితుడు వినియోగించిన హోండా స్కూటీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వేదాయపాలెం సీఐ మాట్లాడుతూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఇలాంటి దారుణాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సిలిండర్ పేలి ఒకరు మృతి

**డోన్, జూన్ 14 ప్రభాతవార్త:** డోన్ మండల పరిధిలోని ఆవలదొడ్డి గ్రామంలో తెల్లవారుజామున గ్యాస్ సిలిండర్ పేలి ఒకరు మృతి చెందగా మరొకరు పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని వెంటనే మెరుగైన చికిత్స కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ గోకరమ్మ మృతి చెందగా మరొక మహిళ మాధవి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు డోన్ రూరల్ పోలీసులు తెలిపారు.

## నెల్లూరులో వ్యభిచార ముఠా గుట్టురట్టు



**నెల్లూరు క్రైం, జూన్ 14 ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలోని మాగుంట లేఅవుట్ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఒక వ్యభిచార ముఠాను దర్గామిట్ట పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. హోటల్ డాబాపై ఉన్న పెంట్ హౌస్‌లో గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న ఈ దందాపై పోలీసుల దాడితో నిందితుల బండారం బయటపడింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను ఆదివారం దర్గామిట్ట పోలీస్ స్టేషన్‌లో సిఐ కళ్యాణ్ రాజు వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు మాగుంట లేఅవుట్‌లోని 1947 ఫుడ్ నేషన్ కాంప్లెక్స్ రెండో అంతస్తులో ఉన్న పెంట్ హౌస్‌లో వ్యభిచార కార్యకలాపాలు జరుగుతున్నాయని పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీనిపై వెంటనే స్పందించిన దర్గామిట్ట పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి.కళ్యాణ్ రాజు, ఎస్ఐఎన్ ప్రభాకర్ ఇతర క్రైమ్ సిబ్బందితో కలిసి నెల్లూరు టౌన్ ఏఎస్పి అనుమతితో ఆ ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పోలీసుల అదుపులో నిందితులు తనిఖీల్లో ఆ పెంట్ హౌస్‌లో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే దాడి చేసి, డాబా నిర్వాహకుడు మావిళ్ళ శ్రీకాంత్, అతని స్నేహితులు శ్రావణ్ కుమార్, షేక్ సాజిద్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడే ఉన్న ఒక మహిళను సురక్షితంగా రక్షించారు. నిందితులను విచారించగా, బయట ప్రాంతాల నుండి మహిళలను రప్పించి, వారిని వ్యభిచార కూపంలోకి నెట్టి, వచ్చే డబ్బును పంచుకుంటున్నట్లు తేలింది. ఈ ఘటనపై నిందితులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. వారి వద్ద నుండి రూ.4,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసు హెల్ప్‌లైన్‌కు తెలియజేయాలని పోలీసులు ప్రజలను కోరారు.

## బిడ్డను కాపాడపోయి.. తల్లి, బిడ్డ మృతి

**శ్రీరంగరాజపురం, జూన్ 14 ప్రభాతవార్త:** కూలికి వెళితేనే జీవనం సాగుతుంది... కూలికి వెళ్లి కొడుకుని కూతుర్ని చదివించుకుంటున్న తల్లి కూలి చేస్తున్న స్థలానికి బిడ్డ రావడం... సమీపంలోని ఫారం వద్దకు కుమారుడు సిద్ధార్ధ్ వెళ్లడంతో బిడ్డను కాపాడు కోసం వెళ్ళిన తల్లి కాలు జారి ఫారం ఫండ్‌లో పడి తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన చిత్తూరు జిల్లా శ్రీరంగరాజపురం మండలం నెలవాయి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఎస్ఆర్‌పురం మండలంలోని నెలవాయి గ్రామపంచాయతీ నెల వాయి దళితవాడకు చెందిన సోమశేఖర్ రేవతి దంపతులకు ఓ కుమార్తె సౌమ్య (8తరగతి), కొడుకు సిద్ధార్ధ్



తల్లి రేవతి



కొడుకు సిద్ధార్థ్

పదవ తరగతి చదువుతున్నారు. ఆదివారం రేవతి(35) నెలవాయి గ్రామ పరిధిలో రఘుపతినాయుడు పొలంలో కూలి పనికి వెళ్ళింది. కొడుకు సిద్ధార్ధ్ (14) మధ్యాహ్నం సమయంలో తల్లి రేవతి దగ్గరికి వెళ్లాడు. అక్కడే దొరికిన మామిడి పండ్లను తిన్నారు. పక్కనే ఉన్న ఫారం పౌండ్ గుంతలో చేతులు కడుక్కోవడానికి వెళ్లిన సిద్ధార్థ్ చాలాసేపు వరకు రాకపోవడంతో తల్లి రేవతి సిద్ధార్థ వెతుక్కుని వారం ఫండ్ వద్దకు వెళ్లి కన్న బిడ్డను రక్షి ంచు కోవడానికి ప్రయత్నించిన తల్లి రేవతి ఆ గుంతలో దిగింది. తల్లి బిడ్డ ఇద్దరికీ ఈత రాక పోవడంతో ఆ గుంతలోనే అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు అంటున్నారు. తమ మధ్య ఉంటూ హఠాత్తుగా తల్లి బిడ్డ ఇద్దరూ మృతి చెందడంతో నెలవాయిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు

## త్రిపుల్ ఐటిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సీట్లు
## అభినందించిన ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్




త్రిపుల్ ఐటిలో సీటు సాధించిన విద్యార్థినిని అభినందిస్తున్న కలెక్టర్ లక్ష్మీశా

**విజయవాడ, జూన్ 14, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో 10వతరగతి చదివిన విద్యార్థులు త్రిపుల్ ఐటిలో సీట్లు సాధించటం అభినందనీయమని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా విద్యార్థులను ప్రశంసించారు. త్రిపుల్ ఐటిలో సీట్లు సాధించిన విద్యార్థులను ఆదివారం కలెక్టర్ అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 10వతరగతి ఉత్తమ ఫలితాలు సాధించిన 63మంది విద్యార్థులు త్రిపుల్‌ఐటిలో సీట్లు సాధించారని కలెక్టర్ వివరించారు. విజయవాడ పడమటలోని జిడిఈటి మున్సిపల్ కార్పోరేషన్ పాఠశాల నుండి అత్యధికంగా 8మంది విద్యార్థులకు త్రిపుల్ ఐటిలో సీట్లు రాగా, మైలవరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, సత్యన్నారాయణపురం ఏకేటిపి మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు ఒక్కో పాఠశాల నుండి 5గురు విద్యార్థులు త్రిపుల్‌ఐటికి ఎంపికయినట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఉన్నతి కారణమైన ఉపాధ్యాయులను తల్లిదండ్రులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఇఒ ఎల్.చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## రాప్తాడులో 102 మి.మీ వర్షం

● ఉమ్మడి అనంతపురం జిల్లాలో విస్తారంగా వర్షాలు

**అనంతపురం, జూన్ 14 ప్రభాతవార్త బ్యూరో:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో శనివారం రాత్రి పలు మండలాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. ముఖ్యంగా రాప్తాడులో 102 మి.మీ వర్షం కురవడం విశేషం. యాడికిలో 64.4, అనంతపురంరూరల్‌లో 62.4, అనంతపుర అర్బన్‌లో 60.2, పామిడిలో 55.4మి.మీ వర్షం కురిసింది. తాడిపత్రిలో 52.4, కూడేరులో 52, గార్లదిన్నెలో 44.8, గుంతకల్లులో 42.4, విడపనకల్లు 40.2, బుక్కరాయసముద్రంలో 40.2, పెద్దవడుగూరులో 39, ఉరవకొండలో 35.2, వజ్రకరూరులో 29.2, గుత్తి, ఆత్మకూరులో 26.6, నార్పలలో 19.6 మి.మీ వర్షం కురిసింది. అదే విధంగా బత్తలపల్లిలో 70.8, ధర్మవరంలో 54.2, కనగానపల్లిలో 48.4, కొత్తచెరువులో 33.4, బుక్కపట్నంలో 25.4, హిందూపురం 23.4, పుట్టపర్తిలో 22.6, నల్లమాడలో 21.6, తాడిమర్రిలో 21.4, ముదిగుబ్బలో 18.6, చిలమత్తూరులో 18.4 మి.మీ వర్షం కురిసింది. గత రెండు మూడు రోజులుగా వర్షం పడుతుండటంతో అన్నదాతల్లో ఆనందం వ్యక్తం అవుతోంది.



## కర్ణాటకలో ఆర్‌టిసి బస్సుకు ప్రమాదం

● ఎపికి చెందిన 20 మందికి గాయాలు

**విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** కర్ణాటక- ఆంధ్రప్రదేశ్ సరిహద్దు సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఎపికి చెందిన 20 మందికి గాయాలయ్యాయి. అధికారవర్గాల సమాచారం ప్రకారం, శనివారం సాయంత్రం మార్కాపురం జిల్లా పామూరు నుంచి బెంగళూరు బయల్దేరిన ఉదయగిరి డిపోకు చెందిన బస్సు ఆదివారం తెల్లవారుజామున 3.30గం.కు బెంగళూరు సమీపంలోని చింతామణి వద్ద రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సులోని 20మందికి గాయాలయ్యాయి. తీవ్ర గాయాలపాలైన 10మందిని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు, స్థానికులు సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద తీవ్రతకు బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. ప్రమాద సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది.

## పడవ ప్రమాదంపై జగన్ దిగ్భ్రాంతి

**విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం కోనూరులో విషాదం చోటుచేసుకుంది. బోటు బ్యాలెన్స్ తప్పి ప్రమాదవశాత్తు 10మంది వ్యక్తులు కృష్ణానదిలో జారి పడ్డారు. అయితే వీరిలో నలుగురు మృతి చెందారు. మరో ఆరుగురు సురక్షితంగా ప్రమాదం నుంచి బయటపడ్డారు. అయితే ఈ ఘటనపై మాజీ సిఎం జగన్‌మోహన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బోటు ప్రమాదం బాధాకరమని ట్వీట్ చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం ప్రకటించి అండగా నిలవాలని జగన్‌మోహన్ రెడ్డి కోరారు.

## ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ బదిలీ

**విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య వైద్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్‌ను ప్రభుత్వం బదిలీ చేసింది. తదుపరి పోస్టింగ్ కోసం సాధారణ పరిపాలన శాఖకు రిపోర్టు చేయాలని ఆదేశించింది. మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్‌కు ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. అదే విధంగా సౌరబ్ గౌర్ నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వైస్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ జనవర్ పదవుల అదనపు బాధ్యతలను కూడా సురేష్ కుమార్‌కు అప్పగించింది.

## గోదావరి వరద జలాలపై ఎపికే పూర్తి హక్కులు

**విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** గోదావరి నది వరద జలాలపై దిగువ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌కు పూర్తి హక్కులు ఉన్నాయని, ఆ నీటిని వినియోగించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సమర్థనీయమని ఎపి జలవనరుల శాఖ విశ్రాంత ఇంజనీర్ల సంఘం స్పష్టం చేసింది. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు ఎం.విశ్వేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ (జిడబ్లుడిటి) 1978లో వెలువరించిన తీర్పును వారు తమ లేఖలో ప్రస్తావించారు. ఎగువ రాష్ట్రాలకు ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు పోగా, దిగువకు ప్రవహించే మిగులు వరద జలాలను వాడుకునేందుకు ఆంధ్రప్రదేశ్‌కు సంపూర్ణ స్వేచ్ఛ ఉందని వారు తెలిపారు. అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాల చట్టం1956 ప్రకారం, ఈ మిగులు జలాల వినియోగంపై కేంద్ర ప్రభుత్వం గానీ, ఎగువ రాష్ట్రాలు గానీ అభ్యంతరం తెలిపే అధికారం లేదని వారు తేల్చిచెప్పారు. గోదావరి- బనకచర్ల అనుసంధాన పథకం ద్వారా వరద నీటిని బొల్లపల్లి రిజర్వాయర్‌లో నిల్వ చేసి, కరవు పీడిత ప్రాంతాలైన కర్నూలు, కడప, ప్రకాశం జిల్లాలకు 75శాతానికి పైగా సాగునీటి భరోసా కల్పించవచ్చని సంఘం వివరించింది. ఈ ప్రాజెక్టు రాయలసీమ, కోస్తా ప్రాంతాల్లో వ్యవసాయం, తాగునీటి అవసరాలను తీర్చి, రాష్ట్ర ఆర్థిక స్థిరత్వానికి ఎంతో దోహదపడుతుందని పేర్కొంది. గోదావరి జలాల పంపకాలపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య చర్చలు, న్యాయపరమైన అంశాలు నడుస్తున్న తరుణంలో విశ్రాంత ఇంజనీర్ల సంఘం చేసిన ఈ ప్రకటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

## దున్నపోతుతో నిరసన.. వైసిపి నేతలపై కేసు

విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్టీఆర్ జిల్లా నందిగామలో రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. వైసిపి ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహనరావుతో పాటు మరికొందరిపై నందిగామ పోలీసులు కేసు నమోదు చేశారు. నందిగామలో 'వెన్నుపోటుకు రెండేళ్లు' అనే నినాదంతో దున్నపోతుతో వైసిపి నేతలు ప్రదర్శన చేశారు. ఈ నిరసనలో దున్నపోతు బెదిరిపోయి పరుగులు తీయడంతో అక్కడ ఉన్న ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. ఈ ఘటనపై తెలుగుదేశం పార్టీ నాయకులు నందిగామ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన పోలీసులు, ప్రజల భద్రతకు భంగం కలిగించినట్లు పేర్కొంటూ వైసిపి నేతలపై కేసు నమోదు చేశారు. వైసిపి ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావులపై కుడా కేసు నమోదైనట్లు సమాచారం. ఈ నిరసనలో పాల్గొన్న దున్నపోతు కారణంగా ట్రాఫిక్ అంతరాయం కలగడంతో పాటు, ప్రజలు భయాందోళనకు గురయ్యారని తెలిపారు. దీంతో ఈ ఘటనపై విచారణ చేపట్టినట్లు నందిగామ పోలీసులు వెల్లడించారు.

## తిరుమలలో జోరుగా సాగుతున్న ఎలక్ట్రిక్ బస్‌స్టేషన్ నిర్మాణం!



**తిరుమల, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమలలో పర్యావరణ పరిరక్షణకు వీలుగా విద్యుత్‌తో నడిచే ఆర్టీసి బస్సులను ప్రవేశపెట్టడంతో వాటికి ఛార్జింగ్ అవసరాలకు బాలాజీనగర్‌లో బస్‌స్టేషన్ నిర్మాణం పనులు జోరుగా సాగుతున్నాయి. స్థలం అనువుగా ఉండటంతో చకచకా నిర్మాణ పనులు మొదలుపెట్టారు. ప్రస్తుతం తిరుమల-తిరుపతి మధ్య 70వరకు విద్యుత్ ఆర్టీసి బస్సులు నడుస్తున్నాయి. కాలుష్యరహిత ఎలక్ట్రిక్ వాహనాలను ప్రయోగాత్మకంగా టిటిడిలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులు వినియోగించారు. దీనివల్ల కాలుష్యశాతం తిరుమల ఘాట్‌రోడ్లపై తగ్గిందనే శాస్త్రవేత్తలు అంచనావేశారు. ఇప్పుడు తిరుమల ఘాట్ రోడ్లపై 70వరకు విద్యుత్‌తో నడిచే ఆర్టీసి బస్సులు తిరుగుతున్నాయి. నిర్వహణ ఖర్చుకూడా బాగా తగ్గడంతో ఆ దిశగా ఆర్టీసి ముందుచూపుతో వ్యవహరిస్తోంది. ఏకంగా తిరుమలకు 150వరకు విద్యుత్ బస్సులు నడిపితే అందుకు తగ్గట్లు ఆర్టీసి డిపోను కూడా ఎలక్ట్రిక్‌గా మార్పుచేసే పనులు మొదలుపెట్టింది. బాలాజీనగర్‌కు పక్కన అవసరమైన సుమారు 2.86ఎకరాల స్థలంలో ఎలక్ట్రికల్ బస్‌స్టేషన్ ఏర్పాటు జరుగుతోంది. ఈ స్థలంలో ఆర్టీసి అవసరమైన నిర్మాణాలు, మార్పులు చేపట్టింది. ఇప్పటికే తిరుమలలో డీజిల్‌తో నడిచే వాహనాలను కూడా క్రమంగా తగ్గిస్తున్నారు. పూర్తిగా విద్యుత్‌తో నడిచే వాహనాలను కొండకు అనుమతించాలనే ఆలోచన ఉంది. తిరుమలడిపోకు చెందిన సుమారు 60వరకు బస్సులు ఉన్నాయి. ఈ బస్సులు తమిళనాడు, కర్నాటక, తిరుపతి ప్రాంతాల మధ్య నడుస్తున్నాయి. ఈ బస్సులన్నిటినీ విద్యుత్‌తో నడిచేవి తీసుకువచ్చేలోపు అందుకు అనుగుణంగా ఎలక్ట్రిక్ బస్‌స్టేషన్ కూడా నిర్మించి, పూర్తిస్థాయిలో గ్యారేజీ, పరికరాలు, విద్యుత్ ఛార్జింగ్ పాయింట్లు తదితర సౌకర్యాలను సమకూర్చుకోనుంది. రానున్న సెప్టెంబర్ నెలలోపు ఈ పనులు పూర్తయి మరిన్ని విద్యుత్ బస్సులు ప్రవేశపెట్టాలని ఆర్టీసి సిద్ధంగా ఉంది.



# మారిన ఆర్మీ యూనిఫాం

### బ్రిటిష్ ఆనవాళ్లకు చెక్..దేశీయ శైలిలో దుస్తుల రూపకల్పన

**న్యూఢిల్లీ, జూన్ 14:** ఇండియన్ ఆర్మీ వలసవాద ఆనవాళ్లను పూర్తిగా చెరిపేస్తూ డ్రెస్ కోడ్‌లో పలు కీలక మార్పులు చేసింది. కొత్తగా మెడ వరకు మూసి ఉండే కోటు (బంద్‌గలా జాకెట్)ను ప్రవేశపెట్టారు. దీనిని ఫుల్ స్లీవ్స్‌తో పార్శల్ ఫ్యాంట్, షూస్‌పై ధరించాల్సి ఉంటుంది. ఈ విధంగా మొదటిసారి దేశీయ శైలిలో ఆర్మీ అధికారుల దుస్తులు ఉండేలా మార్పులుచేసింది. ఇకపై గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవం, ఆర్మీడే,గార్డ్‌ఆఫ్‌హానర్ లాంటి ముఖ్యమైన కార్యక్రమాల్లో మాత్రమే పరేడ్ కమాండర్లు, కంటింజెంట్ కమాండర్లు, నిర్దేశిత సిబ్బంది మాత్రమే ఖడ్గాలు పట్టుకుంటారు. రివ్యూయింగ్ అధికారులు మాత్రం ఖడ్గాలు ధరించకూడదని నిబంధన పెట్టారు. ఇక శీతాకాలంలో ధరించేందుకు కొత్తగా బాటిల్ జాకెట్‌ను ప్రవేశపెట్టారు.అయితే వీటిని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెచ్చేందుకు మూడు ఏళ్ల గడువు ఇచ్చారు. 2029 జూన్ నాటికి ప్రస్తుతం ఉన్న పాత స్వెటర్ల స్థానంలో వీటిని అందరు సైనికులకు అందుబాటులోకి తెస్తారు. బ్రిటిష్ కాలం నాటి 'రాయల్' పదాన్ని, రివ్యూయింగ్ ఆఫీసర్లు కత్తి పట్టుకునే విధానాన్ని రద్దు చేసింది. భారత సార్వభౌమాధికారాన్ని గుర్తుచేసే విధంగా సివిల్ డ్రెస్‌లో స్వదేశీ 'బంది' జాకెట్, చలికాలం కోసం కొత్తగా 'బ్యాటిల్ జాకెట్' ప్రవేశపెట్టింది. ఈ మార్పులన్నింటినీ తాజాగా విడుదల చేసిన 'ఆర్మీ యూనిఫామ్స్ 2026 పాంప్లెట్'లో సవివరంగా పొందుపరిచింది. ఈ మార్పులు చేయడానికి గల కారణాన్ని 'స్వదేశీకరణ, జాతీయ నైతికతతో అనుసంధానం' అనే అధ్యాయంలో స్పష్టంగా వివరించారు. దేశ ప్రజల సెంటిమెంట్లు, మారుతున్న మన దేశ గుర్తింపు దృష్టిలో ఉంచుకొని, ఈ సంస్కరణలు చేసినట్లు పేర్కొన్నారు.అలాగే, ఆర్మీ పరిధిలోని 246 రోడ్లు, భవనాలకు ఉన్న బ్రిటిష్ పేర్లను తొలగించి మన వీరుల పేర్లను పెట్టించింది. ఇందులో 124రోడ్లు, 77కాలనీలు, 27భవనాలు, పార్కులు, మైదానాలు, హెలిప్యాడ్‌లు ఉన్నాయి. ఇప్పటివరకు వీటికున్న బ్రిటిష్ అధికారుల పేర్లు తీసేసి, మన దేశం కోసంప్రాణాలు అర్పించిన పరమవీరచక్ర గ్రహీతలు, యుద్ధ వీరుల పేర్లు పెట్టా రు.ఇందులో భాగంగా కోల్‌కతాలోని ప్రసిద్ధ ఫోర్ట్ విలియం పేరును విజయ్ దుర్గ్‌గా మార్చింది.

# సైబరాబాద్ పోలీసులకు పట్టుబడ్డ అంతర్రాష్ట్ర డ్రగ్ స్మగ్లర్




**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** గ్రేటర్ పరిధిలో మాదకద్రవ్యాల స్మగ్లర్ల అరెస్టుల పర్వం ఆగడం లేదు. నిత్యం ఏదో ఒకచోట కొందరు డ్రగ్స్ స్మగ్లర్లు పట్టుబడుతూనే వున్నారు. తాజాగా శనివారంరాత్రి మాదాపూర్‌లోని చంద్రా నాయక్ తాండలో అపార్ట్మెంట్‌పై ఎస్ఓటి పోలీసులు దాడి చేయగా విజయ వాడకు చెందిన అంతర్ రాష్ట్ర డ్రగ్ స్మగ్లర్ దనేకుల తరుణ్ తేజ (22) దొరికిపోయాడు. ఇతని వద్ద 15 గ్రాముల ఎండిఎంఎ , 382 గ్రాముల ఓజి కుష్ గంజా, తొమ్మిది సెల్‌ఫోన్లు, రెండు చిన్నపాటి తూకం యంత్రాలు, డ్రగ్స్ వాడకం కోసం ఉపయోగించే కాగితాలు, మాదకద్రవ్యాలను పాకింగ్ చేసేందుకు కావాల్సిన సామాగ్రి ట్టుబడ్డాయి. విజయవాడకు చెందిన కార్తిక్, పృథ్వీ అనే డ్రగ్‌స్మగ్లర్ల నుంచి ఇతను మాదకద్రవ్యాలను తక్కువ ధరకు కొని వాటిని హైదరాబాద్‌లో తనకు తెలిసిన వారికి ఎక్కువ ధరకు విక్రయి స్తున్నాడు. వీరిద్దరిని పట్టుకునేందుకు పోలీసులు రంగంలో దిగారు. కాగా పోలీసుల దాడుల సందర్భంగా ఎనిమిది మంది యువకులు ఎండిఎంఎ, ఓజి కుష్ గంజాయి డ్రగ్స్ సేవించిన పరిస్థితులో వుండగా వారిని వెంటనే అదుపులోకి తీసుకుని ఎర్రగడ్డలోని మానసిక ఆసుపత్రిలోగల పునరావాస కేంద్రానికి తరలించారు. పట్టుబడ్డ తరుణ్ తేజను అరెస్టుచేసి రిమాండుకు తరలించారు.

# గోదావరిలో బోటుకు బ్రేక్

### ఆగిన పాపికొండల యాత్ర



**భద్రాచలం, ప్రభాతవార్త:** ప్రముఖ పర్యాటక కేంద్రమైన పాపికొండల విహారయాత్రలో ఆదివారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. 89మంది పర్యాటకులతో ప్రయాణిస్తున్న ఒక టూరిస్ట్ బోటు గోదావరినది మధ్యలో దేవీపట్నం సమీపంలో సాంకేతిక లోపంతో ఒక్కసారిగా నిలిచిపోయింది. నడి నదిలో ఇంజిన్ మొరా యించడంతో బోటులో ఉన్న పర్యాటకులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు బోటు నిలిచిపోయిన సమాచారం అందుకున్న వెంటనే జలవనరుల శాఖ, పర్యాటక శాఖ అధికారులు, బోటు నిర్వాహకులు అప్రమత్తమయ్యారు. యుద్ధప్రాతి పదికన సహాయక చర్యలు చేపట్టారు. తక్షణమే ప్రత్యామ్నాయంగా మరో బోటును ఘటనా స్థలానికి పంపించి, అందులోని 89 మంది పర్యాటకులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగక పోవడంతో అటు ప్రయాణికులు, ఇటు అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. పాపికొండల విహారయాత్రలను తాత్కా లికంగా నిలిపివేస్తున్నట్లు అధికారికంగా

# ఖాకీ మాటున కామాంధుడు

### వివాహిత మహిళపై లైంగిక వేధింపులు

### వరంగల్ ఐజికి బాధిత మహిళ ఫిర్యాదు

**వరంగల్ క్రైం, జూన్ 14 ప్రభాతవార్త:** వివాహిత మహిళపై వేధింపులకు పాల్పడిన ఓ ఎస్సై పై కేసు నమోదు చేసిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. వరంగల్ పోలీసు కమిషనరేట్ సిసిఎస్ విభాగంలో పని చేస్తున్న ఎస్ఐ రాజ్‌కుమార్ 2022లో హన్మకొండ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించేవాడు. ఆ సమయంలో అదే ప్రాంతానికి చెందిన బాధిత మహిళ కుటుంబ కలహాల కారణంగా తన భర్త మీద మార్చి 2022లో ఫిర్యాదుచేసింది. ఇదే అదునుగా భావించిన ఎస్సై న్యాయం చేస్తానని నమ్మించి, అతడికి తెలిసిన న్యాయవాదితో భర్తకు విడాకులు ఇప్పించాడు. తర్వాత పెళ్లి చేసుకుంటానని ఆ వివాహితను నమ్మించి, లొంగదీసుకుని పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆమె రెండు సార్లు గర్భం దార్చలడంతో అబార్షన్ చేయించాడు. పెళ్లి విషయంపై ఎస్ఐని బాధిత వివాహిత గట్టిగా అడగడంతో న్యూడ్ ఫొటోస్‌తో బ్లాక్ మెయిల్ చేస్తూ, బెదిరింపులకు పాల్పడడం, ఆమె పనిచేసే చోటకి ఫోన్ నంబర్ లొకేషన్ తెలుసుకుని అక్కడి నుండి, బలవంతంగా తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆమె ఫోన్ నంబర్స్ ట్రాక్ చేసి అనుమానించి వేధింపులకు పాల్పడ్డాడు. ఈ నెల మొదటి వారంలో ఎస్ఐ బాధిత వివాహితను హన్మకొండలోని ఓ హోటల్‌కు తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడి, జీవితాంతం నాతోనే లైంగికంగా ఉండాలి, లేదంటే న్యూడ్ పిక్స్ బయట పెడతానని బ్లాక్ మెయిల్ చేశాడు. ఎస్ఐ అరాచకాన్ని భరించలేక భాదితురాలు హైదరాబాదులోని ఐజీకి ఫిర్యాదు చేసింది. ఉన్నతాధికారి ఆదేశాల మేర కు భరోసా సెంటర్‌లో మహిళా పోలీసు అధికారి బాధితురాలి స్టేట్‌మెంట్ తీసుకుని హనుమకొండ పీఎస్‌కు రిఫర్ చేశారు. ఈ మేరకు హనుమకొండ పోలీసు స్టేషన్‌లో నిందితుడు ఎస్ఐ రాజ్ కుమార్‌పై లైంగికదాడి, బెదిరింపు, చీటింగ్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఎస్ఐ వరంగల్ పోలీసు కమిషనరేట్ సీసీఎస్ విభాగంలో పని చేస్తున్నాడు. ఇంతకు ముందు ఎల్కతుర్తి పీఎస్ లో పని చేసినప్పుడు అవినీతి కారణంగా సస్పెండ్ సైతం అయ్యాడు.




# సైబర్ నేరగాళ్లకు ఇక చెక్

## కొత్త వ్యవస్థను రూపొందించిన పోలీసు శాఖ

**విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్తప్రతినిధి:** సైబర్ నేరాలను నియంత్రించడం కోసం ఏపీ పోలీసు శాఖ ప్రత్యేక వ్యవస్థను రూపొందిస్తోంది. సైబర్ క్రిమినల్ మానిటరింగ్ అండ్ సర్వైలెన్స్ ఆర్కిటెక్చర్ పేరుతో ఈ సిస్టమ్ అందుబాటులోకి వస్తోంది. సైబర్ నేరాలకు పాల్పడే, సహకరించే వారిపై రౌడీషీట్ల తరహాలోనే సైబర్ క్రిమినల్ షీట్లను తెరవనుంది. సైబర్ నేర చరిత్ర కలిగిన, ఆ వ్యవస్థల్లో భాగమైన వారికి సంబంధించిన సమగ్ర వివరాలతో డేటా బేస్‌ను సిద్ధం చేస్తోంది.ముందుగా సైబర్ క్రిమినల్ షీట్లు కలిగిన వారి నివాసాలు, చిరునామాలను జియో ట్యాగింగ్ చేస్తోంది. ఆపై సైబర్ నేరాలు జరిగిన సత్వరమే స్పందించే విషయంలో ఏపీ పోలీసు యంత్రాంగం ఇప్పటికీ బాగా వెనకబడి ఉన్నారు. సైబర్ నేరాలు జరిగిన తర్వాత నేరగాళ్లను పట్టుకోవటమే కాకుండా ఈ తరహా వ్యవస్థీకృత మోసాల్లో ఉన్నవారందరిపైనా ముందే నిఘా పెట్టి, వారిని కట్టడి చేసేలా ప్రివెంటివ్ సైబర్ పోలీసింగ్‌ను అభివృద్ధి చేస్తున్నామని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వివరించారు. మ్యూల్ ఖాతాల నిర్వాహకులు, సిమ్ కార్డ్‌ల సరఫరాదారులు, నకిలీ కేవైసీ హ్యాండ్లర్లు, పేమెంట్ అగ్రిగేటర్లు, క్రిప్టో హ్యాండ్లర్లు, టెక్నికల్ సపోర్టు ఏజెంట్లు, డేటా సరఫరాదారులు, సోషల్ ఇంజినీరింగ్ ఆపరేటివ్‌లు, అంతర్జాతీయ డిజిటల్ ఫ్రాడ్ సిండికేట్లు వంటి వ్యవస్థల ద్వారా సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. ఈ తరహా నేరాలు ఆర్థిక భద్రతకే కాకుండా, దేశ అంతర్గత భద్రతకు ముప్పుగా మారాయన్నారు. అందుకే సైబర్ నేరగాళ్ల డేటాను సిద్ధం చేస్తున్నామని డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా పేర్కొన్నారు. వారిపై సైబర్ క్రిమినల్ షీట్లు తెరుస్తున్నామన్నారు. వీరు ఎలాంటి మోసాలకు పాల్పడే అవకాశముందో ముందే తెలుసుకునేలా ఫ్రాడ్ ప్యాటర్న్స్ పరిశీలిస్తామని అవి జరగకుండా ప్రయత్నిస్తామని ఈ సందర్భంగా డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా స్పష్టం చేశారు.

ఆన్‌లైన్‌లో ఆర్థిక మోసాలు, పెట్టుబడులు, ట్రేడింగ్ స్కామ్‌లు, ఫిషింగ్, ఓటీపీ, మోసాలు, అదే విధంగా రుణ యాప్‌లను అడ్డం పెట్టుకుని మోసాలు, సెక్స్‌టార్షన్స్, క్రిప్టో మోసాలు, సిమ్ స్వాపింగ్, సోషల్ మీడియా మోసాలు, ఐడెంటిటీ థెఫ్ట్, మ్యూల్ ఖాతాల నిర్వహణ, డార్క్ వెబ్ కార్యకలాపాలు, వ్యవస్థీకృతంగా డిజిటల్ మోసాలు చేసేవారందరిపైనా ఈ సైబర్ క్రిమినల్ షీట్లను తెరుస్తారు.

**సైబర్ నేరగాళ్ల డేటాబేస్ తయారు:** అంతేకాకుండా విదేశాల్లో ఉద్యోగ అవకాశాలంటూ సైబర్ నేరగాళ్ల పన్నిన ఎరకు చిక్కుకుపోయి అక్కడికి వెళ్లాక వారి ఆధ్వర్యంలో నడిచే సైబర్ నేరాల కాంపౌండ్లలో పనిచేసి, భారత్‌కు తిరిగివచ్చాక సైతం మళ్లీ అవే నేరాలకు పాల్పడుతున్న వారిపైనా పటిష్ఠమైన నిఘాను పెడతారు. సైబర్ నేరగాళ్లకు సిమ్‌కార్డులు, అద్దె బ్యాంకు ఖాతాలు, డిజిటల్ వాలెట్లు సరఫరా చేస్తున్న వారిపైనా, పట్టణ ప్రాంతాలు, వసతిగృహాలు, అద్దె ఇళ్లల్లో ఉంటూ సైబర్ నేరాల ముఠాల తరఫున పనిచేసే వ్యక్తులపైనా ప్రధానంగా నిఘాను ఉంచుతారు. వ్యక్తిగత వివరాలు, తాజా ఫొటోలు, మొబైల్ నంబర్లు, ఈ మెయిల్ ఐడీలు, బ్యాంకు ఖాతాలు, మ్యూల్ ఖాతాల లింకేజీలు వంటి వివరాలతో సైబర్ నేరగాళ్ల డేటాబేస్ తయారు చేస్తున్నారు.

**నేరగాళ్ల ప్రదేశాలకు జియో ట్యాగింగ్:** సైబర్ మోసగాళ్ల సోషల్ మీడియా ఖాతాలు, క్రిప్టో వాలెట్‌ల ఐడీలు, అనుచరుల వివరాలు, వారి సొంతూరు, ప్రస్తుత నివాసం, నేరచరిత్ర, గతంలో జైలుకు వెళ్లారా, నేరాలకు పాల్పడే తీరు మొదలైన అంశాలు ఈ డేటాబేస్‌లో ఉంటాయి. దీన్ని ఎప్పటికప్పుడు నవీకరిస్తుంటారు. సైబర్ నేరగాళ్ల నివాసాలు, వారు ఎక్కువగా తిరిగే ప్రదేశాలను జియో ట్యాగింగ్ చేస్తారు. సైబర్ నేరాలు అధికంగా జరిగే క్లస్టర్లు, హాట్‌స్పాట్‌లను గుర్తిస్తారు. అదే విధంగా మ్యూల్ ఖాతాల ఆపరేటర్లు, ఆ ఖాతాలను సమకూర్చేవారు అధికంగా ఉన్న ప్రాంతాలనూ మ్యాపింగ్ చేస్తారు. ఆ తర్వాత ఈ వివరాలన్నింటినీ జిల్లా స్థాయిలో సర్వైలెన్స్, కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థలతో అనుసంధానిస్తారు.




**ఇంటెలిజెన్స్ యూనిట్లతో సమన్వయం:** సైబర్ నేరాల్లో మోసాలకు ప్రధానంగా మ్యూల్ ఖాతాలనే వాడుతున్నారు. అందుకే మ్యూల్ ఖాతాలు కలిగి ఉన్నవారు, అనుమానాస్పద ఖాతాలున్న వారు, సైబర్ మోసాలకు సంబంధించిన సొమ్ము పదే పదే జమవుతున్న ఖాతాలను గుర్తించి డేటాబేస్ రూపొందిస్తారు. బ్యాంకులు, ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్లతో సమన్వయం చేసుకుంటూ ఈ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తారు. ఎపిలోని సైబర్ నేరగాళ్లకు పొరుగు రాష్ట్రాల ముఠాలతో లింకులు ఉంటున్నాయి. ఇతర రాష్ట్రాల్లోని నేరగాళ్లు ఎపిలోని ప్రజల్ని లక్ష్యంగా చేసుకుంటున్నారు. అందుకే ఇతర రాష్ట్రాల్లోని సైబర్ నేరగాళ్ల డేటాను సైతం సేకరిస్తారు.

# పేర్ని నాని బహిరంగ క్షమాపణ చెప్పాలి

## - రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం డిమాండ్

**విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి పేర్ని నాని ఇటీవల మీడియాతో మాట్లాడుతూ పోలీస్ శాఖ సంక్షేమంపై సరియైన అవగాహన లేకుండా నిరాధారమైన అసత్య ఆరోపణలు చేయడంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండిస్తూ ఇటువంటి నిరాధారమైన, అసత్య విమర్శలు చేయడం బాధ్యత గల మాజీ మంత్రి మానుకొని పోలీసులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి పేర్ని నాని పోలీసు శాఖలో ఆర్డర్లీ విధానం 1979 సంవత్సరంలోనే జీవో ఎం.ఎస్ నెం. 612 మేరకు రద్దు చేయబడినదన్న విషయం తెలుసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పోలీసు సిబ్బంది వారి కుటుంబాల సంక్షేమంపై ప్రత్యేకమైన చొరవ తీసుకొని ఈ సంవత్సరం దాదాపు రూ. 430 కోట్లు బకాయిలు చెల్లించి రెండు అడిషనల్ సరెండర్ లీవులను మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసారు. ఇక పోలీసు శాఖలో కేవలం నాలుగు సరెండర్/ అడిషనల్ సరెండర్ లీవ్ బకాయిలు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి.

పోలీస్ శాఖలో ఎపి ఎస్‌పి విభాగంలో అనేక సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న 300 మంది హెడ్ కానిస్టేబుల్‌లకు ఎఆర్ ఎస్ఐలుగా పదోన్నతులు కల్పించి, 113 మంది ఎపిఎస్‌పి కానిస్టేబుల్‌లను సంబంధిత జీవోల మేరకు కన్వర్షన్‌పై పంపుతూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను పరిశీలించుకోవాలని పోలీస్ అధికారుల సంఘం కోరింది. ఇటీవల రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, పోలీసు సంక్షేమానికి కృషి చేయడంలో భాగంగా పోలీస్ సిబ్బంది పుట్టినరోజు, వివాహ రోజు కుటుంబాలతో సంతోషంగా గడిపేందుకు ప్రత్యేక లీవును 13ఏప్రిల్ 2026న మంజూరు చేసిన ఉత్తర్వులను పరిశీలించిన సూచించింది. 57 సంవత్సరాల వయసు దాటిన పోలీసు సిబ్బందికి బందోబస్తు విధులలో కొంత మినహాయింపు ఇస్తూ తేదీ: 08-06-2026న జారీ చేసిన సర్క్యులర్సును, ఇటీవల సిబ్బంది సంక్షేమం దృష్ట్యా పోలీసు భద్రత స్కీంలో ఇచ్చే రుణాలను పెంచుతూ, వడ్డీ శాతం తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయాలను కూడా ఒకసారి పరిశీలించుకోవాలని తెలియజేస్తున్నావని పోలీసు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జనకుల శ్రీనివాసరావు తెలిపారు.

# కేశినేని నాని ఆర్థిక నేరస్తుడు

## విజయవాడ ఎంపి శివనాథ్ ఆరోపణ

**విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ రాజకీయాల్లో విజయవాడ ఎంపీ కేశినేని శివానాథ్ ( చిన్ని), మాజీ ఎంపీ కేశినేని శ్రీనివాస్( నాని' మధ్య వివాదం తారాస్థాయికి చేరింది. ఒకరిపై ఒకరు ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకుంటూ ఏపీ రాజకీయాల్లో హీట్ పెంచేస్తున్నారు. ఇప్పటికే తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ కేశినేని నానిపై ప్రస్తుత విజయవాడ ఎంపీ, ఆయన సోదరుడు కేశినేని చిన్ని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నానిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని మాజీ ఎంపీ కేశినేని నానిపై తీవ్ర ఆరోపణలు చేశారు. కేశినేని నాని రూ.120కోట్ల బ్యాంకు కుంభకోణానికి పాల్పడ్డారని అన్నారు. రుణాలిచ్చే జాతీయ బ్యాంకులు రైతులు రెండు వాయిదాలు కట్టకుంటే పొలం లాక్కుంటారు, మూడు వాయిదాలు కట్టకుంటే ఆటో డ్రైవర్ల నుంచి వాహనం లాక్కుంటారు. ప్రజా ధనం లూటీ చేసిన మాజీ ఎంపీ రుణం గురించి పట్టించుకోని బ్యాంకు అధికారులు ఎవరితో లాలూచీ పడ్డారు? అంటూ చిన్ని ప్రశ్నించారు.న్యాయ వ్యవస్థలో చిన్న లూప్ హోల్ అడ్డంపెట్టుకుని న్యాయస్థానాలనుసైతం కేశినేని నాని తప్పుదోవ పట్టించారని, తనపై పోటీ చేసిన అభ్యర్థుల్ని ఫ్రాడ్ అనటం కేశినేని నానికి అలవాటని కేశినేని చిన్ని తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ప్రజారాజ్యం పార్టీ నుంచి బయటకొస్తూ చిరంజీవి, పవన్ కళ్యాణ్‌లనూ విమర్శించాడు. ఒక్క సాక్షి మీడియా, జగన్‌ను తప్ప ఇతరులదరినీ విరమర్శించే నాని ఆంతర్యం ఏంటి? అంటూ చిన్ని ప్రశ్నించారు.

జగన్ పంథాలోనే దొంగే దొంగా దొంగా అని అరిచినట్లు చేయటం నానికి అలవాటు. సామాజిక మాధ్యమం వేదికగా నాని నాపై చేసేది అసత్య ఆరోపణలే. దీనిపై పోలీసులు తమ పని తాను చేసుకెళ్తున్నారు. విజయవాడ ప్రజలకు, అలాగే చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్‌లకు మాత్రమే తాను జవాబుదారినని, సోషల్ మీడియా పోస్టులకు కాదని పేర్కొన్నారు. తనపై చేసే ఆరోపణలకు సరైన ఆధారాలు ఉంటే వాటికి సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నానని కేశినేని చిన్నీ స్పష్టం చేశారు.

# నవజాత శిశువుల ఆరోగ్య ప్రమాణాల గుర్తింపునకు ఏఐ ఆధారిత సేవలు

**విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** నవజాత శిశువుల ఆరోగ్య ప్రమాణాల గుర్తింపునకు ఏఐ ఆధారిత సేవలు ఆశావర్కర్లు ఉపయోగించేందుకు వీలుగా యాప్‌తో ఎపి ప్రభుత్వం అనుసంధానం చేయనుంది. యాప్ పనితీరును పూర్తిస్థాయిలో తెలుసుకునేందుకు ముందుగా 1000 మంది నవజాత శిశువుల వీడియోలు తీయనున్నారు. ఈ ప్రయోగాత్మక ప్రక్రియను మంత్రి నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గంలోని కొప్పురావు కాలనీ, కాజా, ఇందిరానగర్, ఎర్రబాలెం పట్టణ ఆరోగ్య కేంద్రాలు, పెదవడ్లపూడి పిహెచ్‌సి పరిధిలో ప్రారంభించారు. నవజాత శిశువుల ఆరోగ్య ప్రమాణాలను "శిశు మాపన్" యాప్ ద్వారా గుర్తించేలా అక్కడ పనిచేసే ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలకు శిక్షణ ఇస్తున్నారు. శిశు మాపన్ యాప్ ద్వారా శిశువును తాకకుండానే మొబైల్‌తో వీడియో తీసి వివరాలు నమోదు చేసే వెసులుబాటు దక్కుతుంది. ఈ యాప్ ద్వారా వైద్యారోగ్య సిబ్బందిపై పనిభారం తగ్గుతుంది.

నవజాత శిశువుల ఎదుగుదలలో లోపాలను గుర్తించేందుకు శిశు మాపన్ యాప్ ఉపయోగపడుతుందని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. వారిలో ఆరోగ్య సమస్య ఉంటే ఆయా ప్రాంతాల వైద్యాధికారులకు అలర్ట్ వెళ్తుందని చెప్పారు. తద్వారా పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించే వీలుంటుందని పేర్కొన్నారు. ఈ ఫలితాల ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏఐ ఆధారిత సేవల ద్వారా నవజాత శిశువుల ఆరోగ్య ప్రమాణాల గుర్తింపు ప్రక్రియను ప్రారంభిస్తామని సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

# వైసిపి ఫేస్‌బుక్ పేజీని బ్లాక్ చేసారు

## • మాజీ సిఎం వైఎస్ జగన్ ఆరోపణ



**విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీసీ పార్టీ అధికారిక ఫేస్‌బుక్ పేజీని భారతదేశంలో కనిపించకుండా చేశారని, ఇది ప్రతిపక్షాల గొంతు నొక్కే చర్యేనని ఆ పార్టీ అధినేత జగన్ ఆరోపించారు. ఏపీ కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే కక్షపూరితంగా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ ఏడాది ప్రారంభంలో తమ పార్టీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను తొలగించారని, ఇప్పుడు ఫేస్‌బుక్ పేజీని లక్ష్యంగా చేసుకున్నారని జగన్ ఒక ప్రకటనలో తెలిపారు. "ఇది కేవలం వైసీపీపై జరిగిన దాడి కాదు. ప్రజాస్వామ్య విలువలు, భావప్రకటనా స్వేచ్ఛపై జరిగిన దాడి" అని ఆయన పేర్కొన్నారు. ఇలా ప్రతిపక్ష పార్టీ అధికారిక ఖాతాలను నిలిపివేయడం ప్రమాదకరమని, ఇది పూర్తిగా అప్రజాస్వామికమని అన్నారు. అమరావతి రాజధాని ఖర్చులు, డీఎస్సీ ప్రక్రియలో అవకతవకలు, టీటీడీ నెయ్యి టెండర్లు వంటి అంశాలపై ఆధారాలతో సహా అవినీతిని బయటపెడుతుండటంతోనే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు దిగుతోందని జగన్ ఆరోపించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలపై న్యాయపరంగా, రాజ్యాంగబద్ధంగా పోరాడతామని ఆయన స్పష్టం చేశారు. బెదిరింపులు, సెన్సార్‌షిప్‌తో తమ గొంతును అణచివేయలేరని, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడంలో వెనక్కి తగ్గేది లేదని తేల్చి చెప్పారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడేందుకు, తమ ఫేస్‌బుక్ పేజీని తక్షణమే పునరుద్ధరించాలని జగన్ డిమాండ్ చేశారు.

# మైనార్టీ విద్యార్థులకు అత్యుత్తమ రెసిడెన్షియల్ విద్య

### •250 మంది విద్యార్థులకు ప్రముఖ విద్యా సంస్థల్లో ప్రవేశాలు • బాలికల ఎంపిక 41 శాతానికి చేరడం శుభపరిణామం • మంత్రి ఫరూఖ్ • మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తుకు వక్ఫ్ బోర్డు భరోసా



**విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** పేదరికంలో ఉన్న మైనార్టీ ఆడపిల్లలు, విద్యార్థులు ఉన్నత చదువుల ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని మైనారిటీ సంక్షేమ, న్యాయ, వక్ఫ్,ఉర్దూ అకాడమి శాఖల మంత్రి ఎన్ఎండి. ఫరూఖ్ అన్నారు. మైనార్టీ విద్యార్థులకు రూ.6 కోట్లతో అత్యుత్తమ రెసిడెన్షియల్ విద్య అందిస్తుందన్నారు. రాష్ట్ర మైనార్టీ సంక్షేమం, వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో తాలిమ్ ఏ హునర్ టాలెంట్ టెస్ట్‌లో ఉత్తీర్ణులైన 250 మంది విద్యార్థులకు కాలేజ్ అలాట్మెంట్ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమానికి మైనారిటీ సంక్షేమ, న్యాయ, వక్ఫ్, ఉర్దూ అకాడమీ శాఖల మంత్రి ఫరూఖ్ హాజరై మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనా కాలంలో ముస్లిం విద్యార్థులు బాగా చదువుకుని మంచి స్థాయికి చేరుకున్నారన్నారు. రాష్ట్ర రాష్ట్ర మైనారిటీ విద్యార్థుల అభ్యున్నతి, విద్యా వికాసమే ధ్యేయంగా వక్ఫ్ బోర్డు తీసుకున్న నిర్ణయాలు అభినందనీయమని, ఇవి మైనారిటీల చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతాయన్నారు. రాష్ట్రంలో వక్ఫ్ బోర్డుకు ఉన్న దాదాపు 11,000 ఎకరాల భూములను కాపాడుకుంటూ, విజయవాడ, గుంటూరు, నెల్లూరు వంటి నగరాల్లో ఉన్న విలువైన వక్ఫ్ ఆస్తులను వాణిజ్యపరంగా అభివృద్ధి చేసి బోర్డు ఆదాయాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. ఆక్రమణలకు గురైన మిగిలిన భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు చట్టపరమైన చర్యలు వేగవంతం చేయనున్నామన్నారు. వక్ఫ్ బోర్డు తీసుకున్న ఈ అద్భుతమైన నిర్ణయాలకు ప్రభుత్వం తరఫున, కలెక్టర్ల ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. తాలీమ్ఎ హునర్‌లో 250 మంది మెరిట్ విద్యార్థులను ఎంపిక చేసి, వారి చదువు కోసం దాదాపు ఆరు కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియలో మొత్తం 7,400 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 6,605 మంది పిల్లల నుంచి ఈ విద్యార్థులను ఉచిత రెసిడెన్షియల్ విద్య కార్యక్రామానికి ఎంపిక చేశామన్నారు. ఎంపికైన విద్యార్థులను విజయవాడలోని చైతన్య గోశాల క్యాంపస్‌లో చేర్పించి, ఉన్నత విద్యను అందించబోతున్నట్లు ఛైర్మన్ ప్రకటించారు.

స్థానిక పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ ముస్లిం సోదరులతో మా కుటుంబానికి దశాబ్దాలుగా ఉన్న వ్యాపార, సాంస్కృతిక సంబంధాలను గుర్తుచేసుకున్నారు. తల్లికి వందనం ద్వారా ముస్లిం విద్యార్థులకు కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికీ 15,000 చొప్పున అందుతుందని, దీనివల్ల వెనుకబడిన ముస్లిం కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. సుమారు 7,400 దరఖాస్తుల నుంచి ఎంపికైన విద్యార్థులను వక్ఫ్ బోర్డ్ ఖర్చులతో రాష్ట్రంలోని ఉత్తమ కార్పొరేట్ కాలేజీలలో చేర్పించడాన్ని అభినందించారు.

శాసన మండలి సభ్యులు జకియా ఖానమ్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఎవ్వరూ చేయని విధంగా పేద ముస్లిం విద్యార్థుల కార్పొరేట్ చదువుల కోసం వక్ఫ్ బోర్డు చైర్మన్ తీసుకున్న ఈ వినూత్న నిర్ణయం అభినందనీయమని కొనియాడారు. ఎంపికైన 250మంది విద్యార్థులు బాగా చదువుకుని, సమాజంలో ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని, కమ్యూనిటీకి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

మైనార్టీ వ్యవహారాల సలహాదారు షరీఫ్ మహ్మద్ మాట్లాడుతూ ముస్లిం విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న వక్ఫ్ బోర్డు కల్పిస్తున్న ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యలో రాణించాలని సూచించారు. క్రమశిక్షణ, కష్టపడి చదవడం ద్వారా జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యతోనే కుటుంబాల అభివృద్ధి సాధ్యమవుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి బాధ్యతగా స్వీకరించాలని అన్నారు.

శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ఏ కుటుంబంలో విద్యాధికులు ఉంటారో ఆ కుటుంబం అన్ని విధాలుగా ముందుకు వెళ్తుందని, నూరు శాతం అక్షరాస్యత సాధించడంలో తల్లిదండ్రుల చిత్తశుద్ధి ముఖ్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 1995 లో వేసిన విద్యా పునాదుల వల్లే నేడు రాష్ట్రంలో విద్యాధికులు పెరుగుతున్నారని, పిల్లలను బడికి పంపడంపై ఆయనకున్న గట్టి సంకల్పాన్ని గుర్తుచేశారు.

శాసనసభ్యులు మహ్మద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ ముస్లిం సమాజం సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి విద్యే ఏకైక మార్గమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తెచ్చిన ఉమ్మీద్ పోర్టల్ బడ్జెట్ ద్వారా రాష్ట్రంలో 65 వేల ఎకరాల వక్ఫ్ ఆస్తులను కాపాడటం జరిగిందని చెప్పారు. ఈ మంచి విద్యా కార్యక్రమానికి తన వంతుగా లక్ష రూపాయల విరాళం ప్రకటిస్తూ, భవిష్యత్తులో మరింత సహాయం చేస్తానని హామీ చేశారు.రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ మహమ్మద్ ఫరూఖ్ షుబ్లీ మాట్లాడుతూ... దేశ చరిత్రలోనే మొదటిసారిగా వక్ఫ్ బోర్డు ఆదాయాన్ని మైనారిటీ విద్యార్థుల ప్రయోజనాల కోసం కేటాయించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సభ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నారన్నారు. ప్రభుత్వ సహాయాన్ని గుర్తించి, విద్యార్థుల సంఖ్యను భవిష్యత్తులో 2,500 కి పెంచుకునేలా కమ్యూనిటీ నుండి మంచి స్పందన రావాలని కోరారు.

# వేదోక్తంగా సూర్య ఉపాసన




సూర్య ఉపాసన సేవ

**ఇంద్రకీలాద్రి, జూన్ 14 ప్రభాతవార్త:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం వేదోక్తంగా సూర్య ఉపాసన సేవ నిర్వహించారు. ఆదివారం ఉదయము సూర్యోపాసన సేవ అత్యంత వైభవంగా నిర్వహించబడింది. లోక కల్యాణార్థం, భక్తుల క్షేమం కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ వేదపండితులు వేద పఠనంతో ఆదిత్యుని స్తుతిస్తూ ద్వాదశాదిత్యులతో పాటు ప్రత్యక్షనారాయణుని పూజించారు. అరుణ పారాయణం, మహాసౌర పారాయణం, ఆదిత్య హృదయం, సూర్య అష్టోత్తర శతనామావళిని పఠిస్తూ సూర్య భగవానుడికి ప్రత్యేక అర్చనలు చేశారు. శ్రీ స్వామివార్లకు ధూపదీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించారు.

**భక్తుల రద్దీ:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. ఇఓ వికె శీనానాయక్ ఆలయమంతా తిరుగుతూ ఎప్పటికప్పుడు భక్తులకు సులభంగా, శీఘ్రంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నారు. చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, పాలకమండలి సభ్యులు రాఘవరాజు క్యూలైన్లను క్రమబద్ధీకరించి భక్తులకు సేవలందించారు. క్యూలైన్లలో భక్తులకు మంచినీరు, మజ్జిగ పంపిణీ చేశారు. దుర్గమ్మవారిని సినీ సంగీత దర్శకుడు కోటి ఆదివారం దర్శించుకున్నారు.




# తళుక్కుమన్న ఇండియన్

ప్రపంచాన్ని సాకర్ ఫీవర్ ఊపేస్తోంది. దీనికి భారత్ కూడా మినహాయింపేమీ కాదు. మన జట్టు ప్రపంచకప్ ఆడకున్నా తమ ఫేవరెట్ జట్ల ఆటను ఆస్వాదించడానికి రాత్రిళ్లు జాగారం చేస్తున్నారు. అయితే మన టీమ్ లేని లోటును మనవాడు భర్తీ చేస్తున్నాడు. ప్రస్తుత సాకర్ కప్‌లో ఓ ఇండియన్ మెరిశాడు. భారతీయ మూలాలున్న వింగర్ నిషాన్ మాథ్యూ వేలు పిళ్లై... ప్రస్తుత ఫిఫా వరల్డ్ కప్‌లో అరంగేట్రం చేశాడు. భారత సంతతికి చెందిన ఓ ప్లేయర్ ఫిఫా వరల్డ్ కప్ ఆడటం ఇదే మొదటిసారి.

(వార్త క్రీడా విభాగం)

నిషాన్ మాథ్యూ వేలు పిళ్ళై...తుర్కియేతో మ్యాచ్‌లో ఆస్ట్రేలియాకు ఆడాడు.61వ నిమిషం తర్వాత సబ్ స్టిట్యూట్‌గా ఎంట్రీ ఇచ్చాడు.61వ నిమిషంలో గోల్ చేసిన ఇరన్కుండా స్థానంలో నిషాన్ గ్రౌండ్‌లోకి వచ్చాడు.మ్యాచ్ చివరికంటా ఆడాడు. అప్పటికే ఆస్ట్రేలియా 2-0 గోల్స్‌తో స్పష్టమైన ఆధిక్యంలో ఉండడంతో కోచ్ సల హాల మేరకు నిషాన్ డిఫెన్స్‌పైనే ఫోకస్ పెట్టాడు. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించడంతో నిషాన్ ఎంట్రీ మ్యాచ్ చిరకాలం గుర్తుండిపోయేలా మారింది.

నిషాన్ వేలు పిళ్ళై మలయాళీ. స్వరాష్ట్రం కేరళ. నిషాన్ తల్లి గిల్లియన్ వేలుపిళ్ళై మల యాళీ. ఆమె ఆంగ్లో ఇండియన్. ఆస్ట్రేలియాలో స్థిరపడ్డారు. నిషాన్ మే7, 2001లో మెల్‌బోర్న్‌లో జన్మించారు. తల్లి ప్రోత్సాహంతో మెల్‌బోర్న్ విక్టరీ అకాడమీలో శిక్షణ పొందాడు. స్థానిక క్లబ్ నుంచి ఎదిగాడు. 2024లో ఆస్ట్రేలియా జట్టులో అరంగేట్రం చేశాడు. చైనాతో జరిగిన ఫిఫా వరల్డ్ కప్ క్వాలిఫయర్‌లో సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన ఏడు నిమిషాల్లోనే గోల్ చేశాడు. ఆస్ట్రేలియాకు 3-1 విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆ గోల్ తర్వాత నిషాన్ పై ఆస్ట్రేలియా జట్టు మేనేజ్మెంట్ కు నమ్మకం పెరిగింది. ఏకంగా ఫిఫా ప్రపంచకప్‌లో ఆడే జట్టులో చోటు కల్పించింది.

తాజాగా టర్కీతో జరిగిన మ్యాచ్ కలుపుకుని ఇప్పటివరకు నిషాన్ మాథ్యూ వేలు పిళ్ళై ... 8 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. మూడు గోల్స్ నమోదు చేశాడు. ఆ మూడు గోల్స్ కూడా వరల్డ్ కప్ క్వాలిఫయర్లలో చేసినవే. ఈ ప్రదర్శనలే 26 మంది ఆస్ట్రేలియా సాకర్ జట్టులో నిషాన్‌కు చోటు కల్పించాయి.

# డ్రాతో సరిపెట్టిన సాంబా : బ్రెజిల్ స్పీడ్‌కు మొరాకో బ్రేక్

## 36 యేళ్ల తర్వాత స్కాట్లాండ్ గెలుపు బోణీ * టర్కీపై కంగారూల్ * నేడు ట్యూనీషియాతో నెదర్లాండ్స్ ఢీ

**న్యూజెర్సీ, జూన్ 14:** ఫిఫా ప్రపంచకప్‌ను అయిదుసార్లు ఛాంపియన్ బ్రెజిల్ నిస్సారంగా ప్రారంభించింది. సాంబా అభిమానుల ఆశలపై నీళ్ల చల్లుతూ గ్రూప్-సి తొలిమ్యాచ్‌లో మొరాకోతో 1-1తో డ్రాగా ముగించింది. దీంతో ఇరు జట్లకు చెరో పాయింట్ లభించింది.

గాయంతో నెయ్‌మార్ ఈ మ్యాచ్‌కు దూరం కావడం సాంబా అవకాశాలను దెబ్బతీసింది. యువ ఆటగాళ్లు స్థాయికి తగ్గ ప్రతిభ చాటలేకపోయారు.ఈ మ్యాచ్ ఆరంభం నుంచే మొరాకో దూకుడుగా ఆడింది. అష్రాఫ్ హకీమి, నీల్ ఎల్ ఐనౌయి వరుసగా గోల్ పోస్ట్‌పై వరుసగా దాడులు చేస్తూ బ్రెజిల్‌ను ఒత్తిడిలోకి నెట్టారు. ఎట్టకేలకు ఈ వ్యూహం 21వ నిమిషంలో ఫలించింది. బ్రాహిమ్ డియాజ్ అందించిన చక్కటి పాస్‌ను అందుకున్న మొరాకో ఫార్వర్డ్ ఇస్మాయిల్ సైబారీ.. బ్రెజిల్ డిఫెండర్లు మార్క్విన్హోస్, గాబ్రియెల్ మగల్హేస్‌లను బోల్తా కొట్టిస్తూ అద్భుతమైన ఫీల్డ్ గోల్‌ను సాధించిపెట్టాడు. ఈ గోల్‌తో మొరాకో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత 32వ నిమిషంలో బ్రెజిల్ స్టార్ వినీషియస్ జూనియర్ సూపర్ గోల్‌తో స్కోర్ 1-1 సమం చేశాడు.

రెండో అర్ధభాగంలో ఇరు జట్లు గోల్ చేయడంలో విఫలమయ్యాయి. బ్రెజిల్ సూపర్ స్టార్లు రాఫిన్హా, డానిలో, ఇగోర్ థియాగో చేసిన ప్రయత్నాలు కూడా ఫెయిల్ అయ్యాయి.మ్యాచ్ చివరి నిమిషాల్లో మొరాకో ఆటగాడు ఎల్ ఐనౌయి కొట్టిన లాంగ్‌రేంజ్ షాట్‌ను బ్రెజిల్ గోల్ కీపర్ అలిసన్ అద్భుతంగా అడ్డుకుని జట్టును ఓటమి నుంచి కాపాడాడు. కాగా 1934 నుంచి ఫిఫా ప్రపంచకప్‌లో తమ ఆరంభ మ్యాచ్‌లో బ్రెజిల్ ఒక్కసారి కూడా ఓడిపోలేదు. ఈ డ్రాతో తన అజేయ రికార్డును కొనసాగించింది. బ్రెజిల్ తదుపరి మ్యాచ్‌లో హైతీతో తలపడనుండగా, మొరాకో జట్టు స్కాట్లాండ్‌ను ఎదుర్కోనుంది.

### విజయం కోసం 36 యేళ్లు

గ్రూప్-సి మరో మ్యాచ్‌లో స్కాట్లాండ్ ఏకైక గోల్‌తో హైతీపై గెలుపొందింది. 36 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ సాకర్ ప్రపంచకప్‌లో విజయం నమోదుచేసింది.చివరిసారిగా 1990లో స్వీడన్‌పై 2-1గోల్స్ తేడాతో నెగ్గిన స్కాట్లాండ్.. మరో గెలుపు కోసం ఇన్నాళ్లు వేచిచూసింది. ఆరంభం నుంచి ఇరు జట్లు డిఫెన్స్‌కే ఎక్కువగా ప్రాధాన్యం ఇచ్చాయి. ఆ తర్వాత ఒక్కసారిగా స్కాట్లాండ్ గేమ్ ప్లాన్ మార్చింది.వరుసగా హైతీ గోల్ పోస్ట్‌పై దాడులు చేసింది. చివరకు 28వ నిమిషంలో జాన్ మెక్‌గిన్ గోల్ చేసి స్కాట్లాండ్‌కు 1-0 ఆధిక్యం అందించాడు. ఈ మ్యాచ్‌లో నమోదైన ఏకైక గోల్ ఇదే. ఆ తర్వాత హైతీ గోల్స్ సమం చేసేందుకు ప్రయత్నించింది.అయితే స్కాట్లాండ్ రక్షణ ఫంక్తిని చేధించడంలో విఫలమైంది. హైతీ 13 సార్లు గోల్ పోస్ట్‌ను టార్గెట్ చేసినా గోల్ చేయలేకపోయింది. ఈ విజయంతో స్కాట్లాండ్ గ్రూప్-సిలో అగ్రస్థానంలో నిలిచింది.





### ఆస్ట్రేలియా దూకుడు

ఫిఫా వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. కెనడాలోని వాంకోవర్ వేదికగా జరిగిన గ్రూప్-డి మ్యాచ్‌లో టర్కీపై 2-0 తేడాతో ఘన విజయం సాధించింది. 24 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ప్రపంచకప్ బరిలోకి దిగిన టర్కీకి కంగారూలు షాక్ ఇచ్చారు.మ్యాచ్ ప్రారంభమైన 27వ నిమిషంలోనే ఆస్ట్రేలియా యువ ఫార్వర్డ్ ఆటగాడు నెస్టోరీ ఇరాన్‌కుండా అద్భుతమైన కౌంటర్ ఎటాకింగ్ గోల్‌తో జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. ప్రపంచకప్ చరిత్రలో ఆస్ట్రేలియా తరఫున గోల్ చేసిన అతి పిన్న వయస్కుడిగా ఇరాన్‌కుండా రికార్డు సృష్టించాడు.

ఆ తర్వాత టర్కీ ఆటగాళ్లు మ్యాచ్‌ను డ్రా చేయడానికి తీవ్రంగా శ్రమించినప్పటికీ ఆస్ట్రేలియా డిఫెన్స్ దాన్ని తిప్పికొట్టింది. ముఖ్యంగా 75వ నిమిషంలో మిడ్‌ఫీల్డర్ కానర్ మెట్‌కాఫ్ బాక్స్ వెలుపల నుండి ఒక అద్భుతమైన లో షాట్‌తో రెండో గోల్ అందించి ఆస్ట్రేలియా విజయాన్ని ఖాయం చేశాడు. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 22 ఏళ్ల యువ గోల్‌కీపర్ పాట్రిక్ బీచ్ అసాధారణ ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నాడు. టర్కీ జట్టు చేసిన పలు ప్రమాదకరమైన గోల్ ప్రయత్నాలను సమర్థవంతంగా అడ్డుకున్నాడు. ఈ విజయంతో ఆస్ట్రేలియా ఆస్ట్రేలియా ఖాతాలో మూడు పాయింట్లు చేరాయి. ఈ గ్రూప్‌లో పరాగ్వేపై నెగ్గిన అమెరికా అగ్రస్థానంలో ఉండగా, ఆస్ట్రేలియా రెండో స్థానంలో కొనసాగుతోంది.

# టి20 ప్రపంచకప్‌లో భారత్ శుభారంభం


స్మృతి మంధాన(68)

**బర్మింగ్హామ్:** ఇంగ్లాండ్ వేదికగా జరుగుతున్న మహిళల టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా శుభారంభం చేసింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో దుమ్మురేపిన భారత మహిళల జట్టు... గ్రూప్-1 తొలి మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 64 పరుగులతో ఘనవిజయం సాధించింది. ఐసీసీ టోర్నీల్లో మరోసారి భారత్ జోరుకు పాకిస్థాన్ తలొగ్గింది. 171 పరుగుల లక్ష్య చేధనలో పాక్‌కు టీమిండియా స్పిన్నర్లు ముచ్చెమటలు పట్టించారు. 17 ఓవర్లలోనే 106 పరుగులకు కుప్పకూల్చారు.

మొదట బ్యాటింగ్ చేసిన భారత్ విమెన్ టీమ్ ఆరంభంలో తడబడింది. 18 పరుగులకే షఫాలీ, రోడ్రిగ్స్ వికెట్లను కోల్పోయింది. ఓపెనర్ స్మృతి మంధాన(44 బంతుల్లో 68) అర్ధ శతకంతో కదం తొక్కగా.. హర్మన్‌ప్రీత్ కౌర్(35 బంతుల్లో 36) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో భారత్ కోలుకుంది. స్లాగ్ ఓవర్లలో రిచా ఘోష్(17 బంతుల్లో 34), దీప్తి శర్మ(9 బంతుల్లో 12) తుఫాన్ బ్యాటింగ్‌తో రెచ్చిపోయారు.దీంతో భారత్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 170 రన్స్ చేసింది. 171 పరుగుల ఛేదనను పాక్ ధాటిగానే ఆరంభించింది. తొలి వికెట్‌కు 38 పరుగులు చేసింది. ఈ దశలో స్పిన్నర్ల ఎంట్రీతో ఒక్కసారిగా కుప్పకూలింది. దీప్తి శర్మ(10 రన్స్‌కు 5 వికెట్లు), శ్రీచరణి(21 రన్స్‌కు 3 వికెట్లు) బంతిని తిప్పేసి మ్యాచ్‌ను టీమిండియా వైపు మరల్చారు. దీంతో పాక్ వేగంగా వికెట్లు కోల్పోయింది. 17వ ఓవర్లో దీప్తి శర్మ ఏకంగా మూడు వికెట్లు తీసి పాక్‌ను 106 పరుగులకు ఆలౌట్ చేసింది. పాకిస్థాన్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్ మునీబా అలీ(41) టాప్ స్కోరర్‌గా నిలిచింది.

# స్వర్ణంతో మెరిసిన భారత్ ఆర్చర్లు

**షాంఘై:** అంతర్జాతీయ వేదికపై భారత ఆర్చర్లు అదరగొట్టారు. చైనాలోని షాంఘై వేదికగా జరిగిన ఆర్చరీ ప్రపంచ కప్ స్టేజ్3 రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో కుంకుమ్ మొహోద్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్ ఆర్చర్ ధీరజ్ బొమ్మదేవర స్వర్ణంతో మెరిశారు. ఫైనల్లో ఒలింపిక్ ఛాంపియన్స్ దక్షిణ కొరియా జోడీ ఓహ్ యేజిన్, కిమ్ జెడివోక్‌పై భారత్ జోడీ అద్భుత విజయం సాధించింది. దీంతో ఒలింపిక్ ఛాంపియన్ కొరియా సిల్వర్‌తో సరిపెట్టింది.

ఆంటిల్యాలో జరిగిన వరల్డ్ కప్ ఆర్చరీలో భారత పతకం ఆశలు మోసిన ధీరజ్ బొమ్మదేవర, కుంకుమ్ మొహోద్ ఫైనల్లో గురితప్పని లక్ష్యంతో దూసుకెళ్లారు. తొలి రెండు రౌండ్లలో 37-36, 37-36తో ఆధిక్యం చాటారు. ఇక మూడో రౌండ్‌లోనూ పోటాపోటీగా పాయింట్లు స్కోరు చేశారు. 39-39తో ఇరు జట్లూ సమంగా నిలిచాయి. ఓవరాల్‌గా భారత్ జోడీ 113-111 పాయింట్ల తేడాతో విజేతగా అవతరించింది. మిక్స్‌డ్ ఈవెంట్‌లో ధీరజ్, కుంకుమ్‌కు ఇదే తొలి వరల్డ్ కప్ గోల్డ్ మెడల్. ఇక నాలుగేళ్ల తర్వాత భారత్ వరల్డ్ కప్ స్టేజ్‌లో ఈ విభాగంలో పసిడి పతకం సాధించింది. చివరిసారిగా 2022 ఈవెంట్‌లో రిధి ఫోర్, తరుణ్‌దీప్ రాయ్ జోడీ స్వర్ణం గెలుచుకుంది.




# టాప్-8 సంస్థల్లో 1.90 లక్షల కోట్ల ఎంక్యాప్ వృద్ధి

**ముంబై,జూన్ 14:** దేశంలోని అత్యంత విలువైన టాప్10 కంపెనీల్లో ఎనిమిది సంస్థల మార్కెట్ విలువలు గత వారం రూ.1.90 లక్షల కోట్ల మేర పెరిగింది. ఈ వృద్ధిలో ఐసీఐసీఐ బ్యాంక్ అగ్రస్థానంలో నిలిచింది. రెలిగేర్ బ్రోకింగ్ రీసెర్చ్ విభాగం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అజిత్ మిశ్రా మాట్లాడుతూ, గ్లోబల్ మార్కెట్లలో సానుకూల సంకేతాలు, విదేశీ కరెన్సీ ప్రవాహాలను ఆకర్షించేందుకు ఆర్‌బీఐ చేపట్టిన చర్యలు భారత ఈక్విటీ మార్కెట్లకు మద్దతుగా నిలిచాయని తెలిపారు. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరే అవకాశాలపై ఆశావహ సంకేతాలు రావడంతో పెట్టుబడిదారుల విశ్వాసం పెరిగిందన్నారు.టాప్10 కంపెనీల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతి ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ),బజాజ్ ఫైనాన్స్, లార్సెన్ అండ్ టుబ్రో (ఎల్అండ్‌టీ), హిందుస్థాన్ యూ నిలీవర్ మార్కెట్ విలువ పెరిగింది.


మరోవైపు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ టీసీఎస్, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎల్ఐసీ, మార్కెట్ క్యాప్ తగ్గింది. ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ విలువ రూ.56,223 కోట్ల మేర పెరిగి రూ.9.61 లక్షల కోట్లకు చేరుకుంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ విలువ రూ.38,571 కోట్ల పెరుగుదలతో రూ.11.89 లక్షల కోట్లకు చేరగా, ఎస్‌బీఐ మార్కెట్ క్యాప్ రూ.36,138 కోట్ల పెరుగుదలతో రూ.9.38 లక్షల కోట్లకు చేరుకుంది.

బజాజ్ ఫైనాన్స్ విలువ రూ.18,367 కోట్లు పెరిగి రూ.5.72 లక్షల కోట్లకు చేరగా, భారతి ఎయిర్‌టెల్ మార్కెట్ క్యాప్ రూ.14,380 కోట్లు పెరిగి రూ.11.10 లక్షల కోట్లకు చేరింది.అలాగే ఎల్అండ్‌టీ మార్కెట్ విలువ రూ.13,241 కోట్ల పెరుగుదలతో రూ.5.57 లక్షల కోట్లకు చేరగా, హిందుస్థాన్ యూనిలీవర్ విలువ 10,984కోట్ల పెరుగుదలతో రూ.5.09 లక్షల కోట్లకు చేరింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాప్ కూడా 2,098 కోట్ల మేర పెరిగి 17.49లక్షల కోట్లకు చేరుకుంది. ఇక టీసీఎస్ మార్కెట్ విలువ రూ.13,296 కోట్ల మేర తగ్గి రూ.7.82 లక్షల కోట్లకు చేరగా, ఎల్ఐసీ మార్కెట్ క్యాప్ రూ.822 కోట్ల మేర క్షీణించి రూ.5.05 లక్షల కోట్లకు పడిపోయింది. మార్కెట్ విలువల పరంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ దేశంలోనే అగ్రస్థానంలో ఉంటే ఆ తర్వాత హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతి ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్‌బీఐ, టీసీఎస్, బజాజ్ ఫైనాన్స్, ఎల్అండ్‌టీ, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్ఐసీ స్థానాల్లో ఉన్నాయి.



# ఎఫ్‌టీఏలతో ఫర్నిచర్ రంగానికి భారీ ఊతం

## ఎగుమతులు, పెట్టుబడులు పెరిగే అవకాశం



**న్యూఢిల్లీ,జూన్ 14:** భారత్ ఇటీవల కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు దేశీయ ఫర్నిచర్ పరిశ్రమకు కొత్త అవకాశాలను తెరుస్తున్నాయని పరిశ్రమ నిపుణులు పేర్కొంటున్నారు. ఈ ఒప్పందాల ద్వారా ఎగుమతులు పెరగడంతో పాటు దేశీయ తయారీ సామర్థ్యాలు పెరిగి కొత్త పెట్టుబడులు వస్తాయని అంచనా.భారత్ ఇప్పటికే మారిషస్,యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ దేశాలు, ఒమాన్‌లతో ఎఫ్‌టీఏలను అమలు చేసింది. న్యూజిలాండ్, యునైటెడ్ కింగ్‌డమ్‌లతో ఒప్పందాలు కుదుర్చుకోగా, యూరోపియన్ యూనియన్‌తో చర్చలు విజయవంతంగా ముగించింది. ఇజ్రాయెల్, కెనడా, పెరూ, చిలీ, గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (బహ్రెయిన్, కువైట్, ఖతార్, సౌదీ అరేబియా), యూరేషియన్ ఎకనామిక్ యూనియన్ దేశాలతో కూడా ఇలాంటి ఒప్పందాల కోసం చర్చలు కొనసాగుతున్నాయి. గుజరాత్‌కు చెందిన నిప్పోన్‌ప్లై ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ కేతన్ ఠక్కర్ మాట్లాడుతూ, ఈ వాణిజ్య ఒప్పందాలు భారత ఫర్నిచర్ రంగానికి అపారమైన ఎగుమతి అవకాశాలను అందిస్తాయని తెలిపారు. ఇప్పటికే తమ సంస్థ విదేశాలకు ఉత్పత్తుల ఎగుమతులను ప్రారంభించిందని చెప్పారు.భారతీయ ఫర్నిచర్ ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉంటాయని,ప్రపంచ మార్కెట్లలో వాటికి మంచి డిమాండ్ ఉందని ఆయన పేర్కొన్నారు. ఆఫీస్,హోమ్ ఫర్నిషింగ్ ఉత్పత్తులను భారత్ పెద్ద ఎత్తున దిగుమతి చేసుకుంటోందని, వాటిని దేశీయంగా తయారు చేసే సామర్థ్యం మనకు ఉందని తెలిపారు.నిప్పోన్‌ప్లై ఇండస్ట్రీస్ ప్రాజెక్ట్ హెడ్ ఆస్థా ఠక్కర్ మాట్లాడుతూ, రౌండ్ డైనింగ్ టేబుల్స్, కాన్ఫరెన్స్ టేబుల్స్, మోనోలిథిక్ బఫెట్ టేబుల్స్, కుర్చీలకు మంచి విచారణలు వస్తున్నాయని తెలిపారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ వైస్‌చాన్సలర్ రాకేష్ మోహన్ జోషి మాట్లాడుతూ,ఎఫ్‌టీఏల వల్ల భారతఫర్నిచర్ రంగానికి విస్తృతమైన ఎగుమతి అవకాశాలు లభించాయని, పరిశ్రమలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.స్వీడన్‌కు చెందిన ప్రముఖ ఫర్నిచర్ రిటైల్ సంస్థ ఐకియా ఇటీవల భారత్‌లో కొత్త ఉత్పత్తి అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది.భారత ఫర్నిచర్ మార్కెట్ విలువ ప్రస్తుతం 30 బిలియన్ డాలర్లకు పైగా ఉంది. ప్రపంచ ఫర్నిచర్ ఎగుమతుల్లో భారత్ ప్రస్తుతం 16వ స్థానంలో ఉంది.ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అంచనాల ప్రకారం, ప్రపంచ ఫర్నిచర్ పరిశ్రమ 2030 నాటికి 872.5 బిలియన్ డాలర్ల మార్కెట్‌గా ఎదుగుతుంది. ప్రస్తుతం ప్రపంచ ఫర్నిచర్ ఎగుమతుల్లో భారత్ వాటా 1 శాతానికి కొద్దిగా ఎక్కువగా ఉంది.




# ఇపిఎఫ్ ఖాతాదారులకు 7 లక్షల ఉచిత బీమా

**న్యూఢిల్లీ,జూన్ 14:** భారతదేశంలోని వేతన ఉద్యోగులకు ఉద్యోగుల భవిష్య నిధి ఈపీఎఫ్ అత్యంత ముఖ్యమైన సామాజిక భద్రతా పథకాలలో ఒకటిగా కొనసాగుతోంది. ఈపీఎఫ్ పథకం ప్రకారం ఉద్యోగులు ప్రతి నెల తమ ప్రాథమిక వేతనంలో కొంత మొత్తాన్ని భవిష్య నిధి ఖాతాలో జమ చేయాలి. అదే మొత్తాన్ని యజమాని కూడా చెల్లిస్తారు.ఈ నిధిపై వడ్డీ జమ అవుతూ ఉండటంతో ఉద్యోగ విరమణ సమయానికి గణనీయమైన నిధి సమకూరుతుంది.ఇటీవల తీసుకొచ్చిన ఈపీఎఫ్‌ఓ3.0 సంస్కరణలలో భాగంగా ఉద్యోగులు పదవీ విరమణకు ముందే పీఎఫ్ నిధులను సులభంగా పొందే అవకాశాలు పెరిగాయి. డిజిటలైజేషన్, తక్కువ పత్రాల ప్రక్రియ, వేగవంతమైన క్లెయిమ్ పరిష్కారాలు, మెరుగైన ఆన్‌లైన్ సేవలు, సులభ ఖాతా నిర్వహణ వంటి ప్రయోజనాలు అందుబాటులోకి వచ్చాయి.అయితే చాలా మంది ఉద్యోగులకు తెలియని మరో ముఖ్యమైన ప్రయోజనం కూడా ఈపీఎఫ్ ఖాతాతో అనుసంధానమై ఉంది. అదే ఎంప్లాయీస్ డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ఈఎల్ఐఎస్ పథకం. ఈ పథకం కింద అర్హులైన ఈపీఎఫ్ సభ్యులకు రూ.7లక్షల వరకు బీమా రక్షణ లభిస్తుంది. ఇందుకోసం ఉద్యోగులు అదనంగా ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు.సేవలో ఉండగానే ఉద్యోగి మరణించిన సందర్భంలో ఉద్యోగి వేతనం, ఈపీఎఫ్ నిల్వల ఆధారంగా కనిష్ఠంగా రూ.2.5 లక్షల నుంచి గరిష్ఠంగా రూ.7 లక్షల వరకు బీమా మొత్తం అందుతుంది.ఈడీఎల్ఐ పథకంలో భాగంగా ఉద్యోగి వేతనంలో 0.5 శాతం మొత్తాన్ని యజమాని బీమా నిధికి చెల్లిస్తారు. ఈ బీమా ప్రయోజనం ఉద్యోగి వేతనం, ఈపీఎఫ్ ఖాతా నిల్వలు మరియు గత సేవా వివరాల ఆధారంగా నిర్ణయిస్తారు.12 నెలల సగటు పీఎఫ్ నిల్వలు లేదా సగటు నెలవారీ వేతనం ఆధారంగా లెక్కింపు జరుగుతుంది. ఈపీఎఫ్ సభ్యులకు ఆటోమేటిక్‌గా ఈడీఎల్ఐ బీమా వర్తిస్తుంది.ఉద్యోగి నుంచి అదనపు ప్రీమియం అవసరం లేదు.యజమాని వేతనంలో0.5బీమా నిధికి చెల్లిస్తారు.ఉద్యోగి మరణిస్తే నామినీలకు 2.5నుంచి 7లక్షల వరకుపరిహారం. క్లెయిమ్‌లను సాధ్యమైనంత త్వరగా, సాధారణంగా 20 రోజుల్లో పరిష్కరించేలా చర్యలుంటాయి.

# డివిడెండ్లు, బోనస్ షేర్లు బైబ్యాక్‌లపై ఇన్వెస్టర్ల దృష్టి

**ముంబయి, జూన్ 14:** పలు లిస్టెడ్ కంపెనీలు వచ్చేవారం కీలక కార్పొరేట్ చర్యలను చేపట్టనున్నాయి. డివిడెండ్ చెల్లింపులు, బోనస్ షేర్ల జారీ, షేర్ విభజన,షేర్ బైబ్యాక్‌లు వంటి చర్యల కోసం తేదీలు నిర్ణయించాయి. దీంతో ఆయా కంపెనీల షేర్లపై ఇన్వెస్టర్ల దృష్టి పెరిగింది. ఈనెల15న ఎస్ఎంసి గ్లోబల్‌సెక్యూరిటీస్ లిమిటెడ్ షేరు ఒక్కింటికి రూ.0.60తుది డివిడెండ్ కోసం ఎక్స్‌డివిడెండ్‌గా ట్రేడ్ కానుంది. 16న ఆర్ ఆర్ కేబుల్ లిమిటెడ్ షేరు ఒక్కింటికి 5.50 తుది డివిడెండ్ కోసం ఎక్స్‌డివిడెండ్‌గా మారనుంది. 18న క్యాపిటల్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్,ఈముద్రా,జీహెచ్‌సీఎల్,హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్, మోనికా ఆల్కోబెవ్, స్వస్తిక ఇన్వెస్ట్‌మార్ట్, టాటా టెక్నాలజీస్,విమ్టా ల్యాబ్స్ కంపెనీలు ఎక్స్‌డివిడెండ్‌గా ట్రేడ్ కానున్నాయి. అలాగే 19నఅంబా ఎంటర్‌ప్రైజెస్, ఏడబ్ల్యూఎల్ అగ్రి బిజినెస్, కరోనా రెమెడీస్, జీహెచ్‌సీఎల్ టెక్స్‌టైల్స్,హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్,హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్, హిందుస్తాన్ ఇన్సులేటర్స్ అండ్ ఇండస్ట్రీస్, ఇండియామార్ట్ ఇంటర్‌మేష్, పాలీక్యాబ్ ఇండియా, రాఘవ ప్రొడక్టివిటీ ఎన్‌హాన్సర్స్,సనోఫీకన్స్యూమర్ హెల్త్‌కేర్ ఇండియా, సాలిటైర్ మెషిన్ టూల్స్, టాటా కమ్యూనికేషన్స్, టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్, టొరెంట్ పవర్ కంపెనీలు ఎక్స్ డివిడెండ్‌లోకి ప్రవేశించనున్నాయి. బోనస్ షేర్లుమినీ డైమండ్స్ ఇండియా లిమిటెడ్ 1:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను ప్రకటించింది. దీనికి రికార్డు తేదీ ఈనెల16గా నిర్ణయించారు.


# మొగవీరా కోఆపరేటివ్ బ్యాంక్‌పై ఆర్బీఐ ఆంక్షలు

## ఖాతాదారుల ఉపసంహరణకు లక్ష పరిమితి



**ముంబయి,జూన్ 14:** రాష్ట్రంలోని మొగవీరా కోఆపరేటివ్ బ్యాంక్ ఆర్థిక పరిస్థితి దిగజారడంతో భారతీయ రిజర్వ్ బ్యాంక్ పలు ఆంక్షలను విధించింది.బ్యాంకు ఖాతాదారులు తమ ఖాతాల నుంచి గరిష్టంగా లక్ష మాత్రమే ఉపసంహరించుకునేందుకు అనుమతించింది. ఈ ఆంక్షలు ఆరు నెలల పాటు కొనసాగనున్నాయని ఆర్బీఐ వెల్లడించింది.

ఆర్బీఐ ఆదేశాల ప్రకారం బ్యాంకు ఇకపై కొత్త రుణాలు మంజూరు చేయడం, ఇప్పటికే ఉన్న రుణాలను పునరుద్ధరించడం, పెట్టుబడులు పెట్టడం, నిధులు అప్పుగా తీసుకోవడం లేదా కొత్త డిపాజిట్లు స్వీకరించడం వంటి కార్యకలాపాలను నిర్వహించరాదు.బ్యాంకు ప్రస్తుత ద్రవ్య లభ్యత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రతి డిపాజిటర్ తన పొదుపు ఖాతా, కరెంట్ ఖాతా లేదా ఇతర ఖాతాల నుంచి గరిష్టంగా రూ.1 లక్ష వరకు మాత్రమే ఉపసంహరించుకునేందుకు అనుమతి ఇవ్వాలని బ్యాంకుకు ఆదేశించినట్లు ఆర్బీఐ తెలిపింది. బ్యాంకు పనితీరును మెరుగుపరచేందుకు ఆర్బీఐ గతంలో బోర్డు సభ్యులు, ఉన్నతాధికారులతో నిరంతరం చర్చలు జరిపిందని పేర్కొంది. అయితే పర్యవేక్షణలో గుర్తించిన సమస్యలను పరిష్కరించడంలో బ్యాంకు యాజమాన్యం తగిన చర్యలు తీసుకోకపోవడంతో పాటు డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడేందుకు స్పష్టమైన ప్రయత్నాలు చేయకపోవడంతో ఈ ఆంక్షలు విధించాల్సి వచ్చిందని వెల్లడించింది. ఈ ఆదేశాలను బ్యాంకు లైసెన్స్ రద్దుగా భావించరాదని ఆర్బీఐ స్పష్టం చేసింది. బ్యాంకు ఆర్థిక పరిస్థితి మెరుగుపడే వరకు విధించిన పరిమితుల పరిధిలోనే బ్యాంకింగ్ కార్యకలాపాలను కొనసాగించవచ్చని తెలిపింది.ఇకపై కూడా బ్యాంకు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తామని, డిపాజిటర్ల ప్రయోజనాల దృష్ట్యా మార్పులు లేదా అదనపు చర్యలు తీసుకుంటామని ఆర్బీఐ పేర్కొంది. డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ (డీఐసీజీసీ) నిబంధనల ప్రకారం అర్హత కలిగిన డిపాజిటర్లు తమ డిపాజిట్లపై గరిష్టంగా రూ.5 లక్షల వరకు బీమా రక్షణ పొందే హక్కు కలిగి ఉంటారని ఆర్బీఐ వివరించింది.



### ట్రిలియనీర్‌గా మారినా..

# అతి చిన్న ఇంట్లోనే మస్క్

**టెక్సాస్,జూన్ 14:** లక్షకోట్ల సంపద మార్కును దాటిన ట్రిలియనీర్ ఎలాన్ మస్క్ వ్యక్తిగత జీవనశైలి అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అత్యంత నిరాడంబరంగా చిన్న ఇంట్లో ఇంట్లో నివసిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. స్పేస్‌ఎక్స్ ఐపీఓ ద్వారా సుమారు 75 బిలియన్ డాలర్ల నిధులను సమీకరించింది.ఒక్కో షేరును 135 డాలర్లకు విక్రయించడంతో, కంపెనీ మార్కెట్ విలువ ఏకంగా 1.77 ట్రిలియన్ డాలర్లకు చేరింది. ఆ తర్వాత రోజు ట్రేడింగ్‌లో షేరు విలువ దాదాపు 20 శాతం పెరిగి 162 డాలర్లకు చేరుకుంది. దీంతో స్పేస్‌ఎక్స్, టెస్లా కంపెనీలలో మస్క్‌కు ఉన్న వాటాలను కలుపుకుంటే, ఆయన నికర సంపద ట్రిలియన్ డాలర్ల మార్కును దాటింది.లక్షల కోట్ల సంపదకు అధిపతి అయినా, మస్క్ ప్రధాన నివాసం టెక్సాస్‌లోని బోకాచికాలో స్పేస్‌ఎక్స్ స్టార్‌బేస్ సమీపంలో ఉన్న ఒక చిన్న ప్రీఫ్యాబ్రికేటెడ్ ఇంట్లో నివసిస్తున్నారు. ఫార్చ్యూన్ మ్యాగజైన్ ప్రకారం ఈ ఇంటి విలువ 50వేల డాలర్లు మాత్రమే. 2020లో టెక్సాస్‌కు మారిన తర్వాత మస్క్ కాలిఫోర్నియాలోని తన విలాసవంతమైన ఆస్తులన్నింటినీ అమ్మేశారు. బాక్సబుల్అనే స్టార్టప్ నిర్మించిన ఈ ఇల్లు కేవలం 20న20 అడుగుల విస్తీర్ణంలో ఉంటుంది.ఇందులో ఒక లివింగ్ ఏరియా, బెడ్‌రూమ్, కిచెన్, బాత్‌రూమ్ మాత్రమే ఉంటాయి. మొత్తానికి మస్క్ జీవనశైలి అంతే ఆసక్తికరంగా మారింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., Renigunta Road, 3rd Mile Stone, Tirupati-517507 Ph. No. 2238770, Fax:: 08772238790, RNI No.64860/9 Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act.

# ఇథనాల్ ఇంధనంగా 100 శాతం వినియోగం



## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి

**న్యూఢిల్లీ, జూన్ 14:** దిగుమతి చేసుకునే శిలాజ ఇంధనాలపై భారతదేశం ఆధారపడటాన్ని తగ్గించడం, స్వచ్ఛమైన, ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వైపు పరివర్తనను వేగవంతం చేయడం లక్ష్యంగా, ఇంధనంగా 100 శాతం ఇథనాల్ వినియోగానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. దీనివల్ల తక్కువ ధరకే ఇంధనం దొరుకుతుందని, దేశంపై చమురు దిగుమతుల భారం తగ్గుతుందని పేర్కొన్నారు.

గత 12 యేళ్లలో ఎన్‌డియే ప్రభుత్వం సాధించిన కీలక విజయాలను వివరిస్తూ, నాగ్‌పూర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి ఈ ప్రకటన చేశారు. దేశంలో వాహన ఇంధనంగా 100 శాతం ఇథనాల్‌ను చట్టబద్ధంగా ఉపయోగించేందుకు మార్గం సుగమం చేస్తూ, అవసరమైన నియంత్రణ ఫైల్‌పై శనివారం సాయంత్రం సంతకం చేసినట్లు గడ్కరీ తెలిపారు. ముడి చమురు దిగుమతులను తగ్గించడం, ఇంధన భద్రతను మెరుగుపరచడం, స్వచ్ఛమైన ఇంధన ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం వంటి ప్రభుత్వ విస్తృత ప్రయత్నాలకు ఈ నిర్ణయం మద్దతు ఇస్తుందని భావిస్తున్నారు.

సాంప్రదాయ శిలాజ ఇంధనాలకు ఆచరణీయమైన ప్రత్యామ్నాయంగా ఇథనాల్‌కు తాను చాలాకాలంగా మద్దతు ఇస్తున్నట్లు మంత్రి పునరుద్ఘాటించారు. సాంకేతిక పురోగతులు, పెరుగుతున్న పారిశ్రామిక భాగస్వామ్యం ఇప్పుడు ఇథనాల్‌తో నడిచే వాహనాలను ఒక వాస్తవిక ఎంపికగా మార్చాయని ఆయన అన్నారు. 100 శాతం ఇథనాల్ ఇంధనంతో నడిచే సామర్థ్యం గల వాహనాలను ప్రవేశపెట్టడానికి అనేక ప్రముఖ ఆటోమొబైల్ తయారీదారులు సిద్ధమవుతున్నారని గడ్కరీ చెప్పారు. ప్రభుత్వ ప్రత్యామ్నాయ ఇంధన వ్యూహం విజయవంతం కావడానికి ఫ్లెక్స్ ఫ్యూయల్, ఇథనాల్ అనుకూల వాహనాల లభ్యత చాలా అవసరమని పరిశ్రమ నిపుణులు భావిస్తున్నారు.

స్వచ్ఛమైన, దేశీయంగా ఉత్పత్తి అయ్యే ఇంధనానికి ప్రోత్సాహం:ఇంధన వనరులను వైవిధ్యపరచడం, ఉద్గారాలను తగ్గించడం, దేశీయ వ్యవసాయ ఉత్పత్తికి మద్దతు ఇవ్వడం వంటి తన దీర్ఘకాలిక వ్యూహంలో ఇథనాల్‌ను ఒక కీలక భాగంగా కేంద్రం పరిగణిస్తోంది. ఇథనాల్ ప్రధానంగా చెరకు, మొక్కజొన్న వంటి వ్యవసాయ ముడి పదార్థాల నుండి ఉత్పత్తి అవుతుంది. ఇది ఇంధన భద్రతకు దోహద పడటంతో పాటు, రైతులకు అదనపు ఆదాయ వనరును కూడా అందిస్తుంది. 100 శాతం ఇథనాల్ ఇంధనానికి ఆమోదం లభించడం, దానికి అనుకూలమైన వాహనాలను త్వరలో విడుదల చేయనుండటంతో, రాబోయే సంవత్సరాల్లో ప్రత్యామ్నాయ ఇంధనాల వైపు మార్పును వేగవంతం చేసి, దిగుమతి చేసుకునే పెట్రోలియం ఉత్పత్తులపై భారతదేశం ఆధారపడటాన్ని

# వాణిజ్య నౌకలు హర్మూజ్ జలసంధి మీదుగా రావద్దు

## పబ్లిక్ మారిటైమ్ రేడియో ఛానల్‌లో ఇరాన్ హెచ్చరికలు

**టెహ్రాన్, జూన్ 14:** అంతర్జాతీయ చమురు, సహజ వాయువుల రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరాయి. ఈ వ్యూహాత్మక జలసంధిని ఇరాన్ పూర్తిగా మూసివేసింది. ఈ పరిసర ప్రాంతాల్లో ప్రయాణించే వాణిజ్య నౌకలు హోర్మూజ్ జలసంధి వైపు రావద్దని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ నావికాదళం హెచ్చరికలు జారీ చేసింది. పబ్లిక్ మారిటైమ్ రేడియో ఛానల్ ద్వారా ఇరాన్ నావికాదళం పంపిన ఈ హెచ్చరికల ఆడియో రికార్డింగ్ ఇప్పుడు అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది. ఆ ప్రాంతంలో ప్రయాణిస్తున్న ఒక వాణిజ్య నౌక సిబ్బంది అందించిన ఆడియో రికార్డింగ్ ప్రకారం పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్ పరిధిలో ఉన్న అన్ని నౌకలను ఉద్దేశించి ఐఆర్‌జీసీ హెచ్చరికలు జారీ చేసింది. హర్మూజ్ జలసంధిని ప్రస్తుతం పూర్తిగా మూసివేయడం జరిగింది. ఈ జలసంధి గుండా ఎలాంటి నౌకల కదలికలు ఉన్నా వాటిని చాలా కఠినంగా ఎదుర్కొంటాం. మీ ఆరోగ్యం, భద్రత దృష్ట్యా, తదుపరి ఆదేశాలు వచ్చే వరకు హర్మూజ్ జలసంధి వైపు రాకుండా దూరంగా ఉండండని ఆ రేడియో సందేశంలో ఇరాన్ స్పష్టం చేసింది. ట్రంప్ శాంతి ఒప్పందం డ్రోన్ల కూల్చివేత ఈ ఉద్రిక్తతల నడుమ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌తో ఆదివారం (జూన్ 14) ఒక శాంతి ఒప్పందం కుదరబోతోందని, ఆ ఒప్పం దంపై సంతకాలు ముగిసిన వెంటనే హర్మూజ్ జలసంధిని తిరిగి తెరుస్తారని ట్రంప్ వెల్లడించారు. మరోవైపు క్షేత్రస్థాయిలో ఘర్షణ వాతావరణం కొనసాగుతూనే ఉంది. హర్మూజ్ జలసంధిలోని వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ పంపిన పలు డ్రోన్లను తాము విజయవంతంగా కూల్చివేసినట్లు అమెరికా సైన్యం శుక్రవారం రాత్రి ప్రకటిం చింది. అంతర్జాతీయ మారిటైమ్ ఆర్గనైజేషన్ విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఈనెల 11 నాటికి హర్మూజ్ జలసంధి, పశ్చిమాసియా పరిసర ప్రాంతాల్లో అంతర్జాతీయ నౌకలపై 46 దాడులు జరిగాయి. ఈ దాడుల వల్ల ఇప్పటివరకు 14 మంది అంతర్జాతీయ నావికులు ప్రాణాలు కోల్పోయారు. బుధవారం ఒక చమురు ట్యాంకర్‌పై జరిగిన దాడిలో ముగ్గురు నావికులు మరణించగా, ఆ దాడిని తామే చేసినట్లు అమెరికా సైన్యం ఆ తర్వాత ధ్రువీకరించింది. ఈ నేపథ్యంలో ఆదివారం జరగబోయే శాంతి ఒప్పందం కోసం అంతర్జాతీయ వాణిజ్య వర్గాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి.



**యుఎస్‌తో డీల్‌పై గుస్సా.. ఇరాన్‌లో మిన్నంటిన నిరసనలు**

యుఎస్‌తో డీల్ కుదరనుందన్న వార్తలు ఇరాన్‌లో నిరసనలను రగిలించాయి. దేశ ప్రయోజనాల విషయంలో విదేశాంగ శాఖ మంత్రి అరాగ్చీ రాజీ పడ్డారంటూ ప్రజలు పలునగరాల్లో నిరసనలకు తెరతీశారు. యూఎస్‌తో డీల్ విషయంలో ఇరాన్‌లోని అతివాదులు నిరసన బాట పట్టారు. ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి అరాగ్చీ, పార్లమెంటు స్పీకర్ మొహమ్మద్ ఘాలిబఫ్‌కు వ్యతిరేకంగా నిరసనలకు తెరతీశారు. నేడు ఇరు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిరే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు పాక్ కూడా ప్రకటించడంతో ఇరాన్‌లో నిరసనలు మిన్నంటుతున్నాయి. ఇరాన్ అధికార వర్గాలు మాత్రం ఈ విషయంపై ఆచితూచి స్పందిస్తున్నాయి. అయినప్పటికీ, తమ దేశ ప్రయోజనాలకు విఘాతం కలిగేలా విదేశాంగ శాఖ మంత్రి, స్పీకర్ యూఎస్‌తో ఒప్పందానికి సిద్ధమవుతున్నారంటూ కొందరు ఇరానీయన్లు అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం, మషాద్ నగరంలోని విదేశాంగ శాఖ కార్యాలయం ముందు అనేక మంది అతివాదులు పెద్ద ఎత్తున నిరసనకు తెరతీశారు. యూఎస్‌తో ఒప్పందం గురించి మంత్రి అరాగ్చీ ప్రస్తావించిన అనంతరం దేశంలో ఆగ్రహా వేశాలు ఊపందుకున్నాయి. అనేక మంది అరాగ్చీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆయన దేశానికి తలవంపులు తెచ్చే పని చేశారని, మరణ శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. రాజధాని టెహ్రాన్‌తో పాటు అనేక ఇతర ప్రాం తాల్లో నిరసనలు వెల్లువెత్తినట్టు తెలుస్తోంది. యూఎస్‌తో కుదుర్చుకోనున్న ప్రతిపాదిత డీల్‌లో ఇరాన్ ప్రయోజనాలకు రక్షణలు లేవని ఇరాన్‌లోని అతివాద వర్గం ఆరోపిస్తోంది. ఈ డీల్ కుదిరితే హోర్మూజ్‌పై ఇరాన్ పట్టు సడలిపోతుందని వారు చెబుతున్నారు. అంతిమంగా ఇరాన్ ప్రయోజనాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డీల్ కోసం అమెరికా చెప్పినట్టల్లా తలూపుతున్నారని ఇరాన్ పాలకవర్గాన్ని తీవ్రంగా విమర్శి స్తున్నారు. ఈ డీల్ కుదిరాక అమెరికా విధించిన నిర్బంధం తొలగిపోతుందని అరాగ్చీ ఇటీవల చెప్పారు.

# జూలై 4 నుంచి దివంగత ఖొమేనీ అంత్యక్రియలు ప్రారంభం

## పలుచోట్ల అంతిమయాత్రలు.. చివరిగా 9న మషాద్‌లో తుది క్రతువు

**టెహ్రాన్, జూన్ 14:** ఇరాన్‌లో సుదీర్ఘ కాలంపాటు పరిపాలించిన మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల షెడ్యూల్ ఖరారైంది. జూలై 4 నుంచి రాజధాని టెహ్రాన్‌లో ఈ అంత్యక్రియల ప్రక్రియ ప్రారంభం కానుందని ఇరాన్ ప్రభుత్వ మీడియా ఆదివారం వెల్లడించింది. ఖమేనీ సంస్మరణ బాధ్యతలను పర్యవేక్షిస్తున్న ప్రధాన కమిటీ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. జూలై 4, 5 తేదీల్లో టెహ్రాన్‌లోని ప్రసిద్ధ ఇమామ్ ఖమేనీ ముసల్లా ప్రార్థనా మందిరంలో ఖమేనీ పార్థివ దేహానికి వీడ్కోలు వేడుకలు నిర్వహిస్తారు. అనంతరం జూలై 6, 7 తేదీల్లో రాజధాని టెహ్రాన్, పవిత్ర నగరం కోమ్‌లలో భారీ అంతిమ యాత్రలు సాగుతాయి. 9న దేశ ఈశాన్య ప్రాంతంలోని మషాద్ నగరంలో తుది వీడ్కోలు కార్యక్రమం ముగుస్తుంది. అదే రోజున షియా ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే ఎనిమిదవ మతపెద్ద ఇమామ్ రెజా పవిత్ర క్షేత్రంలో ఖమేనీ దేహాన్ని ఖననం చేయనున్నారు. నిజానికి మార్చి నెలలోనే జరగాల్సిన ఈ అంత్యక్రియలు యుద్ధ పరిస్థితుల కారణంగా వాయిదా పడుతూ వచ్చాయి. 86 యేళ్ల అలీ ఖమేనీ ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన భారీ వైమానిక దాడుల్లో మరణించారు. ఈ దాడితో ఇరాన్‌పై ఆయన సాగించిన 36 యేళ్ల పాలన ముగిసింది. ఖమేనీ మరణం తర్వాత మార్చి మొదటి వారంలో ఆయన కుమారుడు మొజ్తబాఖమేనీ ఇరాన్ కొత్తసుప్రీంలీడర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ దాడుల్లో ఖమేనీతోపాటు ఆయనకుమార్తె, మనవడు, అల్లుడు, మరోనలుగురు కుటుంబసభ్యులు ప్రాణాలు కోల్పోయారు.

# ముంబయిలోని 36 పెట్రోలు బంకుల్లో లీటరుకు రూ.5 తగ్గింపు

## ఎంఎన్‌ఎస్ రాజ్‌థాకరే పుట్టినరోజు కానుక

**ముంబయి, జూన్ 14:** మహారాష్ట్ర నవ్‌నిర్మాణ్‌సేన వ్యవస్థాపకుడు రాజ్ ఠాక్రే పుట్టినరోజు సందర్భంగా ముంబైలోని ద్విచక్ర వాహన దారులకు పెట్రోల్‌పై ప్రత్యేక తగ్గింపును ప్రకటించింది. ఈ పథకం కింద నగరంలోని ఎంపిక చేసిన 36 పెట్రోల్ బంకుల్లో టూవీలర్లకు లీటర్ పెట్రోల్‌పై రూ.5 తగ్గింపును అందిస్తోంది. రాజ్ థాకరే పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఒక్కరోజు పాటు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. దేశంలో ద్రవ్యోల్బణం, ఇంధన ధరలు నిరంతరం పెరుగుతూ సామాన్యుల బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్న తరుణంలో ఎంఎన్‌ఎస్ ఈ నిర్ణయం తీసుకుంది. సామాన్యులపై పడుతున్న ఆర్థిక భారాన్ని కొంతమేర తగ్గించడమే తమ లక్ష్యమని వారు స్పష్టం చేశారు. ఈ చొరవపై ఎంఎన్‌ఎస్ డివిజన్ ప్రెసిడెంట్ జై శృంగార్‌పురే మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో పరిస్థితులు చాలా కష్టంగా ఉన్నాయి. ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగింది, పెట్రోల్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇలాంటి సమయంలో మా వంతుగా ప్రజలకు కొంత మద్దతు ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని వివరించారు. మరో ఎంఎన్‌ఎస్ నేత సందీప్ దేశ్‌పాండే ఇంధన ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం విషయంలో కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పెట్రోల్ ధరల భారాన్ని అంతిమంగా ప్రజలే మోస్తున్నారని, వినియోగదారులపై ఒత్తిడి తగ్గించడానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అమెరికా డాలర్ విలువలో హెచ్చుతగ్గులు కూడా ఇంధన ధరలపై ప్రభావం చూపుతున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ తాజా కార్యక్రమం ద్వారా ముంబై వాసులకు తక్షణ ఊరట లభిస్తుందని అన్నారు.

# అఖిలేష్‌యాదవ్ కుమార్తెపై అభ్యంతరకర పోస్టులు

## ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని సిఎం యోగి ఆదేశం

**లక్నో, జూన్ 12:** సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కుమార్తె అదితి యాదవ్‌పై కొందరు తప్పుడు, అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం, సామాజిక మాధ్యమాల్లో ట్రోలింగ్ చేయడంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర అభ్యంతర వ్యక్తం చేశారు. సమాజంలో ఎవరి ఆడపిల్లపైనా ఒకటేనని, వారిని ఇలాంటి నీచమైన బహిరంగ చర్చల్లోకి లాగకూడదని అన్నారు. యూపీలోని అంజాంగఢ్‌లో రూ.955 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను యోగి ఆదిత్యనాథ్ ఆదివారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడకూతుళ్లపై అభ్యంతరకర వ్యాఖ్యలను అనుమతించే ప్రసక్తే లేదని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఇటీవల సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కుమార్తెపై కొందరు వ్యక్తులు అనుచిత వ్యాఖ్యలు చేయడం చూశాను. వారిపై తక్షణమే ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించానని యోగి ఆదిత్యనాథ్ చెప్పారు. ఆడకూతుళ్లు అందరికీ కూతుళ్లేనని, గ్రామాల్లో ఆడపిల్లలను తమ ఆడపిల్లలుగా, అక్కాచెల్లెళ్లను తమ సొంత సోదరీమణులుగా చూస్తారని, అలాంటి సంస్కృతిలో పెరిగిన మనం ఆడపిల్లల పట్ల ఎలాంటి వైరుధ్యం చూపించరాదని అన్నారు. అఖిలేష్ యాదవ్ కుమార్తెను టార్గెట్ చేస్తూ సామాజిక మాధ్యమంలో పరువునష్టం కలిగించే పోస్టును సర్క్యులేట్ చేసిన వారిపై ఇటీవల ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. తప్పుడు ఉద్దేశాలతో కొందరు వ్యక్తులు ఈ పోస్టులను సర్క్యులర్ చేస్తున్నారంటూ అఖిలేష్ యాదవ్ కాన్పూర్ పోలీస్ కమిషనరేట్ సైబర్ సెల్‌కు ఫిర్యాదు చేశారు. ఫోటో మార్ఫింగ్ చేసి, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆడపిల్లలు, సీనియర్ సిటిజన్లను కించపరచేలా సమాజ్‌వాదీ పార్టీ కార్యకర్తలు వ్యవహరిస్తుండటంపై కూడా యోగి ఆదిత్యనాథ్ చురకలు వేశారు. అఖిలేష్ జీ మహిళలు, సీనియర్ సిటిజన్లు, సీనియర్ నేతలను కించపరచే వ్యాఖ్యలు చేయవద్దని మీ కార్యకర్తలకు సూచించండి. తగిన సంయమనంతో వ్యవహరించేలా చూడండి. వారికి బాగా అర్థమయ్యేలా చెప్పండి. అప్పటికీ వారికి అర్థం కాకపోతే మాకు అప్పగించండి. వారికి ఎలా చెప్పాలో అలా మేము చెబుతామని అన్నారు.

# బావిలోకి దూసుకుపోయిన పికప్ ట్రక్కు

## 14 మంది మృతి, మరో ఆరుగురి వెలికితీత

**సోలాపూర్, జూన్ 14:** దైవ దర్శనానికి వెళ్లి తిరిగొస్తుండగా మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లా తాండుల్వాడి సమీపంలో పికప్ ట్రక్కు బావిలో పడిపోయింది. ఈ ఘటనలో 14 మంది భక్తులు అక్కడికక్కడే మరణించారు. మరో ఆరుగురిని బావిలో నుంచి సురక్షితంగా బయటకు తీసినట్లు అధికారులు వెల్లడించారు. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం సోలాపూర్ జిల్లాలోని రంజణిగావ్ గ్రామానికి చెందిన 14 మంది భక్తులు పికప్ వాహనంలో మస్వాడ్ ప్రాంతంలోని సిద్ధనాథ్ దేవాలయం దర్శించుకు నేందుకు వెళ్లారు. అక్కడి నుంచి తిరుగు ప్రయాణంలో పందర్‌పూర్ వెళ్తుండగా తాండుల్వాడీ సమీపంలో ఒక్కసారిగా అదుపుతప్పిన పికప్ వాహనం రోడ్డు పక్కనే ఉన్న వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లింది. బావి పూర్తిగా నీటితో నిండి ఉండటంతో పికప్ ట్రక్కు క్షణాల్లోనే మునిగిపోయింది. ఇది గమనించిన స్థానికులు వెంటనే సహాయక చర్యలు ప్రారంభించారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, రెస్క్యూ బృందాల ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. బావిలో నుంచి ఎనిమిది మంది మృతదేహాలను వెలికితీశారు. మృతుల్లో నలుగురు మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నారు. ఇక మరో ఆరుగురిని సురక్షితంగా బయటకు తీసి ఆస్పత్రికి తరలిం చారు. ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం ఎలా జరిగిందనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. పికప్ ట్రక్కులో సాంకేతిక లోపం తలెత్తిందా లేదా డ్రైవర్ నిర్లక్ష్యంకారణమా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు ప్రమాదం జరిగిన బావికి రక్షణ గోడలు లేవని దీనివల్ల ఇంతమంది ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని స్థానికులు చెబుతున్నారు.



# హిమాచల్‌ప్రదేశ్‌లో డ్రోన్ పోస్ట్ సర్వీస్

**సిమ్లా, జూన్ 14:** భారత తపాలా శాఖ హిమాచల్‌ప్రదేశ్‌లోని అత్యంతఎత్తైన, దుర్గటమైన కొండ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు వేగంగా సేవలు అందించడానికి డ్రోన్‌టెక్నాలజీని అందు బాటులోకి తెచ్చింది. రాష్ట్రంలోని మండీ జిల్లాలో తొలిసారిగా నిర్వహించిన డ్రోన్ పోస్టల్ డెలి వరీ ట్రయల్స్ విజయవంతమయ్యాయి. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధి యా సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ సేవల ద్వారా హిమాచల్‌ప్రదేశ్‌లోని మారు మూల ప్రాంతాలకు తపాలా సేవలను మరింత చేరువ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు



# బంగ్లా అక్రమ వలసల కట్టడికి అసోం సిఎం కార్యాచరణ

**దిస్‌పూర్, జూన్ 14:** అసోం ప్రభుత్వం ఆధార్ కార్డుల జారీ ప్రక్రియపై 18 ఏళ్లు నిండిన వారికి కొత్తగా ఆధార్ నమోదును నిలిపివేస్తున్నట్లు ప్రకటిం చింది. బంగ్లాదేశ్ నుంచి వచ్చే అక్రమ వలసదారులు ఆధార్ కార్డులు పొందకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా ఈ కఠిన చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్ర మంత్రివర్గ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో జనాభా కంటే అధికంగా, అంటే 100 శాతానికి మించి ఆధార్ కార్డులు జారీ అయినట్లు గుర్తించామని, ఈ అదనపు కార్డులు ఎవరికి జారీ అయ్యాయో నిగ్గుతేల్చాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. అక్రమ చొరబాటుదారులు ఆధార్ పొందకుండా కట్టడి చేయడమే తమ ప్రధాన ఉద్దేశమని సీఎం వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో అర్హులైన వారు ఆధార్ పొందేందుకు ప్రత్యేక నిబంధ నలను రూపొందించారు. దీని ప్రకారం, జిల్లా కలెక్టర్ సంబంధిత వ్యక్తి వివరాలను సిఫార్సు చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం వాటిని క్షుణ్ణంగా పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటుంది. కాగా, షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ), మరియు టీ గార్డెన్ కమ్యూ నిటీలకు చెందిన వారికి మార్చి 31, 2027 వరకు ఈ నిబంధన నుంచి మినహాయింపు ఇచ్చారు. 18 ఏళ్లు పైబడిన వారికి కొత్త ఆధార్‌కార్డుల జారీ ప్రక్రియను నిలిపివేసినప్పటికీ, 18 ఏళ్లలోపు చిన్నారులకు ఆధార్ నమోదు యథాతథంగా కొనసాగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# సంక్షిప్త వార్తలు

## లండన్‌లో భారత్ సంతతి యువకుడి దారుణ హత్య



**లండన్, జూన్ 14:** భారత సంతతి యువకుడు నగరంలో దారుణ హత్యకు గురయ్యాడు. పశ్చిమ లండన్‌లోని సౌత్‌హాల్ ప్రాంతంలో పంజాబ్‌కు చెందిన 26 ఏళ్ల గుర్ప్రేజ్ సింగ్‌ను దుండగులు కత్తితో పొడిచి చంపారని మెట్రోపాలిటన్ పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనతో లండన్‌లోని భారత సమాజంలో ఆందోళన వ్యక్తమవుతోంది. బుధవారం అర్ధరాత్రి దాదాపు 12:30 గంటలకు నార్త్ రోడ్‌లోని డోర్మర్స్ వెల్స్ లేన్ జంక్షన్ వద్ద ఈ దాడి జరిగింది. కత్తిపోట్లపై సమాచారం అందుకున్న లండన్ అంబులెన్స్ సర్వీస్ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు, పారామెడికల్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకునేసరికి ఇద్దరు వ్యక్తులు గాయాలతో పడి ఉన్నారు.

## మమతా బెనర్జీకి లీగల్ నోటీసులు

**కోల్‌కతా, జూన్ 14:** పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీకి టిఎంసి రెబల్ ఎంపి కకోలీ ఘోష్ కుమారుడు బైద్యనాథ్ ఘోష్ లీగల్ నోటీసులు పంపారు. మాజీ సీఎం మమతాతోపాటు మరో ముగ్గురు ఎంపిలకు కూడా లీగల్ నోటీసులు పంపారు. బరసత్ అసెంబ్లీ టికెట్ కోసం తాను పార్టీని అడిగానని చేసిన ఆరోపణలపై క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. పదవి కోసం తాను ఆశపడలేదని ఆయన స్పష్టం చేశారు. మమతకు లీగల్ నోటీసులివ్వడంపై పశ్చిమబెంగాల్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అటు తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో ప్రక్షాళన చేపట్టిన అధిష్ఠానం యువజన విభాగం అధ్యక్షుడిగా అర్నబ్‌బెనర్జీ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా అలీఫా అహ్మద్‌ను నియమించింది.


## ఎఐఎడిఎంకెకు సీనియర్ నటి గౌతమి రాజీనామా

**చెన్నై, జూన్ 14:** తమిళనాడు రాజకీయాల్లో ఎఐఎడిఎంకెకు షాక్ తగిలింది. ఆ పార్టీకి సీనియర్ నటి గౌతమి రాజీనామా చేశారు. పార్టీ సభ్యత్వంతో పాటు తన పదవికి రాజీనామా చేస్తూ ఎఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శి పళనిస్వామికి లేఖ పంపారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీలోని అంతర్గత పరిణామాల వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు. కచ్చితమైన కారణాలను మాత్రం వెల్లడించలేదు. బిజెపితో రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన గౌతమి ఆ తర్వాత ఎఐఎడిఎంకెలో చేరారు. ఆమె తదుపరి అడుగుపై తీవ్ర ఆసక్తి నెలకొంది.

## పరిహారం ఫైల్ పెండింగ్.. అధికారిని చెప్పుతో కొట్టిన రైతు

**బెంగళూరు, జూన్ 14:** కర్ణాటకలోని బాగల్‌కోట్‌లో భూసేకరణ పరిహారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ విసిగిపోయిన రైతు బసప్ప దొడమణి.. శనివారం టౌన్ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయంలో ఒక అధికారిపై చెప్పుతో దాడి చేశాడు. ఈ ఘటనతో కార్యాలయంలో కలకలం రేగింది. కొందరు అధికారులు భయంతో గదిలోకి వెళ్లి తలుపులు వేసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పిఒకెలో ప్రజలపై షరీఫ్ సర్కార్ అణిచవేత, దమనకాండ




**ముజఫరాబాద్, జూన్ 14:** పాక్ ఆక్రమిత కాశ్మీర్ పీవోకేలో ప్రజలు రాజకీయ హక్కులు, అణచివేతకు వ్యతిరేకంగా తిరగబడుతున్నారు. అక్కడి ప్రజలు బాధల్ని వినకుండా పాకిస్తాన్ ప్రభుత్వం, పాక్ ఆర్మీ ప్రజల్ని పిట్టల్లా కాల్చి చంపుతోంది. తమ హక్కుల్ని పాక్‌లోని ఇతర ప్రాంతాల వారు ముఖ్యంగా పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన వారు దోచుకు పోతు న్నారని పీఓకేలోని ప్రజలు ఆరోపిస్తున్నారు. పీఓకేను పంజాబ్‌గా పాకిస్తాన్ మారుస్తోందని, వలసల్ని ప్రోత్సహించడంతోపాటు పీఓకేలోని సహజవనరులను పంజాబ్ ప్రాంతానికి దోచిపెడుతోందని ఆరోపిస్తున్నారు. నిజానికి ఇది పీఓకే ఒక్క ప్రాంత సమస్య కాదు. పాకిస్తాన్‌లోని ఖైబర్ ఫఖ్తుంఖ్వా, బలూచిస్తాన్, సింధ్ ప్రావిన్సుల హక్కుల్ని కూడా పంజాబ్ ప్రావిన్స్ హరిస్తుందనే భావన అక్కడి ప్రజల్లో ఉంది. పాకిస్తాన్ అంటే పంజాబ్, పంజాబ్ అంటే పాకిస్తాన్ అనేది నిజం. ఎందుకంటే పాకిస్తాన్ సైనిక వ్యవస్థ, రాజకీయ వ్యవస్థలో పంజాబీ ఆధిక్యత కనిపిస్తుంది. ఒక రకంగా చెప్పాలంటే పాక్ ఆర్మీని ఖైబర్ ఫఖ్తుంఖ్వావంటి ప్రాంతాల్లో పంజాబ్‌ఆర్మీ అని సంబోధిస్తుంటారు. పాకిస్తాన్ పంజాబీల ఆధిపత్యం గల సైన్యం, అధికార యంత్రాంగం, రాజకీయ వ్యవస్థలు పాక్ ఆక్రమిత కాశ్మీర్, గిల్గిత్‌బాలిస్తాన్‌లపై తమ నియంత్రణకోసం ఒత్తిడి చేస్తున్నాయని హక్కుల కార్యకర్తలు, సంస్థలు చెబుతున్నారు.

# ఒమన్ తీరంలో మునిగిపోతున్న నౌక నుంచి 14 మందిని రక్షించిన యుఎస్

**మస్కట్, జూన్ 14:** ఒమన్ తీరంలో భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న ఓడ ఇంజన్ వైఫల్యంతో మునిపోవడం ప్రారంభమైంది. సకాలంలో రెస్క్యూ చేయడంతో అందులో ఉన్న 14 మంది భారతీయుల్ని సురక్షితంగా కాపాడారు. అయితే, ఇదే ప్రాంతంలో జరిగిన మరో ప్రమాదంలో ఒక భారతీయ నావికుడు మరణించారు. జూన్ 14న ఎంఎస్‌వి విరాట్1 అనే కార్గో షిప్ మునిగిపోయినట్లు మస్కట్‌లోని భారతీయ రాయబార కార్యాలయం వెల్లడించింది. ఈ ప్రమాదం ఒమన్ లోని రాస్ అల్ హద్‌కు సుమారు 80 నాటికన్ మైళ్ల దూరంలో జరిగింది. ముందుగా పరిస్థితి తీవ్రంగా ఉండటంతో ఇండియన్ నేవీకి చెందిన నౌకలు సంఘటనా స్థలానికి వెళ్లాయి. అయితే, అమెరికన్ నేవీకి చెందిన పీ8 సముద్ర నిఘా విమానం సంఘటన స్థలానికి చేరుకుని ఒక లైఫ్ రాఫ్ట్ జారవిడిచి, భారతీయ సిబ్బందిని రక్షించింది. ఓడలోని 14 మంది సిబ్బంది లైఫ్ రాఫ్ట్ సాయం తో ప్రాణాలతో బయట పడ్డారు. ఎంవి జబల్ అలీ 9 నౌక కూడా సంఘటనా స్థలంలో సహా యక కార్యక్రమాల్లో పాలు పంచుకుంది. గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఇదిలా ఉంటే మరో నౌకలో భారతీయ పౌరుడు నిశాంత్ ఉర్తానంతన్ మరణించారు. ఆరోగ్య కారణాల వల్ల మరణించినట్లు భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. అతడి మృతదేహం దుక్మ్ పోర్టులోని ఎంటీ సెలెస్టియన్ నౌకలో ఉంది. అతడి మృతదేహాన్ని వీలైనంత త్వరగా భారత్ పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు రాయబార కార్యాలయం వెల్లడించింది.

## రాహుల్ ఆక్షేపణ

# అమెరికాకు నమ్మకమైన సేవకుడిలా వ్యవహరిస్తున్న మోడీ

**న్యూఢిల్లీ, జూన్ 14:** హర్మూజ్ జలసంధిలో అమెరికా సైనిక దాడుల్లో ముగ్గురు భారతీయ నావికులు మరణించిన ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో కేంద్రం అమెరికాకు ఒక నమ్మకమైన సేవకుడిలా మోడీ వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా స్పందిస్తూ అమెరికా ఏమాత్రం పశ్చాత్తాపం చూపకపోగా, వారి ఆదేశాలను పాటించని నౌకలను సహించబోమని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో హెచ్చరించడాన్ని ఆయన తప్పుబట్టారు. అమెరికా దాడుల్లో మన ముగ్గురు నావికులు చనిపోయి కొద్ది రోజులే అయింది. అయినా ఇంతవరకు వారి నుంచి కనీసం పశ్చాత్తాపం లేదు, క్షమాపణ లేదు. పైగా, మనకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. అమెరికా సైన్యం ఆదేశాలను తక్షణమే పాటించాలి. ఎలాంటి ఉల్లంఘనలైనా సహించేది లేదన్న వారి మాటలు చూడండి. ఒక స్వతంత్ర దేశం



ఇలాంటి భాషను ఎప్పటికీ సహించదు. కానీ మన బలహీన ప్రధాని మాత్రం నోరు మెదపడం లేదు. ఒక విధేయుడైన సేవకుడిలా వారి ఆదేశాలను వింటున్నారు, పాటిస్తున్నారు. ఈ బలహీన ప్రధాని దేశ గౌరవాన్ని కాపాడలేరు. ఎందుకంటే, దేశాన్ని అవమానించే వాళ్లే ఆయన నియంత్రణలో ఉన్నారు. అందుకే మన వాళ్లను చంపినా, మనల్ని అవమానించినా ఆయన మౌనంగా ఉండిపోతున్నారు. ఇది దేశ ప్రజలందరూ గమనించాలంటూ రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇతర నేతలు కూడా కేంద్రంపై విరుచుకుపడ్డారు. ఈ ఘటనపై అమెరికా బేషరతుగా క్షమాపణ చెప్పాలని పవన్ ఖేరా డిమాండ్ చేశారు. విదేశాంగ మంత్రి జైశంకర్ స్పందన చాలా బలహీనంగా ఉందని, ఆయన కేవలం ఇది సమర్థనీయం కాదు అనడం సరికాదని అన్నారు. మరో నేత మనీశ్ తివారీ మాట్లాడుతూ, అమెరికా మంత్రి వ్యాఖ్యలు బెదిరింపుగా ఉన్నాయని, నావికుల మృతికి వారే కారణమన్నట్లుగా ఉన్నాయని ఆరోపించారు. ఈ ఘటనపై భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అమెరికాతో మాట్లాడి, నావికుల మృతిపై తీవ్ర నిరసన తెలిపినట్లు వెల్లడించారు. వాణిజ్య నౌకలపై ప్రాణాంతక దాడులు సమర్థనీయం కాదని స్పష్టం చేసినట్లు తెలిపారు. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల నేపథ్యంలో జరిగిన ఈ ఘటన, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ విదేశాంగ విధానంపై ప్రతిపక్షాలకు ప్రధాన అస్త్రంగా మారింది.

# సోమవతీ అమావాస్య



నేడు సోమవతీ అమావాస్య

అత్యంత విశిష్టమైన అమావాస్య రోజులలో సోమవతీ అమావాస్య ఒకటి. సోమవారం నాడు అమావాస్య కలిసి వస్తే అదే ఈ పర్వదినం. 2026లో, ఆ సంవత్సరపు తొలి సోమవతీ అమావాస్య 'అధిక మాసం' (అదనపు చాంద్ర మాసం)లో రావడం వల్ల, ప్రార్థనలు, దాన ధర్మాలు ఆధ్యాత్మిక కార్యక్రమా లకు ఇది మరింత శుభప్రదంగా మారింది. హిందూ విశ్వాసాల ప్రకారం, ఈ రోజున శివ పార్వతులను పూజిస్తే కుటుంబం లో సామరస్యం, శ్రేయస్సు దైవాను గ్రహం లభిస్తాయి. అమృత సిద్ధి యోగం సర్వార్థ సిద్ధి యోగాల అరుదైన కలయిక కారణంగా ఈ సంవత్సరం ఈ పర్వదినం ఎంతో ప్రత్యేకమైనది. 2026 జూన్ 14న మధ్యాహ్నం 12:19 గంటలకు అమావాస్య తిథి ప్రారంభమై, 2026 జూన్ 15న ఉదయం 8:23 గంటలకు ముగుస్తుందని మన పంచాం గాలు నివేదిస్తు న్నాయి.సూర్యోదయ సమయంలో అమావాస్య ఉన్నందున, సోమవతీ అమావాస్యను 2026 జూన్ 15, సోమవారంనాడు జరుపుకోవడం ప్రతీతి. హిందూ సంప్రదాయంలో, సోమవతీ అమావాస్య శివారాధన, పార్వతీదేవి పితృదేవతల సోమవతీ అమావాస్య ఆరాధనతో ముడిపడి ఉంది. శాంతి, శ్రేయస్సు కుటుంబ శ్రేయస్సు కోసం చాలా మంది భక్తులు ఉపవాసం ఉండి ప్రత్యేక పూజలు చేస్తారు.శివ పార్వతులను పూజి స్తారు. వైవాహిక బంధంలో సామరస్యం పెరుగుతుందని విశ్వాసం. తర్పణం, శ్రాద్ధం వంటి ఆచారాల ద్వారా పితృదేవతలకు ప్రార్థనలు చేయడానికి కూడా ఆ రోజు చాలా ముఖ్యమైనది. గోధుమ పిండిలో పంచదార కలిపి చీమలకు ఆహారంగా ఇవ్వడం మంచిది. ఇలాచేస్తే ఆర్థిక ద్దంకులను తొలగించి, సానుకూల శక్తిని ఆకర్షిస్తుంది అదే రోజు సూర్యాస్తమయం తర్వాత తులసి మొక్క దగ్గర నెయ్యి దీపం వెలిగించడం అత్యంత శుభప్రదం. ఈ ఆచారం పాటించడం వల్ల లక్ష్మీ కటాక్షం కలుగు తుంది. వాస్తు శాస్త్రం ప్రకారం ఆ రోజు సాయంత్రం ఈశాన్య దిశమూలలో ప్రత్యేక ప్రాము ఖ్యత ఉంది. సాయం త్రం ఈ మూలలో నెయ్యి దీపం వెలిగించడం వల్ల ఇంటికి శాంతి, అదృష్టం కలుగుతుంది నమ్ముతారు.ఉదయాన్నే స్నానమాచరించాక భక్తులు రావి చెట్టును పూజించి, దాని చుట్టూ ప్రదక్షి ణలు చేస్తారు. అక్కడ అశ్వత్థనారాయణుడు కొలువై ఉంటా డని ఆమనే ఆర్థిక ఇబ్బందులను తొలగించి, స్థిరత్వాన్ని చేకూరుస్తారని భక్తుల విశ్వాసం సోమవతి అమావాస్య నాడు తెల్లని మిఠాయిలు, ధాన్యాలు, నువ్వులు, బట్టలు, పాదరక్షలు ఇతర ఉపయోగకర మైన వస్తువులను దానం చేయడం అత్యంత పుణ్యకార్యం. పెద్దల ఆశీర్వాదాన్ని

## బరువు తగ్గించే 'మూంగ్‌దాల్ చీలా'!



**అధిక బరువును తగ్గించుకోవడం కోసం పడే పాట్లు అన్నీ ఇన్నీ కావు కదా!** 'మూంగ్‌దాల్ చీలా తింటే' బరువు ఇట్టే తగ్గుతారు. ఆ విషయంలో వినగానే ఖయురేకా' అంటూ అమ్మయిలు ఎగిరి గంతేస్తారు. తీరా దాని అసలు సిసలు తెలుగు పేరు 'పెసరట్టు' అనగానే ఔనా! అంటూ .. అయితే ఇంకేంమరి తిందాం! అంటూ వటింట్లోకి దారి తీస్తారు. అందు కోసం పెసర పప్పు ను నానబెట్టి అందులో మిరపకాయ, జీలకర్ర, రుచికి తగినంత ఉప్పు, పసుపు, కొత్తిమీర, అన్నింటినీ వేసి మిక్సీ పట్టండి. దాన్లో కొంచెం నీళ్లను కలిపి అట్టులా వేసు కుంటే సరి ఇందులోని ప్రొటీన్ మెటబాలిజాన్ని మెరుగుపరచడమే కాకుండా ఆకలినీ అదుపులో ఉంచుతుంది. దీనిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువ కావడం వల్ల బ్లడ్ షుగర్ స్థాయిలూ అదుపులో ఉంటాయి. పెసర్లలోని ఫైబర్ పొట్టనిండిన భావనను కలిగించి ఎక్కువ ఆహారం తీసుకోకుండా నూ సాయపడుతుంది. తద్వారా బరువు తగ్గుతుందటే నమ్మండి ! మరి! □

## నిర్లక్ష్యానికి మూల్యం ఇదే కదా !


**మహిళలు ప్రతి ఉదయం వ్యాయామంలో ముందుగా అరగంటసేపు 'వార్మ్ అప్' పరుగులు తీస్తిరు. పరుగు పెట్టేటప్పుడు మనం చేసే కొన్ని పొరపాట్లవల్ల ఆరోగ్యానికి బదులుగా మరిన్ని అనారోగ్యాలు చుట్టుముట్టే ప్రమాదం ఉంది. ప్రధానంగా కీళ్ల నొప్పులు రాకుండా చూసుకోవాలి. కాబట్టి కొన్ని జాగ్రత్తలతో వీటి నుంచి తప్పించుకోవచ్చని చెబుతున్నారు. అవేంటో చూద్దాం.**



పరుగుపెట్టడం ఆరోగ్యానికి మంచిదే. అయినా కొన్ని సార్లువేగంగా పరుగెట్టేటప్పుడు చీలమండ బెణకడం, ఒత్తిడి పెరగడంవంటి సమస్యలు తప్పవు. కాబట్టి జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి. పరుగులో తేదావస్తే క్రమేపీ కండరాల అసమతుల్యతతో ఇది దీర్ఘకాల సమస్య 'వెన్ను నొప్పికి దారి తీస్తుంది. చాలామంది రన్నర్లు ఓవర్‌స్ట్రైట్ రన్నింగ్‌గా అడుగులు దూరంగా వేస్తూ పరుగుపెడు తుంటారు. దీనివల్ల మోకాలిపై ఒత్తిడి పెరుగుతుంది. ఇది మోకాళ్లతోపాటు చీలమండపైనా చెడు ప్రభావం పడేలా చేస్తుంది. ఎంతో వేగంగా నడిచినా లేదా పరుగు పెట్టినప్పుడైనా అడుగుల మధ్య సహజమైన దూరాన్ని పాటిస్తూ ముందుకు సాగాలి. అధికబరువు తగ్గడమే లక్ష్యంగా పెట్టు కునేవారు డాక్టరు సలహాలు పాటించడం మేలు. పాదాలవద్ద బెణికినట్లు లేదా కీళ్ల వద్ద చిన్నగా నొప్పి మొదలవుతుంది. ఇలాంటి. నొప్పిని విస్మరించడానికి ప్రయత్నిస్తూ పరుగును కొనసాగిస్తే మరొక కొత్త సమస్యకు కారణం అవుతుంది. ఈ తీవ్రత పెరిగి కీళ్లకు సంబంధించిన అనారోగ్యాలు మొదలవుతాయి. వ్యాయామానికే కాదు, పరుగు పెట్టే ముందు 'వార్మ్-అప్' తప్పనిసరి. మోకీళ్లతో వచ్చేతంలా మరో రకంగా బాధిస్తుంది. ముందుగా చేసే వార్మ్ అఫ్' పాదాలపై ఒత్తిడి కలగనివ్వకుండా, అలాగే పరుగుపెట్టడానికి కండరాలు కీళ్లను సిద్ధం చేస్తాయి. పరుగెత్తేటప్పుడు సౌకర్యంగా ఉండటానికి మనం ధరించే బూట్లు కూడా సహకరించాలి. బిగుతైన పాదరక్షలు కీళ్లపై ఒత్తిడి పెంచుతాయి. ఫ్లాట్‌గా ఉండేవాటిని ఎంచుకోవాలి.ఒక్క పరుగు మన ఆరోగ్యాన్ని సంరక్షిస్తుందంటే ఇదే కాబోలు.

## 'ఎమ్మా'యే వయసు 92

## ముదిమిని జయించిన ధీర!



**వయసు మీదపడుతోంటే ఇంకా బతికి ఏం చేస్తాం, కృష్ణా రామా అనుకుని ఓ మూల కూర్చుంటాం లేమా! అంటూ విసవిసలు పడే బామ్మలున్న ఈ రోజుల్లోనే 'నిత్య వ్యాయామం నిత్య యవ్వనం నినాదంతో ముందుకుసాగు తున్న తొమ్మిది పదుల మామ్మగారి గురించి చెప్పుకుందాం..**

ఇటలీకి చెందిన మాజీ సైన్స్ టీచర్ ఎమ్మా మారియా మజ్జెంగా మాత్రం ప్రపంచాన్ని ఆశ్చర్యపర స్తోంది. 92 ఏళ్ల ఆమె ఆమె ఇప్పటికీ అథ్లెట్‌గా పోటీల్లో పాల్గొంటూ 90-94 ఏళ్ల వయసు క్యాటగిరీలో పలు ప్రపంచ రికార్డులు నెలకొల్పింది. ఈ స్థాయికి ఎదిగిందంటే ఆమె శరీర సామర్థ్యమే. ఆమెకు శ్రీరామ రక్ష అంటుంటారు శాస్త్రజ్ఞులు తాజాగా ఆమె ఆరోగ్య పరిస్థితిపై నిర్వ హించిన అధ్యయనంలో తేలిందేమిటంటే 92 ఏళ్ల వయసులో ఉన్నప్పటికీ ఆమె శారీరక సామర్థం దాదాపు 30 ఏళ్ల వయసున్న మహిళ స్థాయిలో ఉందని పరిశోధకులు గుర్తిం చారు. ఎమ్మా శరీరంలో ఆక్సి జన్‌ను గ్రహించి కండరాలకు చేరవేసే వ్యవస్థ అత్యంత సమర్థంగా పనిచేస్తోంది. అంతేకాదు కణాల్లో శక్తిని ఉత్పత్తి చేసే మైటో కాండ్రియా పనితీరు కూడా యవ్వత స్థాయిలోనే ఉందని శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఆము నిత్యావ్యాయామం వృద్ధాప్య ప్రభావాన్ని తగ్గిస్తోందన‌ి దానికి ఎమ్మాయే ఉదాహరణ. ఇంత ఫిట్‌గా ఉండటానికి ఆమె అనుసరించే సింపుల్ లైఫ్‌స్టైల్ కూడా ఓ కారణం. ఎమ్మా వారానికి మూడు రోజులు మాత్రమే వ్యాయామం చేస్తుంది. ఒక్కో సెషన్ గంటలోపే ముగుస్తుంది. కొద్దిసేపు జాగింగ్, కొన్ని స్ప్రింట్లు, రోజువారీ నడక, తేలికపాటి వ్యాయామాలు ఆమె రొటీన్‌లో భాగం. ఎక్కువ దూరం పరుగులు తీయడం మాత్రం ఆమెకు అలవాటు లేదు.ఆహారం విషయంలో కూడా ఎమ్మా ప్రత్యేక డైట్‌లను అనుసరించడం లేదు. చేపలు, గుడ్లు, కూరగాయలను ఎక్కువగా తీసుకుం టుంది. అదే సమయంలో అప్పుడప్పుడు స్టేక్ వంటి ఇష్టమైన ఆహారాన్ని కూడా ఆస్వాదిస్తుంది. కఠినమైన ఆహార నియమాల కంటే బ్యాలెన్స్‌డ్ డైట్, క్రమం తప్పని వ్యాయామమే ఆరోగ్య రహస్యం అని ఆమె జీవనశైలి చెబుతోంది.వయసు పెరిగినా శారీరక చురుకుదనం కొనసాగిస్తే ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండొచ్చని ఆమె మరోసారి నిరూపించింది.ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సూచించే ఆరోగ్యకర జీవన విధానానికి కూడా ఎమ్మా అలవాట్లు దగ్గరగా ఉండటం గమనార్హం. □

## నురగ స్నానం.. ఎలా ?



**వేసవి ఉష్ణోగ్రతల** నుంచి సేదతీరేందుకు షవర్‌బాత్‌లూ టబ్‌బాత్‌లూ చేస్తుంటారు. కొందరు వీటివల్ల మహిళలకు యూటీల ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉందంటున్నాయి అధ్యయనాలు. నురగ ఎక్కువ రావడానికి ఉపయోగించే రసాయనాలు జననేంద్రియాలో మంట, దురదను కలిగిస్తాయి. సహజంగా యోని పిహెచ్ ఆమ్లత్వాన్ని కలిగి ఉంటుంది. ఇది ఆరోగ్యకర బ్యాక్టీరియాను కాపాడటంలో సాయపడుతుంది. బబుల్‌బాత్ లిక్విడ్‌లో ఉండే హానికారక రసాయనాలు. జననేంద్రియాల్లో ఉండే సహజ నూనెలను తొలగించడంతో ఆ ప్రదేశం పొడిగా మారే అవకాశం ఉంది. అలా కాకూడదంటే మీ చర్మతత్వాన్ని బట్టి సల్ఫేట్లు లేని బాత్‌సోప్ లిక్విడ్లు మాత్రమే ఎంచుకోవాలి. పావుగంటకు మించకుండా స్నానం చేయాలి. స్నానానంతరం జననేంద్రియాలను తడి లేకుండా తుడవాలి. □

## రెడ్ డేట్స్‌తో ఆందోళన మాయం !

రెడ్ డేట్స్ పండ్ల గురించి ఎప్పుడైనా విన్నారా? ఇవి ఎర్రగా, కోలగా ఉంటాయి. చూడటానికి రేగు పండ్లు, ఖర్జూరాలను పోలి ఉంటాయి. పండ్లు ముగ్గిన కొద్దీ ముడతలు పడతాయి. ఇవి పుట్టింది చైనాలోఅయినా.. ఇప్పుడు చాలా దేశాల్లో దొరుకుతున్నాయి. ఈ పండ్లను చైనీస్ డేట్స్ అని



ఈ చెట్లు 16 నుంచి 39 అడుగుల ఎత్తు వరకూ ఎదుగుతాయి. రెడ్ డేట్స్ పండ్లను అలాగే తినొచ్చు. లేదంటే జ్యూస్ చేసి తాగొచ్చు. వీటిలో యాంటీ డిప్రెసెంట్ గుణాలు ఉంటాయి.. ఒత్తిడి ఆందోళనలు తగ్గుతాయి. ఇవి నరాల వ్యవస్థకు రక్షణ కల్పిస్తాయి. నొప్పి, వాపులను తగ్గిస్తాయి. శరీరంలో చేరిన బ్యాక్టీరియాను నశింపచేస్తాయి. రక్తపోటును అదుపులో ఉంచుతాయి. ఇంత మేలు చేసే పండ్లు మనకు కూడా అందుబాటులో ఉంటే బాగుంటుంది కదూ! □

# 'నాగబంధం' ఘన విజయం సాధిస్తుంది: డైరెక్టర్ అభిషేక్ నామా



విరాట్ కర్ణ హీరోగా అభిషేక్ నామా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఎపిక్ అడ్వెంచర్ థ్రిల్లర్ 'నాగబంధం – ది సీక్రెట్ ట్రెజర్'. నిక్ స్టూడియోస్ బ్యానర్‌పై కిషోర్ అన్నపురెడ్డి, నిశిత నాగిరెడ్డి ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఈ చిత్రంలో నభా నటేష్, ఐశ్వర్య మీనన్, జగపతిబాబు, మహేష్ మంజ్రేకర్, రిషభ్ సాహ్నీ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. జూలై 3న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. స్వామి వారి రథయాత్ర ఈవెంట్‌లో డైరెక్టర్ అభిషేక్ నామా మాట్లాడుతూ.. ' ఇంత వర్షంలో కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ థాంక్స్. ఇది కేవలం సినిమా ప్రమోషన్స్ మాత్రమే కాదు, మన సంస్కృతి, మన మూలాలను నెక్స్ట్ జనరేషన్‌కు పరిచయం చేయడానికి చేస్తున్న ఒక ప్రయత్నం. ఇది మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను' అన్నారు. హీరో విరాట్ కర్ణ మాట్లాడుతూ..'అనంత పద్మనాభ స్వామి వారి రథయాత్రలో పాల్గొన్నందుకు అందరికీ ధన్యవాదాలు. నాగబంధం ఎంతో కష్టపడి చేసిన సినిమా. రెండేళ్ల పాటు శ్రమించి ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. జూలై 3న మీరందరూ థియేటర్లకు వెళ్లి మా చిత్రాన్ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను' అన్నారు. హీరోయిన్ నభా నటేష్ మాట్లాడుతూ..'స్వామి వారి రథయాత్రను ఈరోజు ప్రారంభిస్తున్నాము. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో ఈ రథయాత్ర జరగబోతోంది. మీడియాకు, ప్రేక్షకులకు ధన్యవాదాలు' అన్నారు. ప్రొడ్యూసర్ నిశిత నాగిరెడ్డి మాట్లాడుతూ.. 'మేము విడుదల చేసిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఇంత ప్రేమగా ఆదరించిన ప్రేక్షకులకు హృదయపూర్వక ధన్యవాదాలు' అన్నారు. ప్రొడ్యూసర్ కిషోర్ అన్నపురెడ్డి మాట్లాడుతూ..'ఈ వేడుకకు విచ్చేసిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. అనంత పద్మనాభ స్వామి యాత్ర ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో నిర్వహిస్తున్నాము. స్వామి వారి ఆశీస్సులు మా మీద ఉన్నాయని నమ్ముతున్నాము' అన్నారు.

# జూలై 10న రానున్న 'లెనిన్'

తెర



అఖిల్ అక్కినేని హీరోగా నటిస్తోన్న లేటెస్ట్ మూవీ 'లెనిన్'. మనం ఎంటర్‌ప్రైజెస్ ఎల్ఎల్‌పి, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్ పై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మురళి కిషోర్ అబ్బూరు దర్శకుడు. ఈ సినిమాను జూన్ 26న విడుదల చేయనున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. తన అధికారిక ఎక్స్ అకౌంట్ ద్వారా ఈ విషయాన్ని నిర్మాత కింగ్ నాగార్జున తెలియజేశారు. లెనిన్ సినిమాను థియేటర్స్‌లో చూసే ఆడియెన్స్‌కు స్పెషల్ ఎక్స్‌పీరియెన్స్ కోసం బెటర్ ఔట్ పుట్ అవసరం. దాని కోసం మరింత సమయం కావాలని, ఎంటైర్ టీమ్ అందుకు కష్టపడుతోందని ఆయన తెలియజేశారు. టీమ్ తమ బెస్ట్ ఔట్‌పుట్ ఇవ్వడానికి మరింత టైమ్ కావాలని భావించిన మేకర్స్, రిలీజ్ డేట్‌ను జూలై 10కి మార్చారు. 'లెనిన్ టీమ్ నా దగ్గరకు ఓ రిక్వెస్ట్‌తో వచ్చారు. వారు తమ హండ్రెడ్ పర్సెంట్ ఎఫర్ట్స్‌తో స్పెషల్ మూవీని క్రియేట్ చేయటానికి కాస్త సమయం కావాలని అడిగారు. వారి ప్యాషన్, స్పిరిట్ చూసి నేను ఒప్పుకున్నాను. మనోడు జూలై 10న వస్తున్నాడు ఇప్పటివరకు రిలీజ్ చేసిన పోస్టర్స్, పాటలు ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేపాయి. టీమ్ తీసుకున్నఈ నిర్ణయం చివరికి మంచి ఫలితాన్ని ఇస్తుందని అందరూ భావిస్తున్నారు. మ్యూజికల్ సెన్సేషన్ తమన్ సంగీతం అందిస్తోన్న ఈ సినిమాలోని పాటలతో పాటు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా సినిమాకు మరింత ఎఫెక్టివ్‌గా ఉండనుందని ఇప్పటి వరకు రిలీజైన కంటెంట్‌ను చూస్తే అర్థమవుతుంది. లియోన్ బ్రిట్టో సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ చిత్రానికి నవీన్ నూలి ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు.

# ఘనంగా 'పోలీస్ కంప్లైంట్' సక్సెస్ సెలబ్రేషన్స్



వరలక్ష్మి శరత్‌కుమార్, నవీన్ చంద్ర, కృష్ణసాయి, రాగిణి ద్వివేది ప్రధాన పాత్రల్లో ఎంఎస్‌కే ప్రమిద శ్రీ ఫిలిమ్స్ బ్యానర్‌పై బాలకృష్ణ మహారాణా నిర్మించిన హారర్‌యాక్షన్ థ్రిల్లర్ 'పోలీస్ కంప్లైంట్' జూన్ 12న ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. సినిమాకు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ ఫిల్మ్ ఛాంబర్‌లో చిత్రబృందం ఘనంగా సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించింది. కేక్ కట్ చేసి చిత్ర విజయాన్ని ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, ఈ సినిమా హీరోయిన్ వరలక్ష్మి శరత్‌కుమార్ సినిమా ప్రమోషన్‌లో పాల్గొనలేదని చిత్రయూనిట్ ఆరోపణల నేపథ్యంలో ఆమె ప్రొడ్యూసర్ కౌన్సిల్‌ను సంప్రదించారు. ఈ వివాదాన్ని పెద్దల జోక్యంతో సానుకూలంగా పరిష్కరించుకున్నామని చెప్పాను. దీంతో దర్శకుడు సంజీవ్ మేగోటి గారు తన తప్పు లేకపోయినా వరలక్ష్మికి సారీ చెప్పారు. దర్శకుడు సంజీవ్ మేగోటి మాట్లాడుతూ, 'మా చిత్ర హీరోయిన్ వరలక్ష్మి శరత్ కుమార్ నాలెడ్జ్ కంటే మా నాలెడ్జ్ లక్ష రేట్లు ఎక్కువ ఉంది. అందుకే ప్రసన్న కుమార్ వంటి పెద్దల సూచన మేరకే ఆమెకు సారీ చెప్పడం జరిగింది. అంతేకానీ, సమస్య పూర్తి సర్దుమణిగిందని కూడా చెప్పలేను. మొత్తానికి ఒక వివాదంతో సతమతం అయ్యాం.. చివరికి విజయంతో శుభం కార్డు పడిందని భావిస్తున్నాం' అన్నారు. హీరో కృష్ణసాయి మాట్లాడుతూ, "సినిమాకు ప్రేక్షకుల నుంచి వస్తున్న ఆదరణ ఎంతో ఆనందాన్ని కలిగిస్తోంది. దర్శకుడు సంజీవ్ మేగోటి ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. నా అభిమాన నటుడు సూపర్ స్టార్ కృష్ణగారిని గుర్తు చేసే పాటలో నటించడం నాకు ప్రత్యేక అనుభూతిని ఇచ్చింది' అన్నారు. నటుడు జెమినీ సురేష్ మాట్లాడుతూ, 'వివిధ ప్రాంతాల నుంచి ప్రేక్షకులు, స్నేహితులు ఫోన్ చేసి సినిమా గురించి ప్రశంసించడం ఆనందంగా ఉంది' అన్నారు. నిర్మాత ఘంటా శ్రీనివాస్ మాట్లాడుతూ, 'సినిమాలో ప్రతి నటుడు తన పాత్రకు పూర్తి న్యాయం చేశాడు. ప్రేక్షకుల ఆదరణ మాకు మరింత ఉత్సాహాన్ని ఇస్తోంది' అన్నారు. హారర్, యాక్షన్, కామెడీ, రొమాన్స్, థ్రిల్లర్ అంశాల సమ్మేళనంగా తెరకెక్కిన 'పోలీస్ కంప్లైంట్' ప్రస్తుతం పాజిటివ్ టాక్‌తో ప్రేక్షకులను అలరిస్తూ విజయవంతంగా ప్రదర్శితమవుతోంది.

# 'హిట్ అండ్ రన్' ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్

సంజయ్ రావ్, నటాషా సింగ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'హిట్ అండ్ రన్'. క్రైమ్, థ్రిల్లర్ జానర్‌లో రాబోతోన్న ఈ సినిమాను శ్రీ ఉరుకుంద ఈరణ్ణ స్వామి సమర్పణలో సతీష్ రెడ్డి అల్లం ఎంటర్టైన్మెంట్, శ్రీలక్ష్మీ నరసింహస్వామి క్రియేషన్స్ బ్యానర్ల మీద సతీష్ రెడ్డి అల్లం, కె. శేఖర్ నిర్మిస్తున్నారు. ఈ మూవీకి సాయి కృష్ణ సాగర్ దర్శకత్వం వహిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజ్ చేసిన సంజయ్ రావ్ పాత్ర, ఫస్ట్ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకున్నాయి. 'హిట్ అండ్ రన్' కాన్సెప్ట్ తెలిసేలా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ అందరిలోనూ అంచనాలు పెంచేసింది. తాజాగా ఇప్పుడు రకుల్ ప్రీత్ సింగ్ 'హిట్ అండ్ రన్' సినిమాలోని హీరోయిన్ పాత్రకు సంబంధించిన లుక్‌ను రివీల్ చేశారు. నటాషా సింగ్ ఈ సినిమాలో రిపోర్టర్ సాక్షి అనే పాత్రలో కనిపించనున్నారు. పోస్టర్‌లో కనిపిస్తున్న కారు, వెనకాల ఉన్న డీటైల్స్ అన్నీ కూడా ఇంట్రెస్టింగ్‌గా ఉన్నాయి. ఇక హీరోయిన్ లుక్ కూడా చాలా డిఫరెంట్‌గా కనిపిస్తోంది. త్వరలోనే 'హిట్ అండ్ రన్' టీజర్‌తో అందరినీ మెస్మరైజ్ చేయనున్నారు. ఈ సినిమాకి ప్రిన్స్ హెన్రీ సంగీతాన్ని అందిస్తున్నారు. డి. వెంకట్ ప్రభు

